# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 72 | బుధవారం 12-03-2025 | పేజీలు : 12 | వెల-6




## పర్యాటక పెట్టుబడుల కోసం

2లో

# భూ కేటాయింపు పాలసీ

**ఇక పెట్టుబడి ఆధారంగా భూమి కేటాయింపు**
**ఆ శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్ ఉత్తర్వులు**



రాష్ట్రంలో పర్యాటక పెట్టుబడుల కోసం ఉద్దేశించిన ఆంధ్రప్రదేశ్ పర్యాటక భూ కేటాయింపుల పాలసీ (2024-29)ని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రంలో హెూటళ్లు, రిసార్టులు, వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు

## ఆర్ఆర్ఆర్ పనులు

# 2 నెలల్లో..

**రెండున్నరేళ్లలో మామునూరు విమానాశ్రయం**
**కేంద్ర మంత్రులు గడ్కరీ, రామ్మోహన్ నాయుడు ఈ మేరకు హామీలు ఇచ్చారు**
**అనర్హత భయంతోనే అసెంబ్లీకి కేసీఆర్**
**బీఆర్ఎస్ ఇక గతమే.. మరో పదేళ్లు రేవంతే సీఎం**
**ఢిల్లీలో మీడియాతో మంత్రి కోమటిరెడ్డి**



# బోరుగడ్డ 'పరార్'!

**బెయిలు గడువు ముగిసినా గాయబ్**
**హైకోర్టు ఉత్తర్వులు బేఖాతరు**
**రాజమండ్రి జైలుకు రాని అనిల్**
**హైకోర్టుకు జైలు సూపరింటెండెంట్ సమాచారం**
**సంబంధం లేని వాళ్లతో పూచీకత్తులు**
**బెయిలులో ఉన్న సమయంలో తెలంగాణలో చక్కర్లు?**
**నకిలీ సర్టిఫికెట్ సంగతి బయటపడినా**
**వీడియో సందేశంలో బెదిరింపులు**
**కుటుంబ సభ్యుల ఫోన్లూ స్విచ్ఆఫ్**
**విదేశాలకు పారిపోయే అవకాశం!?**
**రంగంలోకి దిగిన ప్రత్యేక బృందాలు**

2లో



జగన్ హయాంలో చెలరేగిపోయిన రాజ్యాంగేతర శక్తి, రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్ హైకోర్టు ఆదేశాలను ధిక్కరించాడు. తల్లి అనారోగ్యాన్ని అడ్డం పెట్టుకుని, తప్పుడు మెడికల్ సర్టిఫికెట్‌తో హైకోర్టుకే టోకరా వేసి మధ్యంతర బెయిలు పొడిగించుకున్న సంగతి తెలిసిందే. బెయిలు గడువు మంగళవారం సాయంత్రం 5 గంటలతో ముగిసిపోయింది. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం అతడు ఆ సమయంలోపు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో లొంగిపోవాల్సి ఉంది. కానీ, మళ్లీ బెయిలు పొడిగించాలంటూ మంగళవారం తన న్యాయవాది ద్వారా హైకోర్టును ఆశ్రయించాడు. అదేం కుదరదని... సాయంత్రంలోపు అతను జైలులో లొంగిపోవాల్సిందేనని హైకోర్టు స్పష్టం చేసింది. అయినా... బోరుగడ్డ తన అజ్ఞాతం వీడలేదు. "హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం బెయిల్ గడువు ముగిసేలోపు బోరుగడ్డ అనిల్ జైలుకు వచ్చి లొంగిపోలేదు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని హైకోర్టుకు, పైఅధికారులకు తెలియచేశాం" అని రాజమండ్రి జైలు సూపరింటెండెంట్ రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులకు కూడా సమాచారం అందించారు. సాయంత్రం 5 గంటల్లోపు చెన్నై నుంచి విమానంలో వచ్చయినా జైలు సూపరింటెండెంట్ ముందు లొంగిపోవలసిందేనని హైకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. గ్రేస్ పీరియడ్ అరగంట కలుపుకొని సాయంత్రం 5.30 గంటలు దాటినా బోరుగడ్డ జైలుకు రాలేదు.

**ఎక్కడున్నాడు?** హైకోర్టును బురిడీ కొట్టించి మధ్యంతర బెయిల్‌పై విడుదలైన బోరుగడ్డ ఎక్కడున్నాడో పోలీసులకూ అంతుచిక్కడంలేదు. తల్లికి అనారోగ్యం పేరిట గతనెల 14వ తేదీన తొలిసారి బోరుగడ్డ మధ్యంతర బెయిలు పొందాడు. ఆ తర్వాత... దానిని పొడిగించుకునేందుకు నకిలీ మెడికల్ సర్టిఫికెట్ సమర్పించాడు. గత నెల 23వ తేదీనే ఆయన తల్లి పద్మావతి చెన్నై

## వాలంటీర్లను రాజకీయంగా వాడుకొని వదిలేసింది జగనే: నాదెండ్ల మనోహర్

**వైసీపీ దగా పోరాటాలు చేస్తోందని విమర్శ**
**యువత, విద్యార్థులను మోసం చేసింది వైసీపీ ప్రభుత్వమేనని ఆగ్రహం**
**వాలంటీర్లను రాజకీయంగా వాడుకొని వదిలేసింది జగనేనని వ్యాఖ్య**
**ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తున్నామని వెల్లడి**

వైసీపీ నాయకులకు పరిపాలన చేతకాక రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారని, సంక్షేమ పథకాల అమలు విషయంలో ఎక్కడా పారదర్శకత పాటించ లేదని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గత ఐదేళ్లు యువత, విద్యార్థులను మోసం చేసి ఇప్పుడు



## ఏపీలో మోడల్ ఎడ్యుకేషన్

**ఆగస్టులో విశాఖపట్నంలో విద్యామంత్రుల కాంక్లేవ్ నిర్వహిస్తామన్న మంత్రి**
**యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్‌కు ఏకీకృత చట్టం తెస్తామని వెల్లడి**
**కాలేజి నుంచి బయటకు వచ్చేసరికి**
**ప్రతి విద్యార్థికి ఉద్యోగం సిద్ధంగా ఉండాలన్న మంత్రి**
**గత ప్రభుత్వ నిర్వాకంవల్ల విద్యా ప్రమాణాలు పడిపోయాయని వ్యాఖ్య**
**ప్రజాప్రతినిధుల చొరవతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన**
**శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్**



2లో

# పేదల ప్లాట్లతో దందా..!

**రిటైర్డ్ తహసీల్దార్ ఫోర్జరీ సంతకంతో పట్టాలు**
**బోగస్ పట్టాలతో పేదల ఇంటి స్థలాలు కబ్జా**
**మితిమీరిన వైసీపీ నాయకుడి ఆగడాలు**
**పట్టించుకోని రెవెన్యూ అధికారులు**





2లో

నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లను ఓ వైసీపీ నాయకుడు యథేచ్ఛగా విక్రయించేస్తున్నాడు. గతంలో పేదలకు ప్రభుత్వం ప్లాట్లు కేటాయించింది. ఆర్థిక ఇబ్బందులతో కొందరు ఇళ్లు కట్టుకోలేకపోయారు. అలా ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించి ఆ నాయకుడు వాటికి నకిలీ పట్టాలు సృష్టిస్తున్నాడు. అప్పటి తహసీల్దార్ సంతకాలను ఫోర్జరీ చేసి అమాయకులకు అమ్మేస్తున్నాడు. అసలు లబ్ధిదారులు అక్కడికి వచ్చి తమ ప్లాట్లను కబ్జా చేశారని రెవెన్యూ అధికారులకు మొరపెట్టుకుంటున్నా పట్టించుకోలేదు.

# పేదల ప్లాట్లతో దందా..!

పేదలకు కేటాయించిన ప్లాట్లను ఓ వైసీపీ నాయకుడు ఇష్టారాజ్యంగా అమ్మి సొమ్ము చేసుకుంటున్నాడు. రూ.10వేలు ఇచ్చుకో.. పట్టా పుచ్చుకో.. అంటూ కొత్తదందాకు శ్రీకారం చుట్టాడు. రెవెన్యూ శాఖలోని కిందిస్థాయి సిబ్బంది సహకారంతో ఓ రిటైర్డ్ తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఇష్టారాజ్యంగా కరపత్రాలు పంచినట్లు ఇంటి పట్టాలు పంచేస్తున్నాడు. ప్రభుత్వ స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. నకిలీ పట్టాలతో నిరుపేదల స్థలాలను దర్జాగా కబ్జా చేస్తున్నారు. ఆక్రమించిన స్థలాలను

అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నాడు. వైసీపీ నాయకుడు, అతడి అనుచరుల వ్యవహారంపై ఫిర్యాదు చేసినా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. పట్టణంలోని 44వ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న చైతన్య కాలనీ, వెంగమనాయుడు కాలనీలలో నిరుపేదలకు రెవెన్యూ అధికారులు నివేశన స్థలాలను మంజూరు చేశారు. ఆ స్థలాలను కొందరు ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. నకిలీ పట్టాలు సృష్టించి నిరుపేదలకు తెలియకుండానే ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో పనిచేసి బదిలీ అయిన ఇద్దరు వీఆర్వోలు ఆక్రమణదారులకు అండగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది వైసీపీ నాయకుడికి, అతడి అనుచర గణానికి కాసుల వర్షం కురిపిస్తోంది.

**ఖాళీగా కనిపిస్తే కబ్జానే..** చైతన్య కాలనీ, వెంగమనాయుడు కాలనీలలో ఖాళీగా కనిపించే స్థలాలను దర్జాగా కబ్జా చేసేస్తున్నారు. ఆగమేఘాల మీద నకిలీ పట్టా సృష్టించి తమదేనంటూ అమ్మేస్తున్నారు. వైసీపీ నాయకుడు విశ్రాంత తహసీల్దార్ సంతకం ఫోర్జరీ చేసి నకిలీ పట్టాలను సృష్టించి రూ. 10వేలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడు. ఒకే ప్లాటును ఇద్దరు వ్యక్తులకు వేరు వేరుగా విక్రయించి సొమ్ము చేసుకున్న ఘటనలు ఉన్నాయి. ఈ కాలనీలలో కొన్నేళ్ల క్రితం నిరుపేద కుటుంబాలకు మంజూరు చేసిన నివేశన స్థలాలు ఖాళీగా ఉన్నాయి. గతంలో రెవెన్యూ అధికారులు ఏయే ప్లాటు ఖాళీగా ఉన్నాయో సర్వే చేపట్టి జాబితా తయారు చేశారు. ఆ జాబితా కొందరు ఆక్రమణదారుల చేతికి చేరింది. దీంతో ఏయే ప్లాటు ఖాళీగా ఉందో తెలుసుకొని వైసీపీ హయాంలో కొందరు రాజకీయ అండదండలతో ఆక్రమించుకొని నకిలీ పట్టాలతో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు ఇచ్చిన పట్టాలను రద్దు పరచకుండానే ఇతరులకు పట్టాలిస్తున్నారని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని వాపోతున్నారు.

**కూటమి వైపు ఆ నేత చూపు** ఇటీవల వైసీపీ నాయకుడి అక్రమాలు ఒకటొకటిగా బయటపడుతుండడంతో భయం పట్టుకుంది. నిరుపేదల ప్లాట్ల కబ్జా, నకిలీ పట్టాల వ్యవహారం తెలిసిపోయింది. ఇప్పుడు ఆ వైసీపీ నాయకుడితో పాటు అనుచరుల చూపు టీడీపీ వైపు మ ళ్లింది. ఎలాగైనా టీడీపీ గూటికి చేరాలని పావులు కదుపుతున్నా రు. ఇప్పటికే కొందరు ఎన్డీయే కూటమిలో చేరిపోయారన్న ఆరోపణలు ఉన్నాయి. టీడీపీలోకి చేరలేని పక్షంలో కూటమి మిత్రపక్షాలైన బీజేపీ, జనసేనలోకైనా తన అనుచర గణంతో చేరేందుకు సిద్ధంగా ఉన్నాడు. గత కొద్ది రోజులుగా నాయకులతో మంతనాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది.

**కబ్జా చేసి.. అమ్మేశారు** ,వెంగమనాయుడు కాలనీలో చాలా ప్లాట్లను కబ్జా చేసి అమ్మేశారు. సర్వేనెంబర్ 429/3లో నాకు 145వ ప్లాటు కేటాయించి పట్టా ఇచ్చారు. నా ప్లాటుకు నకిలీ పట్టా సృష్టించి విక్రయించేశారు. ఆక్రమణదారుడికి ఓ మాజీ వీ ఆర్వో అండదండలు ఉన్నాయి. అప్పట్లో ఆర్థిక స్థోమత లేకపోవడంతో పాటు కుటుంబ సభ్యులకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో ఇళ్లు నిర్మించుకోలేకపోయా. ఈ స్థలం మాదని అన్ని ఆధారాలతో రెవెన్యూ అధికారుల వద్ద ఎంత మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథులే లేరు.

**ఆక్రమణలకు పాల్పడితే క్రిమినల్ కేసులు** పామిడి పట్టణంలోని నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన నివేశన స్థలాలను, వాగులు, వంకలను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తాం. ప్రభుత్వ స్థలాల క్రమ విక్రయాలు చట్టవిరుద్ధం. అలాంటి వాటికి ఎలాంటి పత్రాలు జారీ చేయబోం. ఆక్రమణదారులకు అండగా నిలిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు. బాధితులకు న్యాయం చేకూరేలా తగిన చర్యలు తీసుకుంటాం.

# ఏపీలో మోడల్ ఎడ్యుకేషన్

అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రుల సహకారంతో రాబోయే అయిదేళ్లలో ప్రపంచమంతా మనవైపు చూసేలా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెస్తామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విద్యాశాఖ బడ్జెట్ డిమాండ్స్ పై శాసనసభలో జరిగిన చర్చలో మంత్రి లోకేశ్ విద్యారంగ సమస్యలు, పరిష్కారాలు, సంస్కరణలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కష్టమైన విద్యాశాఖను కోరుకున్నానని, కేజీ టు పీజీ ప్రక్షాళన చేయాలని భావించానని అన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో 9నుంచి 3కు, క్విఎస్ టాప్ -100 ర్యాంకింగ్స్ లో ఏపీ వర్సిటీలు ఉండాలని సీఎం చెప్పారని తెలిపారు. విద్యామంత్రి అయ్యాక ఈ శాఖలో దారుణమైన పరిస్థితులను చూశానని, రాష్ట్రంలో గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా 12 లక్షలమంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని విమర్శించారు. గత ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు సంబంధించి అనేక మాటలు చెప్పిందని, కానీ చేతల్లో అంతా డొల్లతనమేనని అన్నార జీవో 117పై ఇటీవల వర్క్ షాపు పెట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వ అస్తవ్యస్త పాలన వల్ల 10మంది కంటే తక్కువ విద్యార్థులు ఉన్న స్కూళ్లు 5507కు, 20 మంది కంటే తక్కువ విద్యార్థులు ఉన్న స్కూళ్లు 13,720కి పెరిగినట్లు చెప్పారు. సింగిల్ టీచర్ స్కూల్స్ 30 శాతం అంటే 12,512కు పెరిగాయని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో డ్రాపవుట్ రేట్స్ ఆందోళనకరంగా ఉన్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 12.5 శాతానికి వెళ్లాయని, రాష్ట్రవ్యాప్తంగా 7 నుంచి 8వ తరగతికి 47 వేల మంది ఆడపిల్లలు విద్యకు దూరమైనట్లు చెప్పారు. తాను విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఎంతమంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని అధికారులను అడిగితే వారాలు, నెలల తర్వాత 33.40లక్షల మంది ఉన్నారని చెప్పారని గుర్తు చేసుకున్నారు. డ్రాప్ బాక్సు విధానం వల్ల సరైన సంఖ్య చెప్పలేదని, 17 సంవత్సరాల కన్నా ఎక్కువ వయసు కలిగిన దాదాపు లక్ష మంది పిల్లలు డ్రాప్ బాక్సులో ఉన్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉద్దేశపూర్వకంగా గ్రాస్ రోల్‌మెంట్ రేషియో ఎక్కువగా చూపేందుకు ఇలా చేశారని ఆరోపించారు.

**నాస్ సర్వేలో బట్టబయలైన వైసీపీ ప్రభుత్వ నిర్వాకం** 'నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (నాస్ ) సర్వే రిపోర్టు ప్రకారం 2017లో థర్డ్ గ్రేడ్ లాంగ్వేజ్ లో ఏపి విద్యార్థులు దేశంలో నెం.1 స్థానంలో ఉండగా, 2021కి వచ్చేసరికి 27వస్థానానికి పడిపోయాం. టెన్త్ మ్యాథ్స్‌లో గతంలో ఒకటో స్థానంలో ఉండగా, గత ప్రభుత్వంలో 12వ స్థానానికి పడిపోయింది. సైన్స్ లో ఒకటో స్థానం నుంచి 15వ స్థానానికి, ఇంగ్లీషులో 4నుంచి 14వ స్థానానికి పడిపోయాం. ఫౌండేషన్ స్కిల్స్ పై అసర్ నివేదిక కూడా గత ప్రభుత్వ హయాంలో పాఠశాల విద్యలో డొల్లతనాన్ని బట్టబయలు చేసింది. అసర్ రిపోర్టు ప్రకారం 2018లో తెలుగుభాషకు సంబంధించి, గ్రేడ్-5 పిల్లలు గ్రేడ్ -2 చదవడంపై పరీక్షించినపుడు 57 నుంచి 38 శాతానికి పడిపోయింది. గ్రేడ్-8 విద్యార్థులకు 2వ తరగతి తెలుగు పాఠ్య పుస్తకాలు ఇచ్చి చదివించగా, 2018లో 78 శాతం మంది చదివితే, 2024లో 53 శాతానికి పడిపోయింది. 90 శాతం మంది 3వ తరగతి పిల్లలకు ఫౌండేషన్ న్యూమరసీ స్కిల్స్ లేవు.' అని వెల్లడించారు.

**ముందస్తు వ్యూహం లేకుండా సీబీఎస్ఈ పేరుతో హడావిడి** 'మాజీముఖ్యమంత్రి, ప్రస్తుత పులివెందుల ఎమ్మెల్యే జగన్ సీబీఎస్ఈ విషయంలో అనాలోచితంగా ప్రకటన చేశారు. ఎటువంటి ప్రిపరేషన్ లేకుండా వెయ్యిపాఠశాలల్లో సీబీఎస్ఈ బోర్డు ఎగ్జామినేషన్ విధానాన్ని బలవంతంగా రుద్దారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వారికి మాక్ టెక్స్ నిర్వహిస్తే 90 శాతం మంది విద్యార్థులు కనీసం ఒక సబ్జెక్ట్ ఫెయిల్ అయ్యారు. అది చూశాక ఉపాధ్యాయులను ప్రిపేర్ చేసి, తర్వాత అమలు చేద్దామని నిర్ణయించి, సీబీఎస్ఈ విధానాన్ని మూడేళ్లకు వాయిదా వేశాను. రెండోది టోఫెల్ పేరుతో రూ. 59 కోట్లు వృథా చేశారు. మూడోది ఐబి కరిక్యులమ్. అది చాలా కష్టతరమైన విధానం. అద్భుతమైన ఉపాధ్యాయులు, ట్రైనింగ్ ఉంటేనే పెద్దపెద్ద పాఠశాలల్లో దానిని అమలుచేస్తారు. ఐబి ప్రాథమిక నివేదిక కోసమే రూ.5 కోట్లు ఖర్చు చేశారు. గత అయిదేళ్లలో టీచర్లు ప్రాక్టికల్ సమస్యలు తెలియజెప్పేందుకు వెళితే విద్యాశాఖ కమిషనర్, సెక్రటరీ, మినిస్టర్ దొరికేవారు కాదు. ఉపాధ్యాయుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీసి మద్యం షాపుల ముందు సెక్యూరిటీగా నిలబెట్టారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కుంటిసాకులతో 2022లో 1530మందిని ఏకపక్షంగా నిబంధనలకు విరుద్ధంగా ట్రాన్స్ ఫర్ చేశారు. 45 అనవసరమైన యాప్‌లు పెట్టి, టీచర్లు విద్యాబోధనపై శ్రద్ధపెట్టలేని పరిస్థితికి తెచ్చారు. చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులతో టాయ్ లెట్ ఫోటోలు తీయించారు.' అని ధ్వజమెత్తారు.

**స్కూళ్లలో మౌలిక వసతులను గాలికొదిలేశారు** ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాల కోసం 2018లో గంటా శ్రీనివాసరావు మంత్రిగా ఉన్నపుడు హామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) ద్వారా స్కూల్ అప్ గ్రేడేషన్ ప్రాజెక్టు కింద నిధులు తెస్తే గత ప్రభుత్వం గాలికొదిలేసిందని ఆరోపించారు. నాడు-నేడు విషయంలో గొప్పలు చెబుతున్నారని, వాస్తవం ఏమిటంటే నాడు-నేడు ఫేజ్-1లో రూ. 880 కోట్ల పనులు, ఫేజ్-2 లో రూ.4 వేల కోట్ల పనులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి తెలిపారు. మరో విచిత్రమైన విషయమేమిటంటే ప్రభుత్వ స్కూళ్లలో రంగులు వేసిన హడావిడి చేసిన చోట జీవో 117 జిఓ కారణంగా పాఠశాలలు మూతపడ్డాయన్నారు. సైంటిఫిక్ విధానం లేకుండా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టారని విమర్శించారు. 2019-24 నడుమ కేంద్రప్రభుత్వం సమగ్ర శిక్ష కింద 900 కోట్లు సివిల్ వర్క్స్ కు కేటాయిస్తే రాష్ట్రం వాటా ఇవ్వకుండా కాలయాపన చేయడంతో ఆ నిధులు మురిగిపోయాయని మంత్రి అన్నారు.

**గుడ్లు, చిక్కీలను వదలకుండా బొమ్మలు వేసుకున్నారు**

'విద్యావ్యవస్థను రాజకీయాలకు అతీతంగా ఉంచాలని నిర్ణయించాం. ఏ పార్టీ రంగులు ఉండకూడదని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. గత ప్రభుత్వంలో స్టూడెంట్ కిట్స్‌ను సైతం రాజకీయనాయకుల ఫోటోలతో నింపేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం బాటనీ పాఠ్య పుస్తకాలపై ముఖ్యమంత్రి, లక్ష్మీపార్వతి, ప్రిన్సిపల్ సెక్రటరీ, పుస్తకరచయితల సందేశాలతో 9 పేజీలు ముందుమాట ప్రచురించారు. వీటిని తొలగించడంతో ఈ ఏడాది రూ. 30లక్షల ఆదా అయ్యాయి. స్కూలు పిల్లలకు ఇచ్చే చిక్కీ, బెల్ట్‌లపై కూడా ఆయన ఫోటోలు వేసుకున్నారు. పిల్లలు రాసే వర్క్ బుక్ పై కూడా మాజీ సిఎం ఫోటో వేశారు. చివరకు డిక్షనరీని కూడా వదల్లేదు. పిల్లలకు పౌష్టికాహారంగా ఇచ్చే గుడ్డును కూడా వదలకుండా స్టాంప్ వేసుకున్నారు. బ్యాగ్ పై కూడా ఆయన పేరు ఉంది. ఎంత అన్యాయం? గత ప్రభుత్వం విద్యావ్యవస్థను ప్రాపగాండ మిషన్ గా వాడుకుంది. గతంలో స్కూల్ యూనిఫాం వన్ సైడ్ ప్రింటింగ్ వల్ల నాసిరకంగా ఉండేవి. స్కూల్ కిట్స్ కు రాజకీయ నాయకుల పేర్లు ఉండకూడదని నిర్ణయించాం. అందుకే ఈ ఏడాది సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో కిట్స్ ఇస్తున్నాం.

**రాబోయే అయిదేళ్లలో రూ.వెయ్యికోట్ల ఆదా చేస్తున్నాం**

రాబోయే అయిదేళ్లలో స్టూడెంట్ కిట్లలో 305 కోట్లు ఆదా చేస్తున్నాం. మన ప్రభుత్వానికి ఫోటోల పిచ్చి లేదు. అందుకే చిక్కీపై ఏపీ ప్రభుత్వ లోగోవేశాం. టు సైడ్ ప్రింటింగ్ క్లాత్ ఇస్తున్నాం. సొంతబిడ్డల్లా శ్రద్ధ వహించి డిజైన్ చేశాం. ఫీల్డ్‌లో అందరి అభిప్రాయాలు తీసుకున్నాం. వర్క్ బుక్స్‌లో కూడా మా ఫోటోలు లేవు. సానుకూల వాతావరణంలో పిల్లలు చదవాలని ఈ నిర్ణయాలు తీసుకున్నాం. బ్యాగులపై కూడా రాజకీయ రంగులు లేవు. బ్యాగ్ నాణ్యంగా ఉండేలా చూసుకుంటున్నాం. రాబోయే అయిదేళ్లలో చిక్కీ సరఫరాలో రూ.240 కోట్లు, గుడ్ల రవాణాలో రూ.144 కోట్లు మొత్తంగా పాఠశాల విద్యలో రూ.వెయ్యి కోట్లు ఆదా చేయబోతున్నాం. గత ప్రభుత్వంలో ఏదేదో చేశామని గొప్పగొప్ప మాటలు చెప్పారు. గుడ్ల సరఫరాకు సంబంధించి రూ.200కోట్లు, చిక్కీ సరఫరాదారులకు రూ.60 కోట్లు, ఆయాలు, నైట్ వాచ్‌మెన్ జీతాలకు రూ.62 కోట్లు, క్లీనింగ్ మెటీరియల్స్ రూ.22 కోట్లు కలిపి మొత్తం రూ.352 కోట్లు గత ప్రభుత్వం బకాయిపెట్టి వెళితే, కూటమి ప్రభుత్వం వచ్చాక తీర్చింది. గత ప్రభుత్వం ఐ ప్యాడ్స్ ఇస్తే పర్యవేక్షణ లేమి కారణంగా పిల్లలు అన్ సీన్ కంటెంట్స్ చూస్తున్నారని తల్లిదండ్రులు చెప్పారు.

# వాలంటీర్లను రాజకీయంగా వాడుకొని వదిలేసింది జగనే: నాదెండ్ల మనోహర్

యువత పోరు అంటూ కార్యక్రమాలు చేపట్టడం హాస్యాస్పదమని ఆయన అన్నారు. వైసీపీ నాయకుల అనాలోచిత నిర్ణయాల వల్లే ఈ రోజు యువత, విద్యార్థులకు ఈ దుస్థితి తలెత్తిందని అన్నారు. ఆర్థికంగా ఎన్ని సమస్యలు ఎదురైనా ఎన్నికల వాగ్దానాలను అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. మంగళవారం కాకినాడలో మీడియాతో మాట్లాడుతూ, వ్యవస్థలను జేబు సంస్థలుగా మార్చేసి వైసీపీ నాయకులు రాష్ట్ర ప్రజలను దగా చేశారని మండిపడ్డారు. యువత, విద్యార్థులను మోసం చేసి ఇప్పుడు పోరాటం చేస్తామని మాట్లాడటానికి సిగ్గుండాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తమను మోసం చేసిందని యువత నమ్మినందువల్లే సార్వత్రిక ఎన్నికల్లో, మొన్న జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో ఆ పార్టీని చిత్తుగా ఓడించి గుణపాఠం చెప్పారని అన్నారు. వైసీపీ వాళ్లవి దగా పోరాటాలని వ్యాఖ్యానించారు.

**వాలంటీర్ల జీవో కూడా పొడిగించలేదు**

44 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని వైసీపీ అధినేత గొప్పలు చెప్పుకున్నారని, వాళ్లు ఇచ్చామని చెప్పుకొనే ఉద్యోగాల్లో వాలంటీర్లు కూడా ఉన్నారని ఎద్దేవా చేశారు. వాళ్లకు గత ప్రభుత్వంలోనే గడువు ముగిసినా పొడిగించేందుకు ఎటువంటి జీవో జారీ చేయలేదని, జీవో ఇవ్వకుండానే ఎన్నికలకు వెళ్లి జగన్ వాలంటీర్లను దగా చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాగానే అన్ని నివేదికలు తెప్పించుకుని చూస్తే వాళ్ల గడువు తీరిందని తేలిందని వెల్లడించారు. జగన్ ఎన్నికలకు ముందు ఎప్పుడు మాట్లాడినా వాలంటీర్లకు జీతాలు పెంచుతామని చెప్పాడు తప్ప, వాళ్ల అగ్రిమెంట్ రెన్యువల్ చేస్తామని మాత్రం చెప్పలేదని గుర్తు చేశారు. వాలంటీర్లను రాజకీయంగా వాడుకొని మోసం చేసింది జగనే అని ఆయన ఆరోపించారు. వైసీపీ పాలనలో ఏ వర్గాలైతే మోసానికి గురయ్యాయో వాళ్లందరికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**ఆవిర్భావ సభకు పకడ్బందీగా ఏర్పాట్లు** పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వేదికగా నిర్వహిస్తోన్న పార్టీ ఆవిర్భావ సభకు పకడ్బందీగా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ రోజు లాజిస్టిక్స్ కమిటీ, మెడికల్ కమిటీలతో సమావేశాలు నిర్వహించామని, పార్కింగ్ ప్రదేశాల్లోనూ, సభా ప్రాంగణంలో సెక్యూరిటీ ఏర్పాట్లపై సమీక్షించామని అన్నారు. 14 అంబులెన్సులు, 7 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అత్యవసర చికిత్స సేవలు అందించడానికి స్థానిక అపోలో ఆసుపత్రి యాజమాన్యం ముందుకు వచ్చిందని తెలిపారు. ఐదు పార్కింగ్ జోన్స్ ఏర్పాటు చేశామని, ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్దేశిత ప్రదేశాల్లో పార్కింగ్ జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. మన భాష, యాస, సంస్కృతి ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

# పర్యాటక పెట్టుబడుల కోసం భూ కేటాయింపు పాలసీ

ఈ పాలసీని తీసుకువచ్చారు. రూ.కోటి పెట్టుబడి ప్రాజెక్టును మైక్రో, రూ.10 కోట్ల లోపు పెట్టుబడి ప్రాజెక్టును చిన్న, రూ.50 కోట్ల లోపు మధ్యతరహా, రూ.250 కోట్ల లోపు పెద్ద, రూ.500 కోట్ల లోపు పెట్టుబడి ప్రాజెక్టులను మెగా, రూ.500 కోట్లపైన ప్రాజెక్టులకు అల్ట్రా మెగా ప్రాజెక్టులుగా పరిణిస్తారు. ప్రతి ప్రాజెక్టు పెట్టుబడి ఆధారంగా 33 ఏళ్ల నుంచి 66 ఏళ్ల వరకు భూ కేటాయింపులు చేయనున్నారు.అత్యధికంగా 5 ఎకరాల నుంచి 10 ఎకరాల వరకు కేటాయింపులు చేస్తారు. ఈ భూ కేటాయింపుల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. దీనికి పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ చైర్మన్‌గా ఉంటారు. మరో 8 మంది సభ్యుల పర్యవేక్షణలో భూకేటాయింపులు జరుగుతాయి.

# ఆర్ఆర్ఆర్ పనులు 2 నెలల్లో..

రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్)కు సంబంధించిన పెండింగ్ అంశాలను పూర్తిచేసి, పనులను ప్రారంభించేలా చూస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆయన ఢిల్లీలో కేంద్ర మంత్రులు నితిని గడ్కరీ, రామ్మోహన్ నాయుడులను వేర్వేరుగా కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వారితో చర్చించారు. ఆయా పనులను వేగవంతం చేయాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ..భేటీల వివరాలను వెల్లడించారు. ఆర్ఆర్ఆర్‌కు కేంద్ర మంత్రివర్గ ఆమోదం లభించేలా చూడాలని గడ్కరీని కోరినట్లు వివరించారు. "ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి సంబంధించి గత ఏడాది డిసెంబరు 27న రూ.7,100 కోట్లతో ఐదు ప్యాకేజీలుగా టెండర్లను పిలిచారు. అటవీ అనుమతులను వేగవంతం చేయాలని, ఆర్థిక త్రైపాక్షిక ఒప్పందంపై సంతకం చేయాలని గడ్కరీని కోరాం. చౌటుప్పల్-అమన్‌గల్-షాద్‌నగర్-సంగారెడ్డి మీదుగా నిర్మిస్తున్న దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను ఖరారు చేయాలని విన్నవించాం" అని కోమటిరెడ్డి పేర్కొన్నారు.

**హైదరాబాద్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్** "హైదరాబాద్-శ్రీశైలం 187 కిలోమీటర్ల రహదారిలో అమ్రాబాద్ పులుల అభయారణ్యం మీదుగా 62 కిలోమీటర్ల ఎలివేటెడెట్ కారిడార్ నిర్మించాలి. అటవీ ప్రాంతం కావడంతో అనుమతుల్లేక ఈ ప్రాంతంలో అభివృద్ధి జరగలేదు. ఈ పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలివేటెడ్ కారిడార్ సౌకర్యవంతంగా ఉంటుంది" అని గడ్కరీని కోమటిరెడ్డి కోరారు. ఎలివేటెడ్ కారిడార్‌తోపాటు.. సోమశిల కేబుల్ బ్రిడ్జికి టెండర్లను ఆహ్వానించేందుకు గడ్కరీ సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. "పర్వతమాల కింద తెలంగాణకు ఎటువంటి ప్రాజెక్టులు లేవు. ఈ నేపథ్యంలో.. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి రెండు కిలోమీటర్లు, భువనగిరి కోటకు కిలోమీటరు, నల్లగొండ పట్టణంలోని హనుమాన్ కొండకు రెండు కిలోమీటర్లు, నాగార్జునసాగర్ ఆనకట్ట మీదుగా నాగార్జునకొండను కలుపుతూ ఐదు కిలోమీటర్లు, మంథనిలోని రామగిరి కోటకు రెండు కిలోమీటర్ల రోప్‌వే ప్రాజెక్టులను మంజూరు చేయాలి" అంటూ కేంద్ర మంత్రికి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. సీఆర్ఐఎఫ్-సేతుబంధు పథకం కింద రూ.887.45 కోట్ల విలువైన 12 రహదారి పనులను మంజూరు చేయాలని, దీనిపై గత ఏడాది జూన్ 16న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లేఖ రాశారని కోమట్‌రెడ్డి గుర్తుచేశారు. అవి పెండింగ్‌లోనే ఉన్నాయని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో సేతుబంధన్ పథకం కింద ప్రతిపాదిత 12 ప్రాజెక్టులు మంజూరు చేయాలని గడ్కరీని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య కీలకమైన జాతీయ రహదారి ఎన్‌హెచ్-65పై ట్రాఫిక్ విపరీతంగా ఉందని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, దానిని ఆరులేన్లుగా విస్తరించాలని కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. దీనికి గడ్కరీ స్పందిస్తూ.. రెండు ప్యాకేజీలుగా మచిలీపట్నం వరకు ఈ రహదారిని విస్తరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయం మంజూరు చేయడంపై కేంద్ర మంత్రి రామ్మోహన్‌కు వెంకటరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. భూసేకరణ కోసం రూ.205 కోట్లను మంజూరు చేశామని వివరించారు. 15 రోజుల్లో భూసేకరణ పూర్తవుతుందని చెప్పారు. రెండున్నరేళ్లలో విమానాశ్రయాన్ని పూర్తిచేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని వెంకటరెడ్డి తెలిపారు.

**కేసీఆర్‌పై విమర్శలు** మంత్రి కోమటిరెడ్డి విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. అనర్హత వేటు పడుతుందనే భయంతోనే కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు రావాలనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అనేది గతం అని.. బ్రహ్మదేవుడు దిగి వచ్చినా.. ఆ పార్టీని కాపాడలేరన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తానని కేసీఆర్ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. "కేసీఆర్ ఒక అంశాన్ని ఎత్తి చూపితే.. మేం పది అంశాలను సభ ముందు పెడతాం. దళిత ముఖ్యమంత్రి మొదలు.. ఎన్నో హామీలను కేసీఆర్ గంగలో కలిపేశారు. అసెంబ్లీలో వాటన్నింటినీ ఎండగడతాం" అని వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలవాలంటూ బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేశారని, ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అభ్యర్థులను నిలబెట్టకుండా.. బీజేపీకి ఓట్లు వేయించారని మండిపడ్డారు. సీఎం రేవంత్ నాయకత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని.. మరో పదేళ్లు ఆయనే ముఖ్యమంత్రిగా ఉంటారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సీఎం మార్పు అనేది అసత్య ప్రచారమన్నారు.

# బోరుగడ్డ 'పరార్'!

అపోలో నుంచి డిశ్చార్జి అయ్యారు. అంతకుముందుగానీ, ఆ తర్వాత గానీ బోరుగడ్డ తన తల్లితో లేరని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఏది ఏమైనా... హైకోర్టు ఆదేశాల ప్రకారం మంగళవారం సాయంత్రానికి అతను జైలులో లొంగిపోవాలి. బోరుగడ్డ జైలు నుంచి మధ్యంతర బెయిల్‌పై విడుదలైన తర్వాత తెలంగాణలోని రంగారెడ్డి, సంగారెడ్డి పరిసర ప్రాంతాల్లో సంచరించినట్లు పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. అక్కడ అతడికి వైసీపీకి చెందిన ముఖ్య నేత ఒకరు సహకరించినట్లు అనుమానిస్తున్నారు. బోరుగడ్డపై 4నెలల కిందటే లుక్‌అవుట్ నోటీసు జారీ అయ్యింది. అంటే... దేశంలోని విమానాశ్రయాల నుంచి ఎక్కడికీ పారిపోయే అవకాశంలేదు. ఈ నేపథ్యంలో... రోడ్డు మార్గంలో నేపాల్ లేదా ఇతర దేశాలకు పారిపోయే అవకాశముందని అనుమానిస్తున్నారు. మరోవైపు... తన 'నకిలీ లీలలు' బయటపడినప్పటికీ బోరుగడ్డ వీడియో విడుదల చేసి ప్రభుత్వంపై బెదిరింపులకు దిగాడు. ఇది విడుదల చేసి నాలుగు రోజులైనప్పటికీ... అది ఎక్కడి నుంచి, ఎవరి ఫోన్‌లో రికార్డు చేశారనే విషయాన్ని పోలీసులు ఇప్పటికీ గుర్తించలేదు. ఇప్పుడు బోరుగడ్డ కోసం గుంటూరు, అనంతపురం పోలీస్ బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. అతడికి ఎవరు సహకరిస్తున్నారు? బ్యాంక్ ఖాతాల లావాదేవీలు, కుటుంబ సభ్యుల కదలికలు, వారి సెల్‌ఫోన్‌లు, గతంలో బోరుగడ్డ ఎవరెవరితో టచ్‌లో ఉన్నాడు, రాజమండ్రి కారాగారం నుంచి ఎవరెవరితో మాట్లాడాడు... వంటి వివరాలు సేకరించేందుకు ప్రయత్నిస్తున్నారు. బోరుగడ్డతోపాటు ఆయన తల్లి, కుటుంబ సభ్యుల ఫోన్లు కూడా స్విచ్‌ఆఫ్‌లోనే ఉండటం గమనార్హం. ముందస్తు ప్రణాళికలో భాగంగానే కుట్రపూరితంగా బోరుగడ్డ కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు అంచనాకు వచ్చారు.

**జామీనుదారుల పరిస్థితేంటి?** బోరుగడ్డ జైలుకు తిరిగి రాకపోవడంతో అతడికి జామీను ఇచ్చిన ఇద్దరు వ్యక్తులూ కేసుల్లో ఇరుక్కునే అవకాశం ఉంది. అతడు మొదటిసారి మధ్యంతర బెయిల్‌పై వెళ్లినప్పుడు తన బావమరిది, మరొక సంబంధీకుడిని పూచీకత్తులుగా చూపించాడు. బెయిల్ పొడిగింపు లభించాక..పూచీకత్తు ఇవ్వడానికి వచ్చిన వాళ్లు తెలంగాణ వారు కావడం, వారిలో ఒకరి ఫోన్ నంబరు డయల్ చేయగా ట్రూకాలర్‌లో ఆధార్‌కు భిన్నమైన పేరు రావడంతో హైదరాబాద్ పోలీసులకు జైలు అధికారులు సమాచారమిచ్చి పూచీకత్తులను తిరస్కరించారు. దీంతో హడావుడిగా తూర్పుగోదావరి జిల్లా ఉండేశ్వరపురం కొత్తకాలనీకి చెందిన వేమగిరి శేషగిరి, కొక్కిరిపాటి అబ్బులును చూపించారు. వీరిద్దరికీ బోరుగడ్డతో పరిచయమే లేదు. వీరిలో ఒకరు ఆటో డ్రైవరు.. మరొకరు న్యాయవాది గుమాస్తా అని తెలుస్తోంది. వీళ్లకు మధ్యాహ్నం జైలు అధికారి ఫోన్ చేయగా.. ఒకరు తనకు సంబంధం లేదని సమాధానమివ్వగా, మరొకరు ఫోన్ కాల్‌కు స్పందించలేదని తెలిసింది.



**ఆ ఇద్దరికీ ఇబ్బందే!** 'బోరుగడ్డ అనిల్ ఎవరో తెలియని వ్యక్తులు అతడికి జామీను ఇచ్చారు. కోర్టు ఆదేశాల ప్రకారం అతడు తిరిగి జైలుకు రాకపోతే వారే ఇబ్బందిపడతారు. వారిని ప్రాసిక్యూట్ చేయాల్సి రావొచ్చు. బోరుగడ్డపై ఇప్పటికే ఉన్న కేసులకు అదనంగా కోర్టు ధిక్కారం, ఆదేశాలను బేఖాతరు చేయడం, ఫోర్జరీ డాక్యుమెంట్లు సమర్పించడం తదితర కేసులు కూడా నమోదవుతాయి. తప్పుడు పత్రాల సమర్పణలో న్యాయవాది పాత్ర ఉంటే ఆయనా చట్టానికి అతీతుడేమీ కాదు.'

# నంద్యాల ప్రశాంత వాతావరణాన్ని కాపాడుకుందాం

### సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలి.
### - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల ప్రతినిధి. మార్చి 11. పల్లె వెలుగు అన్ని కులాలు, మతాలను గౌరవించుకుంటూ సోదర భావంతో మెలుగుతూ, నంద్యాల పట్టణం, జిల్లాలో ప్రశాంత వాతావరణం ఉందని వాటిని ఎన్ డి ఏ ప్రభుత్వం లో భాగస్వామ్యం ఉన్న వారు బాధ్యతగా తీసుకొని ఉమ్మడి ప్రభుత్వం భవిష్యత్ లో కూడా రాష్ట్ర, దేశాభివృద్ధికి పాటు పడేలా సహకరించాలని, సమస్యను చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.మంగళవారం ఓ ప్రకటనలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో నిన్న కొందరు తమకు అన్యాయం జరిగిందని నిరసన తెలిపారని, తమ హక్కులను కాపాడుకునేందుకు నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే ఇతర మతస్థుల కించపరరుస్తూ, రెచ్చగొట్టే ప్రసంగాలు సమాజానికి, నంద్యాల ప్రజానికానికి మంచిది కాదని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. ఇతర మతస్థులను కించపరుస్తూ, రెచ్చగొట్టడాన్ని తాను అంగీకరించనన్నారు. నంద్యాలలో నిన్న జరిగిన నిరసన ర్యాలీ, వాటిలోని రెచ్చగొట్టే ప్రసంఘాలను టీడీపీ, జనసేన, బీజేపీ అధిష్టానాల దృష్టికి ఎంపీ గా తాను తీసుకెళ్లుతానని, ప్రభుత్వ పరంగా కూడా చట్టం తన పని తాను చేసుకు పోతుందని, భవిష్యత్ లో కూడా నంద్యాల ప్రజల మధ్య ఉన్న మంచి వాతావరణంను అన్ని మతాల పెద్దలను, మత, కుల సంఘాల కాపాడాలని, మత సమరస్యం అందరి బాధ్యత అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.



# విద్యార్థులకు నూతన డిజిటల్ క్లాసులకు శ్రీకారం

### ఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం.



మర్రిపాడు మార్చి 11 పల్లె వెలుగు : మర్రిపాడు మండల కేంద్రంలో గల ఎస్ ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు నూతన డిజిటల్ క్లాసుల విద్యాబోధనకు శ్రీకారం చుట్టడం జరిగింది. మంగళవారం నాడు డిజిటల్ క్లాసులపై ఎల్ఈడి స్క్రీన్ పై విద్యాబోధన కార్యక్రమం పై విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సమక్షంలోలిడ్ స్మార్ట్ క్లాసెస్ మేనేజర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తుకు పునాదులు వేసే విధంగా రాబోవు నూతన విద్య సంవత్సరం నుండి విద్యార్థులకు ఎల్ఈడి క్లాసుల ద్వారా డిజిటల్ బోధన వారి యొక్క నడవడిక తదితర అంశాలపై తల్లిదండ్రులతో ఎస్ ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు... ఘనంగా స్వాగత.. వీడ్కోలు !







కడప, చీఫ్ బ్యూరోమార్చి 10 : పల్లె వెలుగు సత్యసాయి జిల్లా కదిరిలోని శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో సోమవారం రాత్రి 12 గంటలకు కడప విమానాశ్రయానికి రాష్ట్ర హెచ్ఆర్డీ, ఐటి ఎలక్ట్రానిక్ %ఽ% కమ్యూనికేషన్, ఆర్టిజిస్ శాఖా మంత్రి నారా లోకేష్ చేరుకున్నారు. ఆయనతో పాటు విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ %ఽ% రిజిస్ట్రేషన్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ లకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కడప విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్, కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు, నేతలు భూపేష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, ఇతర అధికారులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి వారికి ఘన స్వాగతం పలికారు. కాగా.. విమానాశ్రయం లాంజ్ లో రాష్ట్ర మంత్రి నారా లోకేష్, సత్యప్రసాద్ లు అందరినీ ఆప్యాయంగా పలకరించిన అనంతరం విమానంలో విజయవాడకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో అధికారులు, నేతలు, ప్రముఖులు తదితరులు మంత్రులకు ఘన వీడ్కోలు పలికారు.

# ఉరుస్ ఉత్సవాల స్థలాన్ని పరిశీలించిన తాడపత్రి రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి

తాడపత్రి (అనంతపురం జిల్లా ) మార్చ్ 11 పల్లె వెలుగు తాడిపత్రి మండలం లోని తలారి చెరువు గ్రామంలో తాడపత్రి రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి సోమవారం పర్యటించారు. తలారి చెరువు సమీపంలోని హాజీవాలీ దర్గా లో ఉర్సు ఉత్సవాలు 21నుండి కావడం తో క్షేత్రస్థాయి లోకి వెళ్లి ఏర్పాట్లు పరిశీలించారు.ఎస్సై ధరణి బాబు కలిసి మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాలకు ఎంతమంది జనాల వస్తున్నారన్న దానిపై అంచనా వేశారు. దానికి తగ్గ బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.



# రోడ్డు ప్రమాదం పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎం.పి బస్తిపాటి నాగరాజు

### ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడం అత్యంత బాధాకరం..ఎం.పి నాగరాజు



కర్నూలు పల్లె వెలుగు . కర్నూలు జిల్లా ఆదోని మండలం పాండవగల్లు వద్ద చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం పై ఎం.పి బస్తిపాటి నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలలో పాల్గొంటున్న ఆయన ఫోన్ ద్వారా రోడ్డు ప్రమాద ఘటన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.. కర్ణాటక ఆర్టీసీ బస్సు రెండు బైకులను ఢీ కొన్న ఘటనలో ఐదుగురు మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు.. ఈ ప్రమాదంలో కుప్పగల్ కి చెందిన భార్య భర్తలు, కర్ణాటక లోని మాన్వికి చెందిన తల్లి తండ్రి కుమారుడు ఒకే సారి మరణించడం తన మనసును తీవ్రంగా కలచి వేసిందన్నారు.. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్న ఎం.పి నాగరాజు..మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు...

# రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు కేంద్రం సహకరించాలి

### సీమ ప్రాంతాలు కరువుతో అల్లాడుతున్నాయి
### పోలవరం బనకచర్ల ప్రాజెక్టుల అనుసంధానానికి కేంద్రం నిధులు కేటాయించాలి
### పార్లమెంటు లో ఎం.పి బస్తిపాటి నాగరాజు

కర్నూలు పల్లె వెలుగు .కరువుతో పోరాడుతున్న రాయలసీమ జిల్లాలను శస్యశ్యామలం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పార్లమెంటులో కోరారు... రెండో విడత బడ్జెట్ సమావేశాల లో భాగంగా జీరో అవర్ లో ఆయన మాట్లాడారు... సరైన నీటి వసతులు లేక సీమ జిల్లాలు కరువుతో అల్లాడుతున్నాయన్నారు... దీంతో వ్యవసాయం మీదే ఆధారపడ్డ రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు... కేవలం 25 శాతం మాత్రమే పంటలు సాగవుతుండటంతో ప్రతి ఏడాది రైతులు, వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు...ఇక రాయలసీమ లో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం సీ.ఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారని , అందులో భాగంగా పోలవరం బనకచర్ల నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టారన్నారు.. ప్రాజెక్టుల అనుసంధానం ద్వారా గుంటూరు జిల్లా గోళ్లపల్లి వద్ద ఒక రిజర్వాయర్, నంద్యాల జిల్లా బనకచర్ల వద్ద ఒక రిజర్వాయర్ ఏర్పాటవుతాయన్నారు.. దీంతో 80 లక్షల ఎకరాలకు సాగు నీరందడంతో పాటు , తాగు నీరు అందుతుందన్నారు.. ప్రాజెక్టుల అనుసంధానానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఎం.పి నాగరాజు కోరారు...



# శ్రీ చౌడేశ్వరి అమ్మ వారిని దర్శించుకున్న బాల నటి శ్రీదేవి.

బేతంచెర్ల మార్చి 11 పల్లె వెలుగు బేతంచెర్ల పట్టణానికి చెందిన టిఈ. శ్రీహరి గౌడ్, లక్ష్మిల కుమార్తె అగు టిఈ,శ్రీదేవి బేతంచెర్ల పట్టణం నుండి కొలుముల పల్లె గ్రామ రహదారిలో కొలువై ఉన్న, శ్రీ చౌడేశ్వరి మాతాను మంగళవారం దర్శించుకోవడం జరిగింది. టిఈ శ్రీదేవి బాలనటిగా, నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన బింబిసారా చిత్రంలో నటించారు. అలాగే మా టివిలో" చిన్ని" అనే సీరియల్ లోను మరియు రెండు కొత్త చిత్రాలలో నటిస్తున్నది. టిఈ. శ్రీదేవి తండ్రి అగు శ్రీహరిగౌడ్ వృత్తి రీత్యా హైదరాబాద్ లో ఉన్నారు. శ్రీ దేవితో పాటు ఆమె తల్లిదండ్రులు చోడేశ్వరి అమ్మవారిని మంగళవారం దర్శించుకున్నారు.బేతంచెర్ల పట్టణ మహిళలు శ్రీదేవిని ఆప్యాయంగా పలకరించి, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అలాగే బాలనటి శ్రీదేవితో ఫోటోలు దిగేందుకు పలువురు ఆసక్తి కనబరిచారు.



# బండగట్టు గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించండి..

### వ్యవసాయ కార్మిక సంఘం

మండలంలోని బండగట్టు గ్రామంలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీర శేఖర్ సిఐటియు మండల కార్యదర్శి అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ భాష లు డిమాండ్ చేశారు... ఈ మేరకు మంగళవారం నాడు ఎంపీడీవో కార్యాలయం నందు జూనియర్ అసిస్టెంట్ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండగట్టు గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గత పది రోజుల క్రితం సంబంధిత విషయాన్ని వినతి పత్రం ద్వారా గ్రామస్తులతో కలిసి వ్యవసాయ కార్మిక సంఘం వినతిపత్రాన్ని



ఎంపీడీవో గారికి అందజేసిందని అయినా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు బండగట్టు వాటర్ స్కీమ్ అంటే జిల్లాలో పేరెన్నిక గలదని ఆ గ్రామంలో పక్కన ఉండే కొండపై నుండి గాజులదిన్నె ప్రాజెక్టు ద్వారా మూడు నియోజకవర్గాలకు తాగునీటి సరఫరా జరుగుతుందని అయినా గ్రామానికి మాత్రం తాగునీటి సమస్య రావడం విడ్డూరంగా ఉందన్నారు .గత మూడు నెలలుగా తాగునీటి సమస్య ఉన్న అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదని ఒకవైపు జిల్లా కలెక్టర్ గారు ఆర్డీఓ గారు తాగునీటి సమస్య గ్రామీణ ప్రాంతాల్లో ఉండడానికి అవకాశం లేదని సమస్య వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని చెప్తుంటే క్షేత్రస్థాయిలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరిస్తున్నారని విమర్శించారు వెంటనే బండగట్టు గ్రామంలోని ట్యాంకులకు నీటి సరఫరా పునరుద్ధరించాలని ప్రజలకు తాగునీరు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. పదేపదే అధికారులు నిర్లక్ష్యం వహిస్తే గ్రామస్తులతో కలిసి ఉద్యమిస్తామని వారు పేర్కొన్నారు...

# పన్నుల వసూలుకు నగరపాలక వినూత్న యత్నం

### బకాయి భవనం వద్ద శాంతియుత నిరసన
### అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ

కర్నూలు పల్లె వెలుగు . కర్నూలు నగరపాలక సంస్థ సౌకర్యాలను ఉపయోగించుకుంటూ పన్నులు చెల్లించని బకాయిదారులపై నగరపాలక కొరడా ఝుళిపిస్తోంది. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో పేరుకుపోయిన లక్షల రూపాయల బకాయిలు రాబట్టేందుకు అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ వినూత్న కార్యక్రమానికి నాంది పలికారు. స్థానిక అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్‌లోని డ్రస్ సర్కిల్ వాణిజ్య సముదాయానికి సంబంధించి రూ.6.79 లక్షల బకాయిలను చెల్లించకపోవడంతో మంగళవారం డ్రస్ సర్కిల్ ఎదుట అదనపు కమిషనర్, రెవెన్యూ అధికారులు శాంతియుత నిరసనగా వ్యక్తం చేశారు. తక్షణమే బకాయిలు చెల్లించకపోతే నగరపాలక నుండి పొందుతున్న సదుపాయాలన్నీ ఆపేస్తామని అధికారులు యజమాన్యానికి హెచ్చరించారు. దీంతో స్పందించిన యజమాన్యం సాయంత్రం లోపు బకాయిలను చెల్లిస్తామని లిఖితపూర్వక లేఖను ఇవ్వగా, అధికారులు నిరసనను ఉపసంహరించుకున్నారు. అదేవిధంగా మేడం కాంపౌండ్ వాణిజ్య సముదాయాలకు సంబంధించి రూ.5.57 లక్షల బకాయిలను తక్షణమే చెల్లించాలని, లేనిచో తదుపరి చర్యలు తీసుకుంటామని యాజమాని యం.ఉత్తమ్ కుమార్‌ను సైతం హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఓ జునైద్, రెవెన్యూ ఇంస్పెక్టర్లు భార్గవ్, తిప్పన్న, ఆర్.రాజు తదితరులు పాల్గొన్నారు.




# పాండవగల్లు గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన. కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు .






కర్నూలు జిల్లా, ఆదోని మండలం , పెద్ద తుంబళం పోలీసు స్టేషన్ పరిధిలోని పాండవగల్లు గ్రామం జాలీమంచి క్రాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని చేరుకుని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు మంగళవారం పరిశీలించారు. రెండు బైక్ లను కర్ణాటక ఆర్టీసీ %ఖూ 37 ఫీ% 0711 నెంబర్ గల బస్సు ఢీ కొన్నది. ఈ ప్రమాద ఘటన స్థలంలో నలుగురు మృతి చెందారు. చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. ఆదోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కు మృత దేహాలను తరలించారు. ప్రమాద కారణాల పై జిల్లా ఎస్పీ గారు ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తీసుకోవలసిన చర్యల పై పోలీసు అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలు పాటించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో సురక్షితంగా , క్షేమంగా గమ్యాలను చేరుకోవాలని తెలిపారు. జరిగిన విషయం. ఐదుగురు రెండు వేర్వేరు ద్విచక్ర వాహనాలపై వెళ్తున్నారు. పాండవగల్లు గ్రామం వద్ద రెండు బైక్ లను కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఘటనాస్థలిలో నలుగురు, చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు.

1) ఒక బైక్ పై కుప్పగల్ నుంచి ఆదోని వస్తున్న దంపతులు ... ఈరన్న ( 25), ఆదిలక్ష్మి. (20)

2) మరో బైక్ పై వెళుతున్న కర్ణాటక రాష్ట్రం, మాన్వికి చెందిన ముగ్గురు వ్యక్తులు... దంపతులు హేమాద్రి (40) నాగరత్న(35), కుమారుడు దేవరాజు(22) . జిల్లా ఎస్పీ గారితో పాటు ప్రమాద సంఘటన స్థల పరిశీలనలో ఆదోని డిఎస్పీ హేమలత గారు, ఆదోని రూరల్ సిఐ నల్లప్ప, పెద్ద తుంబళం ఎస్సై మహేష్ కుమార్



# కల్లూరు మండలంలో ఏపీ రైతు సంఘం సభ్యత్వ కార్యక్రమం

**కర్నూలు పల్లె వెలుగు** ...కల్లూరు మండలం లో చిన్నటేకూరు గ్రామంలో మరియు తదితర గ్రామాలలో రైతు సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం ఏపీ రైతు సంఘం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక వ్యవసాయమే దేశానికి శ్వాస రైతు లేనిదే తిండి లేదు కట్టుకోను చుట్టుకొను గుడ్డలేదు రైతు లేనిదే రాజ్యం లేదు ఇలాంటి రైతు సంతోషంగా ఉండాలి అంటే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రైతు అప్పులు రుణమాఫీ చేసి వారి కష్టాలు తీర్చాలని అలాగే రైతులకు పంట రుణాలు మరియు బంగారం తాకట్టు పై రుణాలను వడ్డీ మాత్రమే కట్టించుకుని రెన్యువల్ చేయాలి అని ఈరోజు జిల్లాలోని రైతాంగం తమ పంట సాగు చేసుకునేందుకై ఖరీఫ్ మరియు రబీ సీజన్లలో బ్యాంకుల యందు తమ భూమి పాసు బుక్కులను మరియు తమ ఇంటి వారి ఆభరణాలను బ్యాంకులో తనకా పెట్టి రుణం తీసుకోవడం జరుగుతున్నది. నిర్దిష్ట కాలంలో రుణాన్ని రెన్యువల్ చేసుకుంటే వడ్డీలో కొంత రాయితీ ఎలాంటి పెనాల్టీ లేకుండా బ్యాంకు వారు రైతులకు తిరిగి రుణాలు మంజూరు చేస్తారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ విధంగా రైతులు బ్యాంకులలో రుణాలు తీసుకుని కేవలం వడ్డీ మాత్రమే చెల్లించి రుణాలను రెన్యువల్ చేసుకుంటున్నారు. అయితే ఈ సంవత్సరం కర్నూలు జిల్లా లో ప్రస్తుతం రైతుల పరిస్థితి వాతావరణ మార్పుల వల్ల, పంట దిగుబడులు అంతంత మాత్రమే . అమ్ముదామంటే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనే నాధుడే లేదు. ఈ పరిస్థితుల్లో రైతులు బ్యాంకు రుణాలను అసలు, వడ్డీ చెల్లించాలంటే తలకు మించిన భారం అవుతుంది. కావున బ్యాంకు అధికారులు వడ్డీ మాత్రమే కట్టించుకుని రైతులకు రుణాలు రెన్యువల్ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తున్నది.అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్దటేకూరు పుల్లన్న దొడ్డిపాడు మహమ్మద్ భాష చిన్నటేకూరు గోపాలు మహిళలు తదితరులు పాల్గొన్నారు .



## నగరాభివృద్ధికి ? 135 కోట్లతో బడ్జెట్:నగర మేయర్ వసీం

**అనంతపురం అర్బన్ మార్చ్ 11 పల్లె వెలుగు** అనంతపురం నగరానికి నగరపాలక ఆధ్వర్యంలోరూ 135 ఓట్లతో బడ్జెట్ ఆమోదించామని నగరమయ్యారు మొహమ్మద్ మసీం తెలిపారు. సోమవారం నగర పాలక స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని నగర మేయర్ అధ్యక్షతన నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ ఈ సమావేశంలో 2025- 2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రకాల అభివృద్ధి పనులను చేపడానికి ? 135 కోట్లతో అనంతపురం నగరం బడ్జెట్ను స్టాండింగ్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారని ఆయన తెలిపారు.



## అన్న క్యాంటీన్ పరిశీలించిన కమిషనర్



**కల్లూరు పల్లె వెలుగు ...** నగరంలోని సెట్కూర్ కార్యాలయం వద్దనున్న అన్న క్యాంటీన్‌ను మంగళవారం నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పరిశీలించారు. అల్పాహార రుచిని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. టోకెన్ల జారీ, ఆహారం వడ్డింపు, స్వచ్ఛత, తాగునీటి వసతులకు సంబంధించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అంతకన్నా ముందు జగన్నాథ గట్టుపై టిడ్కో నందు ఎస్బిఐ బ్యాంకు సహకారంతో నర్సరీ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా బంగారుపేట, కొత్త బస్టాండ్, ఆనంద్ థియేటర్ కూడలి ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో యస్‌ఈ జి.రాజశేఖర్, ఎంఈ సత్యనారాయణ, డిఈఈలు గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి, ఏఈ నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు మార్చి 15న రాష్ట్ర ముఖ్యమంత్రి తణుకు రాక





## సభా ప్రాంగణం, హెలిప్యాడ్ ప్రాంతాల పరిశీలన

**తణుకు చీఫ్ బ్యూరో మార్చి 11 పల్లె వెలుగు** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తణుకు పట్టణంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు మార్చి 15వ తేదీన తణుకు రానున్నారు. ఈ మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమాన్ని సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ నిషేధం అనే స్లోగన్ తో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి సంయుక్తంగా శ్రీ ముళ్ళపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నికల్ కాలేజ్ లో హెలిపాడ్, ఆడిటోరియం, జాస్తి సీతామహాలక్ష్మి బాలికోన్నత పాఠశాలలో పార్కింగ్ ప్రదేశం, జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ నందు ప్రజా వేదిక, స్టాల్స్ ప్రదర్శనకు ప్రాథమికంగా స్థలాల పరిశీలన చేయడం జరిగింది. బుధవారం ఆయా ప్రాంతాలను ముఖ్యమంత్రి కార్యాలయం సెక్యూరిటీ వింగ్ పరిశీలన చేసిన అనంతరం ఖరారు చేయడం జరుగుతుంది. పాలిటెక్నిక్ కళాశాలలోని ఆడిటోరియం నందు సుమారు 300 మంది పార్టీ ప్రతినిధులతో నిర్వహించనున్న ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. జడ్పీ స్కూల్ నందు సభా ప్రాంగణంలో సుమారు మూడు వేల మందితో ఏర్పాటు చేయనున్న పబ్లిక్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశమై ప్రసంగించనున్నారు. అదే ప్రాంగణంలో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన స్టాల్స్ ను సందర్శించనున్నారు. స్థల పరిశీలన అనంతరం తణుకు మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ శాఖల అధికారులతో సమావేశమై ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. తణుకు పట్టణంలో పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. బారికేడింగ్ కు ఏర్పాటుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలని, హెలిప్యాడ్ ను సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. విద్యుత్తుకు ఎటువంటి అంతరాయం కలగకుండా అవసరమైన విద్యుత్ లైన్స్ ఏర్పాటు చేయడంతో పాటు, జనరేటర్లను కూడా సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. భోజన ఏర్పాట్లను డీఎస్ఓ, డి.ఎం లు పర్యవేక్షించాలన్నారు. ఎండ తీవ్రత హెచ్చుగా ఉంటున్నందున సభా ప్రాంగణంలో త్రాగునీరు, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, తాడేపల్లిగూడెం, నరసాపురం ఆర్డీవోలు కతీబ్ కౌసర్ భానో, దాసిరాజు, డి.ఎస్.పి డి.విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ టి.రాంకుమార్, తహసిల్దార్ డివివిఎస్ అశోక్ వర్మ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.తులసీరాధ, హెడ్మాస్టర్లు కే.పద్మావతి, పి.వరలక్ష్మి, స్థానిక నాయకులు టి.మారుతీ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.







## డోన్ పోలీసు స్టేషన్ లో 10వ తరగతి ప్రశ్నాపత్రాలు

**పల్లె వెలుగు మార్చి 11** డోన్ పట్టణం మార్చి 17 నుండి 31 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను డోన్ పట్టణ పోలీసు స్టేషన్ నందు భద్రపరచినట్లు చీఫ్ సూపరింటెండెంట్ వెంకట సుబ్బారెడ్డి,సురేష్,మైమున్నీసా, ఉమాదేవి, ఉమ, సురేష్ బాబు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, కస్టోడియన్లు లక్ష్మీకాంతరెడ్డి నారాయణ తెలిపారు. డోన్ పట్టణం లో డోన్ పాత పేట నందు %ూా% సెంటర్ లో 169, %దీ% సెంటర్ లో 100, బాలికల ఉన్నత పాఠశాల యందు %ూా% సెంటర్ లో 240, %దీ% సెంటర్ లో 236, ఒనెరా స్కూల్ నందు %ూా% సెంటర్ లో 156,%దీ% సెంటర్ లో 189మంది, %ూూా% మోడల్ స్కూల్ నందు 270, శాంజో స్కూల్ నందు 240 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని వారు తెలిపారు. ఈ పరీక్షలకు డిపార్ట్మెంట్ అధికారులుగా రాంప్రసాద్, శివుడు, మౌలాలి, విజయలక్ష్మి, రాంమోహన్, రాఘవేంద్రమ్మ, సుబ్బారెడ్డి, సుబాన్ వ్యవహరిస్తారని, పరీక్షలను సజావుగా జరిగేందుకు పోలీసు అధికారులు, వైద్యశాఖ సిబ్బంది సహకారం అందించాలని వారు కోరారు.



## మోత్కూరు మాధవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం..



**పల్లె వెలుగు వెలుగోడు :** మండలం మోత్కూరు మాధవరం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రైతులతో కలిసి పొలాలను పరిశీలించిన అనంతరం గ్రామంలోని ప్రజలతో స్థానిక గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతులు పంటలు వేసుకుని మొదలు పంట నూర్పుడి చేసేంతవరకు ఎప్పటికప్పుడు స్థానిక వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకొని అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందని, సుస్థిర వ్యవసాయం మరియు వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రైతులు రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల పై దృష్టి సారించాలని తద్వారా వేసిన పంటలలో పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడి సాధించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. రబి 2024 పంట నమోదు ముసాయిదు జాబితా ప్రతి రైతు సేవ కేంద్రం నందు సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించడమైనదని రైతులు ఏవైనా తప్పులుంటే సవరణ చేసుకోవాలని ఏవో కోరారు. అలాగే పశుసంపద కలిగిన రైతులు పశుగణన మరియు గాలి కుంట టీకాలు వేయించుకోవాలని వెటర్నరీ డాక్టర్ కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు యాగంటిపల్లి కెవికె టిఏ ధనరాజ్,వ్యవసాయ విస్తరణ సిబ్బంది సుధారాణి అంజిత్ కుమార్ రెడ్డి నాగలింగం పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఆస్పత్రుల ద్వారా రోగులకు మెరుగైన సేవలు అందించాలి



## గర్భవతులను వంద శాతం నమోదు చేసి మాతృ మరణాలు జరగకుండా వైద్య సేవలందించాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు** ...:క్షేత్ర స్థాయిలో ఆస్పత్రుల ద్వారా రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వైద్య అధికారులను ఆదేశించారు.. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో వైద్య, ఆరోగ్య అంశాలపై వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన జిల్లా అధికారులు, జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మెడికల్ ఆఫీసర్ లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో పని చేస్తోందని తెలిపారు..వైద్య సేవలు అందుతున్న తీరుపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకుంటోందని, కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అందిస్తున్న వైద్య సేవలపై ప్రజల నుంచి మంచి ఫీడ్ బ్యాక్ వచ్చిందని, అలాగే జిల్లాలో అన్ని ఆస్పత్రులలో మంచి వైద్య సేవలందించి ప్రజల నుండి మన్ననలు పొందాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. గర్భవతులను వంద శాతం పోర్టల్ లో నమోదు చేసి వారికి సరైన వైద్య సేవలందించి మాతృ మరణాలు జరగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు .. చిప్పగిరి మండలం లో 89 శాతం మాత్రమే గర్భవతులకు రిజిస్టర్ చేశారని, సమస్య ఏంటని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను ప్రశ్నించారు..కొన్ని సచివాలయాల్లో వెనుకబడి ఉన్నామని, వెంటనే చేయిస్తామని మెడికల్ ఆఫీసర్ వివరించారు.. గర్భవతుల నమోదులో వెనుకబడిన మండలాల మెడికల్ ఆఫీసర్ లతో మాట్లాడుతూ గర్భవతులను రిజిస్టర్ చేయడం ప్రభుత్వం యొక్క ప్రాధాన్యత అని, ఈ అంశంపై అలసత్వం వహించకూడదని కలెక్టర్ ఆదేశించారు.. 85 శాతం లోపు పురోగతి చూపిన మండలాల అధికారులకు షోకాజ్ నోటీసు లు జారీ చేయాలని కలెక్టర్ డిఎంహెచ్ ఓ ను ఆదేశించారు.. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన కార్యక్రమాల అమలుకు సంబంధించి ఎక్కడ తప్పులు జరుగుతున్నాయి, ఎక్కడ వెనుకబడి ఉన్నాము అని ప్రతిరోజు ఒక గంట పాటు సమీక్ష చేసుకోవాలని కలెక్టర్ డి ఎం హెచ్ వో ను ఆదేశించారు.నవజాత శిశువులను రిజిస్టర్ నమోదు, వైద్య సేవలు అందించడంలో కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.. శిశువుల నమోదు లో ఇండికేటివ్ టార్గెట్ కాకుండా ప్రసవం అయిన శిశువులు అందరినీ నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. నవజాత శిశువుల ఎక్కువ స్థాయిలో రిజిస్ట్రేషన్ చేయలేకపోవడానికి కారణాలు ఇన్స్టిట్యూషన్ డెలివరీ లు చేయలేకపోవడమా అని కలెక్టర్ వైద్యాధికారులను ప్రశ్నిస్తూ, కారణాలను విశ్లేషించుకుని ఈ అంశంలో పురోగతి సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. %చీజణ% (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) సర్వే కు సంబంధించి కూడా జనాభా అంతటికీ పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. చికిత్స అవసరం అని గుర్తించిన వారికి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. సర్వే లో కోసిగి, తుగ్గలి మండలాలు వెనుకబడి ఉన్నాయని, పురోగతి సాధించాలన్నారు. ఎక్కడైనా ఏఎన్ఎం లు తక్కువగా ఉంటే డెప్యుటేషన్ చేసి రేషనలైజేషన్ చేయాలని కలెక్టర్ డిఎంహెచ్వో ను ఆదేశించారు. ఎమ్ ఎల్ హెచ్ పి లు నీటి నమూనాలను వారానికి ఒకసారి పరీక్షించి, అందులో బ్యాక్టీరియా పాజిటివ్ ఉంటే, డీపీఓ కు పంపించి, క్లోరినేషన్ చేయించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎంహెచ్వో ను ఆదేశించారు..అభా ఐడి కార్డుల జనరేషన్ కు కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..



కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో అందిస్తున్న వైద్య సేవలపై కలెక్టర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ తో ఆరా తీశారు.. అలాగే హాస్పిటల్ డెవలప్మెంట్ పై చర్చించేందుకు హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు..వైద్య సిబ్బంది నియామకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ను ఆదేశించారు.. నియామకాలను పారదర్శకతతో, నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఎంహెచ్వో శాంతి కళ, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు,కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం, అదనపు డిఎంహెచ్ఓ డా.భాస్కర్, డిసిహెచ్ఎస్ మాధవి, జిల్లా మలేరియా అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ గ్రీవెన్స్ కు 61 ఫిర్యాదులు : జిల్లా ఎస్పీ జగదీష్

**అనంతపురం అర్బన్ మార్చి 11 పల్లె వెలుగు** అనంతపురం జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే కు ప్రజల నుంచి 61 జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి వారితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత పోలీసు అధికారులకు బాధితులకు న్యాయం చెయ్యాలని ఆదేశించారు



## కదిరి లక్ష్మీ నరసింహా స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి నారా లోకేష్

**కదిరి( సత్యసాయి జిల్లా ) మార్చి 11 పల్లె వెలుగు**
కదిరి (శ్రీ సత్య సాయి జిల్లా ) శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో విద్య శాఖ మంత్రి నారా లోకేష్ గారు పాల్గొన్నారు. ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం వేద పండితులు ఆయనకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు.

రెవెన్యూ మంత్రి అగని సత్యప్రసాద్ తో పాటు పలుకు టీడీపీ నాయకులు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు ఈనెల 9వ తేదీన ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 15 రోజులు పాటు అంగరంగ వైభవంగా జరగబోతున్నాయి.



# రెండు లక్షల మందితో మే 31న సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 9 వ వార్షికోత్సవం

## -రాయలసీమ పట్ల ఎన్డీఏ ప్రభుత్వ వివక్ష విడనాడాలి

**నంద్యాల ప్రతినిధి. మార్చి 11. పల్లె వెలుగు** ):రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో సమితి కార్యవర్గ సభ్యులు పట్నం రాముడు అధ్యక్షతన కార్యాచరణ సమావేశం రామకృష్ణ డిగ్రీ కళాశాల సమావేశ మందిరం, నంద్యాలలో మంగళవారం నాడు జరిగింది. రాష్ట్ర విభజన జరిగిన అనంతరం పది సంవత్సరాల కాలంలో, రాయలసీమ అన్ని రంగాల్లో మరింత వివక్షకు గురైన సందర్భంలో రాయలసీమ బాటన ఎన్డీఏ ప్రభుత్వం నిలబడుతుందన్న ఆశలను వమ్ము చేసే విధంగా బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.రాయలసీమ సమగ్రాభివృద్ధికి పాలకులపై ఒత్తిడి పెంచే దిశగా కార్యక్రమాలను చేపట్టాలని ముఖ్య అతిథిగా పాల్గొన్న రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. సిద్దేశ్వరం అలుగు తొమ్మిదో వార్షికోత్సవాన్ని మే 31న ఘనంగా నిర్వహించుకుంటూ, కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూల్ లో ఏర్పాటు, సుమారు 1000 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి పనులు చేపడితే రాయలసీమలో సుమారు నాలుగున్నర లక్ష ఎకరాల ఆయకట్టు వచ్చే ఖరీఫ్ సీజన్ కు స్థిరీకరణకు చేసే అవకాశాన్ని చేపట్టాలని, ప్రాంతీయ పరిశోధనా స్థానం నుండి కలెక్టరేట్ కార్యాలయం తక్షణమే తొలగింపు తదితర రాయలసీమ అభివృద్ధికి చేపట్టాల్సిన వివిధ అంశాలపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే దిశగా కార్యాచరణ చేపట్టాల్సిన ఆవశ్యకతను ప్రతినిధులకు ఆయన వివరించారు. రాయలసీమ అభివృద్ధికి సంబంధించిన వివిధ రంగాలలో విద్యా, వైద్య, ఆరోగ్య,వ్యవసాయ, సాగునీటి, ఉద్యోగ రంగాలలో జరుగుతున్న వివక్షపై ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా చేపట్టాల్సిన కార్యాచరణ పై ఒక స్పష్టమైన కార్యాచరణను ప్రతినిధుల ముందు ఆయన ఉంచారు. రాయలసీమ పట్ల పాలకుల నిర్లక్ష్య వైఖరిని తొలగించే దిశగా రెండు లక్షల మంది స్వచ్ఛందంగా సిద్దేశ్వరం అలుగు తొమ్మిదో వార్షికోత్సవంలో పాల్గొనేదిశగా చేపట్టే కార్యాచరణను విజయవంతం చేయాలని బొజ్జా పిలుపునిచ్చారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న మానవ వనరుల శిక్షకులు గజ్జల రవీందర్ రెడ్డి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులను ఉద్యమంలో భాగస్వామ్యంలో అవడానికి మరియు రాయలసీమ కార్యాచరణ విజయవంతం చేయడానికి ఉన్న అనేక అవాంతరాలను తొలగించుకునే దిశగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ప్రతినిధి ఒక ఉద్యమ నాయకుడిగా ఎదగడానికి అయినా వివరించిన తీరు, అవలంబించిన పరస్పర చర్చలు ప్రతినిధులను విశిష్టంగా ఆకర్షించాయి. నంద్యాల జిల్లాలోని సుమారు 18 మండలాల ప్రతినిధులు చాలా ఉత్సాహంగా అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ సానుకూలంగా స్పందిస్తూ రాయలసీమకు జరిగిన అన్యాయాన్ని ప్రతి ఇంటికి చేర్చే కార్యాచరణ కార్యక్రమాన్ని విధిగా చేపడుతామని పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించి మే 31 న నిర్వహించే సిద్దేశ్వరం అలుగు ప్రజాసంకుస్థాపన తొమ్మిదవ వార్షికోత్సవాన్ని విజయవంతం చేస్తామని స్పష్టమైన ప్రకటనలు చేసారు.ఈ కార్యక్రమంలో వివిధ మండల ప్రతినిదులతో పాటుగా, రాయలసీమ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వైన్ రెడ్డి గారు వందన సమర్పణ తో కార్యక్రమం చేపట్టారు.



# బేడ బుడగ జంగం కులాన్ని ఎస్. టీ జాబితాలో చేర్చండి

## -లోక్ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల ప్రతినిధి. మార్చి 11. పల్లె వెలుగు** ):ఆంధ్రప్రదేశ్ లో అత్యంత వెనుకబడ్డ సంచార జాతి బేడ బుడగ జంగం కులమని కేంద్ర ప్రభుత్వం బుడగ జంగం కులాన్ని షెడ్యూల్ జాతుల జాబితాలో చేర్చి వారికీ న్యాయం చేయాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో కోరారు.మంగళవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వున్న అత్యంత వెనుకబడిన కులం బేడ బుడగ జంగం కులం అన్నారు. వారికి విద్య, సంక్షేమ పథకాలు అందించి వారికీ మెరుగైన జీవనం కల్పించేందుకు కేంద్రం ఎస్. టీ జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ కూడా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంకు నివేదించిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుడగ జంగంకు గ్రామాల్లో నిషేధం ఉందని, గ్రామాల్లో ఎవరైనా మరణిస్తే ఆ క్రతువు కోసం గ్రామాల్లో కి వచ్చి వెళ్తుంటారని, సంచార జాతిగా, గ్రామాల్లో బుర్రకథలు చెప్పి జీవనం సాగిస్తున్నారని ఆమె వివరించారు. 1976 లో బుడగ జంగం కులాన్ని షెడ్యూల్ కులంలో చేర్చడము జరిగినదని, రాష్ట్ర విభజన తర్వాత వారిని ఎస్ టీ జాబితా నుంచి తొలగించారని. అయితే 2019 - 2023 లో బుడగ జంగాలను తిరిగి షెడ్యూల్ జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంకు పంపిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గుర్తు చేశారు. అత్యంత వెనుకబడ్డ, సంచార జాతిగా ఉన్న బేడ బుడగ జంగం కులాన్ని ఎస్. టీ జాబితాలో చేర్చి వారికీ విద్య, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించేలా కేంద్రప్రభుత్వం న్యాయం చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో కోరారు.




# పేదలకు అందని ద్రాక్షలా మారిన ప్రభుత్వ వైద్యం




**నంద్యాల బ్యూరో. మార్చి 11. పల్లె వెలుగు** నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు అందని ద్రాక్షలా వైద్యం మారిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు.సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ నాగరాముడు సిపిఐ జిల్లా సమితి సభ్యులు డి శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వెఱ్రి స్వామి పాల్గొన్నారు.అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా అయింది. ప్రభుత్వ హాస్పటల్ కు కొత్త డాక్టర్లు వచ్చినారు కానీ వారు నంద్యాలలో ఉండి వైద్యశాలకు రావడం లేదు వారి వారి ఊర్ల నుండి రోజు వచ్చి పోవడం వలన సమయానికి రోగులకు అందుబాటులో లేరు.అదేవిధంగా కొత్తగా వచ్చిన డాక్టర్లు పేషెంట్లు అడిగిన ప్రశ్నలకు సరిగా సమాధానం చెప్పకుండా వెట కారంతో సమాధానం చెబుతున్నారు.ఉదయం షుగర్ పేషెంట్లు ఫాస్ట్ చెకప్ కు డాక్టర్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు.నంద్యాల జిల్లా అయిన కూడా ఇంతవరకు గుండెకు సంబంధించిన డాక్టర్లు లేరు.ఓపి దగ్గర పేషెంట్లు ఎక్కడి నుండో దూరప్రాంతాల నుండి వచ్చి గంటలకొద్దీ టచ్ ఫోన్లు లేక నిలుచుని ఇబ్బందులు పడుతూ బాధపడుతున్నారు.ఇలా అనేక సమస్యలు ఉన్న. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్య అధికారులు డి ఎం హెచ్ ఓ. డి సి హెచ్ ఓ. వైద్యశాల ప్రిన్సిపల్. సూప రిండెంట్ ఎందరు అధికారులు ఉన్న సమస్యలు తాండవి స్తున్నాయి ఇప్పటికైనా ప్రభుత్వ హాస్పటల్ అధికారులు సమస్యలు పరిష్కరించకపోతే సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఇక్కడి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవడమే కాకుండా ఆందోళనలకు పిలుపు నిస్తామని అన్నారు

# అహుడా చైర్మన్ టిసి వరన్ కు జన్మదిన శుభాకాంక్షలు టీడీపీ శ్రేణులు

**అనంతపూర్ అర్బన్ మార్చ్ 11 పల్లె వెలుగు** జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ , టీసీ వరుణ్ కు టీడీపీ జిల్లా ఉన్నత శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# సార్వకాలిక సార్వజనీన శ్రేయోదాయకం శ్రీమద్రామాయణం






**డోన్. మార్చి 11. పల్లె వెలుగు** యావత్ ప్రపంచంలో సార్వ కాలికమై, సార్వజనీనమై సర్వ జనులకు శ్రేయోమార్గాన్ని చూపించే అత్యుత్తమ గ్రంథం శ్రీమద్రామాయణం, ఆదర్శ పురుషుడు శ్రీ రామచంద్రుడు" అని తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మికోపన్యాసకులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రధానోపాధ్యాయులు డాక్టర్ తొగట సురేశ్ బాబు అన్నారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్, ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో డోన్ మండలం కమలాపురం గ్రామంలోని శ్రీ రామాలయం నందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నేటి నుంచి ఐదు రోజులపాటు కమలాపురం గ్రామంలో శ్రీమద్రామాయణం, మహాభారతం భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు భజన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. మొదటి రోజు ధార్మికోపన్యాసాలలో భాగంగా శ్రీ రామాయణం ప్రాముఖ్యత గురించి, లోకానికి ఆదర్శవంతమైన వ్యక్తిత్వాన్ని ప్రదర్శించిన రామచంద్రమూర్తి వైభవాన్ని గురించి, భార్యాభర్తల అనుబంధం, అన్నదమ్ముల అనుబంధం, పితృవాక్య పరిపాలన, సత్య ధర్మ పరాక్రమశీలత్వం మొదలైన విషయాల గురించి డాక్టర్ సురేశ్ బాబు వివరించారు.ఈకార్యక్రమంలో భజన మండలి అధ్యక్షులు నర్లా శివరామిరెడ్డి, హార్మోనిష్టు బుగ్గన తిమ్మారెడ్డి, తబలిష్టు జయరాజు, భజన మండలి సభ్యులు ఎద్దుల భాస్కర్ రెడ్డి, కె.సి. రామిరెడ్డి, కె.పి. రామిరెడ్డి, ఎద్దుల గోవింద రెడ్డి, కె.శేఖర్, పి.వెంకట రాముడు, వై శ్రీనివాస రెడ్డి, యం. రామసుబ్బారెడ్డి, పి.గోపాల్ రెడ్డి, జి.సుంకన్నతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సుదర్శన హోమం



**బనగానపల్లె మార్చి 11. పల్లె వెలుగు** బనగానపల్లె నగర శివారులో రవలకొండ మీద వెలసిన శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహ స్వామి దేవస్థానం నందు సుదర్శన హోమం ఘనంగా నిర్వహించడం జరిగిందని దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు, మరియు ప్రధాన అర్చకులు అయిన బాలిశెట్టి పావన నరసింహమూర్తి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు, కుంకుమార్చనలు మరియు సుదర్శన హోమం చేయడం జరిగినది.ఈ దేవస్థానము నందు 14వ సుదర్శన హోమం జరిగిందని తెలియజేశారు.

# ప్రొద్దుటూరు పట్టణం విజయనగరం వీధిలో ఉన్న ఫ్లోరెన్స్ ఆసుపత్రిని పరిశీలిస్తున్న కడప నుంచి వచ్చిన వైద్య శాఖ అధికారులు...

**కడప జిల్లా :** అనుమతుల్లేకుండా ఆపరేషన్లు ఎలా చేస్తున్నారంటూ నర్సును నిలదీసిన అధికారులు... జనరల్ మెడిసిన్ కు అనుమతి ఇస్తే , ఏ విధంగా ఆపరేషన్లు అబార్షన్లు చేస్తున్న అంటూ అధికారుల ప్రశ్న.. ఎలా సీజ్ చేస్తారంటూ ఎదురు ప్రశ్నిస్తున్న నర్స్ రాజి

# టీడీపీ జెండా మోసిన నాయకులకు కార్యకర్తలకున్యాయం జరగదా?

## పార్టీ కోసం పనిచేసినటీడీపీ నాయకులను పట్టించు కొని జిల్లా టీడీపీ అధిష్టానం ,భూమా బ్రహ్మనంద రెడ్డి



**దొర్నిపాడు మార్చి 11 పల్లె వెలుగు న్యూస్** కూటమి ప్రభుత్వం లో టీడీపీ జెండా మోసి పార్టీ కోసం పనిచేసిననాయకులకు కార్యకర్తలకు న్యాయం జరగడం లేదని మండల టీడీపీ నాయకుడు, మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు, మండల టీడీపీ కన్వీనర్, భూమా బ్రహ్మ నంద రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సం లు గా టీడీపీ జెండా మోసినామన్నా రు, మండలం లో టీడీపీ కార్యకర్తలను కాపాడు కుంటూ రాజకీయం చేసిన కుటుంబం మాది అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం లో ఎన్ని బేధరింపులు వచ్చిన, ఎన్ని అటు పోట్లు వచ్చిన టీడీపీ పార్టీ కోసం తన భార్య ను జడ్పిటీ సి గా నిలబెట్టి ఎంతో ఆర్థికంగా నష్ట పోయిన సరే టీడీపీ పార్టీ కోసం పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడి పోయాను అన్నారు. అది కూడ టీడీపీ లో ఉంటూ వైసీపీ కి సహకరించిన వారితో నే ఓడిపోయాను అన్నారు. కాని టీడీపీ నాయకులు వైసీపీ ప్రభుత్వం వస్తానే జగన్ భజన చేస్తూ వైసీపీ కండువా కప్పుకున్నారు. అధికారం అనుభవించారు టీడీపీ నాయకులకు కార్యకర్తలకునరకం చూపించారు . టీడీపీ ప్రభుత్వం వచ్చిందని సంతోష పడే లోగే వారు టీడీపీ ని ఆక్రమించారు. నిజమైన నాయకులు కార్యకర్తల భవిషత్ ఏమిటి? టీడీపీ పై అభిమానం పెంచుకోవడం నేరమా? ఒక వేల ఖర్మ కాలి వైసీపీ అధికారం లో కి వచ్చి ఉంటేవీరు టీడీపీ పార్టీ లో ఉంటారా?నిజమైన కార్యకర్తలకు న్యాయం జరుగును అని ప్రశ్నించారు? ఈ విషయం జిల్లా పార్టీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, రాష్ట్ర మంత్రి పైయావుల కేశవ్ కు ఫిర్యాదు చేసిన పట్టించు కోవడం లేదన్నారు,టీడీపీ పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికికార్యకర్తలే మూలం అన్న చంద్రబాబు మాటలకూ ఈ జిల్లాలో విలవలేదా. డబ్బులు ప్రధానమా లేక వ్యక్తిత్వం ప్రధానమా పార్టీ జవాబు చెప్పాలి? నీటి సంఘం ఎన్నికలలో ప్రశ్నించి నిలబడితే,నన్ను నా అనుచరులను ఇబ్బంది పెడతారా? 3దశాబ్దాలు గా టీడీపీ ని మండలం లో కాపాడు కుంటూ వస్తున్నా విషయం మీకు తెలియదా?గత5సం లుగా ఎన్నో ఇబ్బందులు, కేసులు ఎదురుకున్న కార్యకర్తలకు న్యాయం చేయరా? పరిస్థితి ఎప్పుడు ఒకే లాగా ఉండదు. అది వై యస్ జగన్ తొనే రుజువు అయింది. ఇప్పటికైనా టీడీపీ కార్యకర్తలమనోభావాలను గౌరవించాలి. పార్టీ కొరకు ఆస్తులు,ఆరోగ్యం పోగొట్టుకున్న కుటుంబమాది ఆని అన్నారు. ఇప్పటికైనా అధిష్టానం పెద్దలు గ్రహించాలని ఆయన కోరారు రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# హొళగుంద పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ...

## కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .

## అసాంఘిక కార్యకలపాల పై ప్రత్యేక దృష్టి సారించాలి.



**హొళగుంద పల్లె వెలుగు** ...హొళగుంద పోలీసు స్టేషన్ ను కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు, పోలీసు సిబ్బందికి సూచించారు. సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తగిన సూచనలు, సలహాలు చేశారు.పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నేను సైబర్ స్మార్ట్ అనే అవగాహన కార్యక్రమంతో ప్రజలకు , విద్యార్థులకు అవగాహన కల్పించి సైబర్ నేరాల బారిన పడకుండా చేయాలని ఆదేశించారు.వివిధ కేసులలో పట్టు బడిన వాహనాలను డిస్పోజబుల్ చేయాలన్నారు. యు ఐ కేసులు తగ్గించాలన్నారు. రాత్రి గస్తీ బాగా పెంచాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. పోలీసు స్టేషన్ ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సిఐవెంకటచలపతి ,హొళగుంద ఎస్సై బాల నరసింహులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# కంపసముద్రం గ్రామంలో జొన్నలో క్షేత్ర దినోత్సవం

**మర్రిపాడు మార్చి 1 1 పల్లె వెలుగు :** మర్రిపాడు మండలం కంపసముద్రం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు ఆధ్వర్యంలో జొన్న పంటలో క్షేత్ర దినోత్సవం నిర్వహించటం జరిగింది. ఈ సంవత్సరం కంపసముద్రం గ్రామంలో వంద ఎకరాలు నంద్యాల తెల్ల జొన్న - 5 ( ఎన్ టీ జె -5) రకం కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు వారి సహకారంతో రైతులు వేయటం జరిగింది. రైతులు ఈ యొక్క రకం యడల సంతృప్తి చెంది దిగుబడి బాగుందని హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో జొన్న వేసుకునే రైతులు ఈ రకాన్ని వేసుకొని మంచి లాభాలు పొందాలని కృషి విజ్ఞాన కేంద్రం, సమన్వయకర్త డా. జి. లలిత శివ జ్యోతి తెలిపారు. మినుము, పెసర మరియు శనగ పంటలకు ప్రత్యమ్నయంగా జొన్న పంట తక్కువ ఖర్చుతో మంచి లాభాలు చేకూరుస్తుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. కె. కిరణ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. జొన్నలో ముఖ్యంగా నంద్యాల తెల్ల జొన్న-5 మంచి అనువైన రకం అని. ఎకరాకు సుమారు 18-20 క్వింటాళ్ళ దిగుబడినిస్తుందిని. దాదాపు 95-100 రోజులకు కోతకు వస్తుందని. బెట్టను తట్టుకుంటుందని. గింజ మరియు చొప్ప నాణ్యంగా ఉంటుందని. హైబ్రిడ్ రకం కాదు కనుక ఇదే విత్తనం నిల్వ చేసుకొని మరల వచ్చు సీజన్లలో విత్తుకోవచ్చని మర్రిపాడు మండల వ్యవసాయధికారి సి. రామ మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డా. ఎస్. లోకేష్ బాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు బి. శ్రావణి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ఈనెల 23న నిర్వహించే ఉల్లాస్ పరీక్షలకు ఏర్పాట్లు..

**జిల్లాలో 7,321 మంది అభ్యాసకులు పరీక్షలు వ్రాసేందుకు 732 పరీక్షా కేంద్రాలు..**

**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

**ఏలూరు, చీఫ్ బ్యూరో మార్చి, 11: పల్లె వెలుగు** జిల్లాలో ఉల్లాస్ కార్యక్రమం కింద నమోదైన నిరక్షరాస్యులైన వయోజనులకు ఈనెల 23వ తేదీన నిర్వహించే పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఉల్లాస్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై వయోజన విద్యా, విద్యాశాఖ, తదితర అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉల్లాస్ కార్యక్రమం కింద అక్షరాస్యత శిక్షణ పూర్తిచేసిన 7,321 మంది ఈ పరీక్షలు వ్రాయనున్నారని అందుకోసం 732 పాఠశాలలు గుర్తించి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ వారు ఈనెల 23వ తేదీ ఆదివారం అంగన్వాడీ సెంటర్ లో గానీ, స్థానిక పాఠశాలల్లో గానీ ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని ఈ మధ్యలో ఏ 3 గంటలైన అభ్యర్థులు పరీక్షలు వ్రాయవచ్చున్నారు. మండల పరిధిలో మండల విద్యా శాఖాధికారి %-% 2, సెర్ఫ్ ఎపిఎం, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఈ పరీక్షలను సమర్థవంతముగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఐసిడిఎస్ పిడి పి. శారద, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, వయోజన విద్యా శాఖ డిడి ప్రభాకరరావు, ఉల్లాస్ నోడల్ అధికారి, ఆర్. విజయ కుమార్ పాల్గొన్నారు.





# చౌడేశ్వరి దేవత దేవస్థానం హుండీ లెక్కింపు



**బనగానపల్లె మార్చి11 పల్లె వెలుగు** బనగానపల్లె మండల పరిధిలోని నందవరం శ్రీ చౌడేశ్వరి దేవత దేవస్థానం నందు మంగళవారం ఉదయం అసిస్టెంట్ కమిషనర్ మరియు దేవాలయ ఈవో కామేశ్వరమ్మ దేవాదాయ శాఖ తనిఖీ అధికారి హరిచంద్ర రెడ్డి, ఆళ్లగడ్డ సేవా సమితి వారి సమక్షంలో హుండీ లెక్కింపు జరిగినది. ఈ లెక్కింపు17-11-2024 నుండి 10-03-2025వరకు చేశారు. అనంతరం వచ్చిన మొత్తం నగదు 25,93,789 రూపాయలు, బంగారు వస్తువులు 37గ్రాముల 250 మిల్లి గ్రాములు, వెండి వస్తువులు 1కెజి 500 గ్రాములు భక్తులు అమ్మవారికి సమర్పించినట్లు ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి తెలిపారు .

# మార్చి 9 నుండి 15 తేది వరకు ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు




**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ పి.శాంతికళ**

**కర్నూలు పల్లె వెలుగు** ... జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి ఛాంబర్ నందు ప్రపంచ గ్లకోమా వారోత్సవాలలో ( మార్చి 9 నుండి 15 వరకు ) భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ పి.శాంతికళ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి మాట్లాడుతూ కంటి అద్దాలను తరచూ మార్చాల్సి రావడం , మసక వెలుతురులో వస్తువులను గుర్తించలేక పోవడం , లైట్ల చుట్టూ రంగుల వలయాలు కనిపించడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే ప్రాథమిక దశలోనే చికిత్స చేసుకుంటే కంటి చూపును కాపాడుకోవచ్చునని, ఆలస్యం చేసిన యెడల పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం ఉన్నదని వారు తెలిపారు. మార్చి 9 నుండి 15 తేది వరకు పారామెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్లు , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తల ద్వారా ప్రజలకు గ్లకోమా గురించి అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో %ణూమీ% డాక్టర్ ఉమా, జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సంధ్యా రెడ్డి , %ూూ =దీూఖ% డాక్టర్ శైలేష్ కుమార్ , నోడల్ ఆఫీసర్ సికిల్ సెల్ అనీమియా డాక్టర్ రామశిరీషా, డెమో శ్రీనివాసులు శెట్టి,%ూూ% హేమసుందరం , డిప్యూటీ డెమో చంద్రసేకర రెడ్డి , %ణూనచీూ% అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# జొన్నపంటకు మద్దతు ధర కల్పించాలి

## -వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు వినతి



**అమరావతి. మార్చి 11. పల్లె వెలుగు** నంద్యాల జిల్లాలో జొన్న పంటకు గిట్టుబాటు ధర లేక రైతుల నష్టపోతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కే. అచ్చెన్నాయుడు దృష్టికి నంద్యాల జిల్లా ప్రజా ప్రతినిధులు తీసుకువెళ్లారు.మంగళవారం అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడుని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య లు కలిశారు. నంద్యాల జిల్లాలో జొన్న పంట సాగు విస్తీర్ణం విస్తారంగా ఉందని పేర్కొన్నారు. క్వింటా జొన్నలకు రూ. 2400 మాత్రమే చెల్లిస్తున్నారని, రూ.3400 కు మద్దతు ధర పెంచి రైతులను ఆదుకోవాలని వ్యవసాయ మంత్రిని మంత్రులు ఫరూక్,బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యేలు కోరారు. జొన్న రైతులకు సంబంధించిన సమస్యను పరిష్కరిస్తామని, మంత్రులు, ఎమ్మెల్యేల ప్రతిపాదనపై మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చి సానుకూలంగా స్పందించారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన-అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు







**స్త్రీ లేకపోతే సృష్టే లేదు: శ్రీశైలం భువనేశ్వరి పీఠాధిపతి**

**- బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

**- హాజరైన రాష్ట్ర, జిల్లా మహిళా నాయకురాలు, నాయకులు**

**- ప్రముఖ మహిళలకు సన్మానాలు**

**- ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు**

**పాములపాడు మార్చి 11 పల్లె వెలుగు -**: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన పాములపాడు లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీశైల భువనేశ్వరి పీఠాధిపతి మాట్లాడుతూసృష్టికి మూలమైన స్త్రీని పురుషుడే బలవంతుడని... స్త్రీ బలహీనురాలని భావించే రోజులు పోయాయి. పురుషులతో సమానంగా మహిళలు కూడా ముందడుగు వేస్తున్నారు. విజయాలు సాధిస్తున్నారు. ఉన్నత శిఖరాలకు చేరుతున్నారు. ప్రస్తుతం అంతరిక్షంలో ఉన్న సునీత విలియమ్స్. మగవారితో సమానంగా ఆమె కూడా అంతరిక్షం అంచులను చూస్తోంది. స్త్రీ అడుగుపెట్టని రంగమే నేడు లేదు. అలాగే బిజెపి పార్టీలో కూడా మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ మహిళలకు సన్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కౌన్సిలింగ్ సభ్యులు దామోదర్ రెడ్డి, రాష్ట్ర జిల్లా మహిళా మోర్చా నాయకురాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు గీతా మాధురి, వీరమ్మ, అనిత జ్యోతి, రాష్ట్ర కౌన్సిలింగ్ సభ్యులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీలో మహిళలకు విద్య వైద్య సాంకేతిక రంగాల్లో ప్రాధాన్యత ఇస్తూ ఉపాధి కల్పిస్తుందని తెలిపారు.

అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించడం జరిగింది. దేశంలో జీరో అకౌంట్ తో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయించిన ఏకైక వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు. మహిళలు పురుషులతో సమానమని ఉపాధి హామీ పథకంలో 8760 మందిలో 4600 మంది మహిళలు ఉన్నారని వారికి ఉపాధి కల్పించి వేతనాలు చెల్లిస్తున్నామని ఏపీవో విమలమ్మ తెలిపారు. ఇంటికి ఆదర్శవంతురాలు మహిళ అంటూ డాక్టర్ సావిత్రి, డాక్టర్ గులాబ్ షా తెలిపారు. కంటికి ఉచితంగా ఆపరేషన్ చేస్తున్నామని, అలాగే నేత్రదానం చేయాలని డాక్టర్ షేక్షావలి తెలిపారు. నరాలు, కండరాలు ఇతర సంబంధించి సమస్యలపై ఉచితంగా చికిత్స చేస్తున్నట్లు డా. ఆల్తాఫ్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గోపాలకృష్ణయ్య, నాగ లింగమయ్య, రామచంద్రారెడ్డి, ఆవులయ్య, రామకృష్ణుడు సుధీర్, మహిళా సర్పంచి మేకల భాగ్యమ్మ, సత్యమయ్య జయమ్మ, లలిత సహస్రనామ సంఘం నాగమణి, శివలక్ష్మి, ఎం సలాం, అన్నమ్మ, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు నిషేధం :

## ఈఓ అశ్విని కుమార్



**శిరివెళ్ల మార్చి11 పల్లె వెలుగు** మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీలో హోటల్లు దుకాణం దారులు పాల ప్యాకెట్ విక్రయ కేంద్రాలు నిత్యవసర సరుకుల దుకాణం దారులు తదితర వ్యాపార కేంద్రాల వారు ప్లాస్టిక్ కవర్లు విక్రయించరాదని మంగళవారం శిరివెళ్ల మేజర్ పంచాయితీ ఈఓ అశ్విని కుమార్ నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వం కొన్ని ప్లాస్టిక్ కవర్ల విక్రయాలను నిషేధించినదని అందుకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు జరిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని నోటీసు ద్వారా ఇ ఓ హెచ్చరించారు . ప్లాస్టిక్ కవర్ల కారణంగా పర్యా%%వరణ పరిరక్షణకు పెను ప్రమాదం సంభవిస్తుందని ఈ కవర్లను ఆవులు గేదెలు ఇతర మూగజీవాలు తినడం వల్ల కొన్ని ప్రాంతాల్లో మరణిస్తున్నట్లు సూచించారు. ప్రస్తుతం మార్కెట్లో విచ్చల విడిగా దొరుకుతున్న ప్లాస్టిక్ కవర్లు భూమి లో కొన్ని వేల సంవత్సరాల కరిగిపోకుండా ఉంటాయని 49 మైక్రాన్ ల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లను విక్రయించే వారికి 250 నుండి 500 వరకు అదే దుకాణదారులకు అయితే 2500 నుండి 5వేల రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పక్కనపెట్టి ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు జరిగితే పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు ప్లాస్టిక్ నిషేధిత కార్యక్రమం పై బ్యానర్లు పోస్టర్ల ద్వారా మరియు వ్యాపార కేంద్రాల నిర్వహకులతో సమావేశాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తామన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషిచేసి మానవ మనుగడకు దోహదపడాలని ఇఓ అశ్విని కుమార్ పేర్కొన్నారు.

# నిరుద్యోగ సదస్సు ను జయప్రదం చేయండి. డివైఎఫ్ఐ

**జమ్మలమడుగు పల్లె వెలుగు పత్రిక మార్చి : 11** ఈనెల 14 న కడప లోని యూటీఎఫ్ భవన్ నందు నిరుద్యోగ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సు కి జిల్లా లోని నిరుద్యోగ యువత పాల్గొని జయప్రదం చేయాలని %ణ్ఖీ×% జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ పిలుపునిచ్చారు.మంగళవారం నాడు జమ్మలమడుగు లో స్థానిక ఎన్జీవో కార్యాలయం నందు సదస్సు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఎన్నికలలో అనేక హామీలు ఇచ్చారని కానీ అవి అమలుకు నోచుకోలేదు అన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే దేశంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పన చేస్తానని హామీ ఇచ్చి ఆ హామీ నేటికీ అమలు కాలేదు అన్నారు. మేకిన్ ఇండియా,మేడిన్ ఇండియా పేరుతో ప్రచారం తప్ప ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లు కంపెనీలు అయిన అదానీ,అంబానీలకు తాకట్టు పెడుతూ ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నారు అన్నారు.అలాగే విభజన హామీ అయిన కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కు కూడా కేంద్రం నిర్లక్ష్యం వహిస్తూ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కు ముందుకు అడుగులు వేయడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికలలో హామీలు ఇచ్చి కడప ఉక్కును విస్మరించిందని అన్నారు.అందుకు నిదర్శనమే కేంద్ర,రాష్ట్ర బడ్జెట్ లలో కడప ఉక్కు కు నిధులు కేటాయించలేదు అన్నారు.అలాగే నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తానని హామీ ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వం వాటి అమలుకు శ్రీకారం చుట్టలేదు అన్నారు.రాష్ట్రంలో డిఎస్సీ పై ప్రభుత్వం మొదటి సంతకం చేసింది గాని ఇంతవరకు పరీక్షకు తేదీలు ప్రకటించలేదన్నారు. కానిస్టేబుల్ మెయిన్స్ కూడా నిర్వహించడంలో తాత్సారం చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలో ఖాళీగా వున్న 2 లక్షల 30 వేల పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని అది అమలు కా అన్నారు.వీటి సమస్యల పై నిరుద్యోగుల ఈనెల 14న కడపలో యుటిఎఫ్ భవన్ నందు సదస్సు నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ ,పట్టణ ఉపాధ్యక్షులు సుబహాన్, సభ్యులు శశి కుమార్ ,కాశి తదితరులు పాల్గొన్నారు.




# న్యాయం గెలిచింది : శేషం సుదర్శన్



**నెల్లూరు మార్చి 11 పల్లె వెలుగు :** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్లగొండ ఎస్సీ,ఎస్టీ స్పెషల్ కోర్టు సంచలనం తీర్పుపై జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు శేషం.సుదర్శన్ హర్షం వ్యక్తం చేస్తున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా శేషం.సుదర్శన్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణానికి చెందిన మారుతీ రావు అగ్రకులానికి చెందిన తన కుమార్తె అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే నెపంతో 2018 సెప్టెంబర్ 14న సుఫారీ గ్యాంగ్ తో ప్రణయ్ ను అతి దారుణంగా హత్య చేయించిన విషయమై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేసి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్థానిక పోలీస్ యంత్రాంగం విచారణ చేపట్టి 8 మంది నిందితులుగా పేర్కొంటూ 2019లో చార్జిషీట్ దాఖలు చేసిన తీరు పట్ల పోలీసులు కృషి ఎంతో ఉందని తెలిపారు.సుమారు ఐదేళ్లు పైగా కోర్టులో విచారణ సాగగా ఇటీవల వాదనలో ముగించిన వెంటనే నల్గొండ ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు తుది తీర్పును వెలువరించిందని తెలిపారు. ఈ కేసులో ఎ2 గా ఉన్న నిందితుడు సుభాష్ కుమార్ శర్మకు ఉరిశిక్ష విధించి మిగిలిన నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ సంచలన తీర్పును వెల్లడించిన ఎస్సీ,ఎస్టీ స్పెషల్ కోర్టు న్యాయస్థానాన్ని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసిన శేషం.సుదర్శన్. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి పోలీసు వారి నుంచి 41ఎ నోటీస్ తీసుకున్నంత మాత్రాన గౌరవ న్యాయస్థానం నుంచి ఎంతటి వారైనా తప్పించుకోలేరని ఆయన పేర్కొన్నారు.

# స్థానిక సమస్యలపై ప్రజా చైతన్య యాత్ర- సిపిఎం.

**బేతంచెర్ల మార్చి 11 పల్లె వెలుగు** సిపిఎం పార్టీ బేతంచెర్ల పట్టణ కమిటి ఆధ్వర్యంలో పట్టణంలో కోటపేటలోని 11,13 వార్డులలో సిపిఎం పార్టీ శాఖల ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వైబి.వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు వై. ఎల్లయ్య, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు బి..రామాంజనేయులు,జె.శ్రీనివాసులు,యు.హరిప్రసాద్, ఎల్ రామాంజనేయులు, కె.రాజబాబు వెంకటరమణ,బక్కన్న , టింగు, యువరాజు, రవి, చిన్న నరసింహాలు కలిసి ఇంటింటికి వెళ్లి, స్థానిక సమస్యలు డ్రైనేజీ,రోడ్లు, ఉపాధి,మౌలిక వసతులు మొదలగు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి ప్రజలను చైతన్యయాత్ర నిర్వహించారు.చేయడానికిఈ యాత్రలు ఈ నెల 11 నుండి 18 వతేది వరకుపట్టణం లోని ప్రజల సమస్యలు తెలుసుకొని ఈనెల 22 నుంచి 28 వరకు అధికారులకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. పట్టణంలోని కోటపేటలో రోడ్లు,డ్రైనేజీ,ఇండ్ల స్థలాలు,పక్కా బిల్డింగులు ఉపాధి, పెండింగ్ బిల్లులు తదితర సమస్యలను ప్రజలు సిపిఎం పార్టీ బృందానికి తెలియజేశారు. పై సమస్యలన్నిటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రజల ద్వారాసిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాలు సమర్పిస్తామని, ప్రజల యొక్క సమస్యలు పరిష్కరించకపోతే, ప్రజలను చైతన్యవంతం చేసి, ప్రజా పోరాటాలు ఆందోళలు నిర్వహిస్తామని తెలిపారు.



# పంటనమోదులో తప్పులుంటే సరిచేసుకోండి

**-మండల వ్యవసాయ అధికారి కే మహేష్**

**కొత్తపల్లి: పల్లె వెలుగు** రబీ సీజన్లో రైతులు సాగుచేసుకొన్న పంటలను పంటనమోదు కార్యక్రమం ద్వారా ఈ క్రాప్ నమోదు చేసుకొన్న పంటల వివరాల్లో తప్పులు ఉంటే సరిచేసుకోవాలని ఏఓ మహేష్ సూచించారు. మంగళవారం కొత్తపల్లి పొలిమేరలోని మినుము పంటలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మినుములో వచ్చే తెగుల్లను, నివారణ చర్యలను రైతులకు వివరించారు. రబీలో ఈ పంట ముసాయిదా జాబితాను అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శించడమైనదని రైతులు రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఏమైన త ప్పులు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. ఒక వేల తప్పులు ఉంటే గ్రీవెన్స్ ఆర్జీ రూపంలో ఈనెల 20 వ తేదిలోపు రైతు సేవా కేంద్రాలలో ఇవ్వాలని సూచించారు. మార్పులు చేర్పుల తర్వాత ఈనెల 22 వతేది తదుపరి జాబితాను ప్రదర్శిస్తామని, దీని తర్వాత ఎటువంటి మార్పులు ఉండబోవన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాగశ్రీ, రైతు సోదరులు పాల్గొన్నారు.



# ఆకస్మిక తనిఖీ చేసిన ఫ్యాక్షన్ పికె ట్ లనుఎ.ఎస్.పీ మంద జావలి



**పల్లె వెలుగు గడివేముల** గడివేముల మండలం పెసరవాయి గ్రామంలో మరియు బండిఆత్మకూరు మండలం భోజనం గ్రామాలలో గల ఫ్యాక్షన్ పికెట్ లు ఆకస్మిక తనిఖీ నంద్యాల సబ్ డివిజన్ ఎ.ఎస్. పి. మంద. జావళి ఆల్ఫోన్స్ఐ.పి.ఎస్ నంద్యాల సబ్ డివిజన్ ఎ.ఎస్.పి. మంద. జావళి ఆల్ఫోన్స్ ఐ.పి.ఎస్ నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో గల బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోనిభోజనం గ్రామం లో గల ఫ్యాక్షన్ పికెట్ ను మరియు గడివేముల పోలీస్ స్టేషన్ పరిధిలోని పెసరవాయి గ్రామం నందు గల పోలీస్ ఫ్యాక్షన్ పికెట్ ను నేడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని పరిస్థితులపై సిబ్బందిని అడిగి తెలుసుకుని నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గ్రామంలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలోకి వచ్చిన వారిపై నిఘా ఉంచాలని ,గ్రామంలో అల్లర్లు గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు తనకు సమాచారం అందించాలని, గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ గ్రామ పరిస్థితులను అంచనా వేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు మ్.శ్రీనివాసులు. ఎస్.రామలింగారెడ్డి. మహిళా పోలీస్జి.అమల మరియు భోజనం మహిళా పోలీస్ దస్తగిరిమ్మ పాల్గొనడం జరిగింది

# పేదల గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం

**-ఎస్సీ, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, పివిటీజీలకు లక్ష రూపాయలు అదనపు ఆర్థిక లబ్ధి**

**-జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. మార్చి 11.పల్లె వెలుగు** జిల్లాలో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఈఈ హరిహర గోపాల్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఎస్సీ,బీసీ, ఎస్టీ, పివిటిజి లకు గృహాలు మంజూరై ఇంకను వివిధ దశల్లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందించేందుకు అనుమతిస్తూ జిఓఆర్ టి నంబర్ 9 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇళ్లు' నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా అసంపూర్తి నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఇళ్లు మంజూరై ఇంకనూ వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న ప్రస్తుత యూనిట్ విలువ 1.80 లక్షల రూపాయలకు అదనంగా ఎస్సీలకు 50 వేలు, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, పివిటీజీలకు లక్ష రూపాయలు చొప్పున అదనపు సాయం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీంతోపాటు స్వయం సహాయక సంఘాల సభ్యులకు 35 వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు రుణం పొందవచ్చన్నారు. ప్రజా ప్రతినిధులకు కూడా ఈ అంశాన్ని తెలియజేసి విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ ఎంపీడీవోలను, హౌసింగ్ ఏఈలను ఆదేశించారు.జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి గృహాలు నిర్మించుకునే 21,910 మంది లబ్ధిదారులకు 114.24 కోట్ల రూపాయల అదనపు సాయం అందుతుందన్నారు. ఈ అవకాశాన్ని గృహ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేందుకు విస్తృత ప్రచారం నిర్వహించి ప్రోత్సహించాలని హౌసింగ్ ఏఈలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మే నెలాఖరు నాటికి 7,069 గృహాలు పూర్తిచేయాలని కేటాయించిన లక్ష్యాన్ని రోజువారి లక్ష్యంగా నిర్దేశించుకుని పూర్తి చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న 17,347 పొజిషన్ సర్టిఫికెట్ల జారీకి సంబంధించి సంబంధిత తహసిల్దార్లతో మాట్లాడి క్లియర్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పీఎం జన్మన్ కింద ఆత్మకూరు, ఆళ్లగడ్డ, నందికొట్కూరు, పాణ్యంలోని చెంచుగూడేలలో 527 గృహాలు నిర్మించాల్సి ఉందని అందుకు యూనిట్ విలువ 2.29 లక్షల రూపాయలకు అదనంగా మరో లక్ష రూపాయలు అదనపు సాయం అందుతుందని కలెక్టర్ తెలిపారు. పూర్తి చేసిన నిర్మాణాలకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు జనరేట్ చేస్తే చెల్లింపులు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు.



# గ్రౌండ్ ట్రూథింగ్ మరియు వేక్టోరై జషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి





**-జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్**

**నంద్యాల ప్రతినిధి. మార్చి 11..పల్లె వెలుగు ):**ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే పనులు జరిగేలా రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ ఆదేశించారు. మంగళవారంసంజామల మండలం, హొత్రమాన్ దిన్నె గ్రామం లో రీసర్వే పనులు పరిశీలించి సూచనలు ఇవ్వడం జరిగింది. జరుగుతున్న రీ సర్వే పనులను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ మండలాల్లో జరుగుతున్న రీ సర్వే పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పరిశీలిస్తూ విస్తీర్ణ కొలతలు అడిగి తెలుసుకుంటూ మార్పులు లేకుండా రికార్డుల్లో వున్న మేరకు సర్వే పనులు చేపట్టాలన్నారు. గ్రామ సరిహద్దు స్థిరీకరణ, స్టోన్ ప్లాంటేషన్ తదితర పనులు కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామంలో గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియ పూర్తి అయినందున తదుపరి వెక్టోరైజషన్ ప్రక్రియ జరుగుతున్న తీరు నిసితంగా పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమం లో మండల తాసీల్దార్,%×రూ%, గ్రామ రైతులు , సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన నంద్యాల జిల్లా ప్రజాప్రతినిధులు

**నంద్యాల జిల్లాలో వరి, జొన్న పంటలకు మద్దతు ధర కల్పించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసిన మంత్రులు ఎన్ ఎండీ ఫరూఖ్, బీసీ జనార్థన్ రెడ్డి**

**నంద్యాల జిల్లాలో ప్రస్తుతం క్వింటా జొన్నలు ధర రూ. 2400**

**వరి మద్దతు ధరను రూ. 3400 కు పెంచి రైతులను ఆదుకోవాలని కోరిన ప్రజాప్రతినిధులు**

**నంద్యాల జిల్లాలో ప్రస్తుతం క్వింటా వరి ధర రూ. 1800**

**మద్దతు ధరను రూ. 1800 కు పెంచి రైతులను ఆదుకోవాలని కోరిన ప్రజాప్రతినిధులు**

**వరి, జొన్నరైతులకు గిట్టుబాటు ధర కల్పించడంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి**

**అమరావతి చీఫ్ బ్యూరో మార్చి 11.పల్లె వెలుగు**

వరి, జొన్నపంటలకు సరైన గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్న క్రమంలో.. మద్దతు ధర ప్రకటించి అన్నదాతలను ఆదుకోవాలని కోరుతూ నంద్యాల జిల్లా ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు విన్నవించారు. మంగళవారం అసెంబ్లీలో ముఖ్యమంత్రిని, మంత్రులు ఎన్ ఎండీ ఫరూఖ్, బీసీ జనార్థన్ రెడ్డి.. నంద్యాల జిల్లా ఎమ్మెల్యేలు గౌరు చరితా రెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, గిత్త జయసూర్య కలిసి నంద్యాల జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి వివరించారు..

ప్రస్తుతం నంద్యాల జిల్లాలో వరి, జొన్న పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ముఖ్యమంత్రి దృష్టికి జిల్లా నాయకులు తీసుకురావడం జరిగింది.. ప్రస్తుతం జిల్లాలో క్వింటా జొన్నలకు రూ. 2400 మాత్రమే గిట్టుబాటు ధర చెల్లిస్తున్నారని, కాబట్టి మద్దతు ధరను రూ. 3400 కు పెంచి జొన్న రైతులను ఆదుకోవాలన్నారు.. అలాగే ప్రస్తుతం జిల్లాలో క్వింటా వరి పంటకు రూ. 1200 మాత్రమే గిట్టుబాటు ధర చెల్లిస్తున్నారని, గిట్టుబాటు ధరను రూ. 1800 కు పెంచి వరి పండించే రైతులను సైతం ఆదుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు... ఈ సందర్భంగా వరి, జొన్న పంటల గిట్టుబాటు ధర పెంపుపై నంద్యాల జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేయడం జరిగింది.. నంద్యాల జిల్లాలో వరి, జొన్న పంటకు మద్దతు ధర పెంపుపై మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి సైతం సానుకూలంగా స్పందించడం జరిగింది..



## ఎమ్మెల్సీ స్థానాలు కేటాయింపు పట్ల హర్షం. బీసీ సంక్షేమ సంఘం



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు పత్రిక మార్చి :11** జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అదనపు సెక్రటరీ జనరల్ వెంకట కృష్ణయ్య యాదవ్. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలోని మూడు శాసనమండలి స్థానాలకు సంబంధించి రెండు స్థానాలను బీసీ సామాజిక వర్గాలకు కేటాయించడం పట్ల బీసీ సామాజిక వర్గాలు హర్షించదగ్గ విషయమని తెలుగుదేశం పార్టీకి ఆవిర్భావము నుండి బీసీలు వెన్ను దన్నుగా ఉంటున్న విషయం తెలిసిందేనని తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని చెప్పడమే కాకుండా ప్రాధాన్యతను ఆచరణలో చూపించడం సంతోషించదగ్గ పరిణామం అని ఇదే క్రమంలో భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో, ప్రస్తుత నామినేటెడ్ పదవులలో బీసీలకు 34 శాతం ప్రాధాన్యతను కల్పించాలని బీసీల అభివృద్ధిని కాంక్షించే తెలుగుదేశం పార్టీని బీసీలు ఎన్నటికీ విస్మరించరని. బీసీ సామాజిక వర్గాలకు చెందిన బీద రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడు గార్లకు అదేవిధంగా ఎస్సీ మహిళా నాయకురాలు కావలి గ్రీష్మ కు శాసనమండలి సభ్యులుగా ప్రాధాన్యత కల్పించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేయడ మైనది.

## ఆక్రమంగ మధ్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**-28 మందిపై బైండోవర్ కేసులు నమోదు**

**- ఎస్ఐ ఎం కేశవ**



**కొత్తపల్లి : (పల్లె వెలుగు** గ్రామాల్లో అక్రమంగ మధ్యం అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ ఎం.కేశవ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లో గతంలో మధ్యం అమ్ముతున్న 28 మందికి స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చి బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో అక్రమంగా మధ్యం, నాటుసారా అమ్మడం చట్టరిత్య నేరమన్నారు. అటువంటివారిని" చట్టరిత్య కఠినంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా మండలంలోని దుద్యాల, నందికుంట, గువ్వలకుంట్ల, కొత్తమాడుగుల, ఎదురుపాడు, జడ్డువారిపల్లె, కొక్కెరంచ, శివపురం, ముసలిమడుగు, ఎర్రమఠం, కపిలేశ్వరం, సింగరాజుపల్లె గ్రామాలలో గతంలో మధ్యకేసులు ఉన్న వారిని మరల మధ్యం, సారాయి అమ్మకుండా ఉండేందుకు ముంద జాగ్రత్త చర్యల నిమిత్తం 28 మందిని . బైండోవర్ చేసి తహసీల్దార్ ఉమారాణి ముందు హాజరు పరచామన్నారు. వారికి అమే ఎవ్వరుకూడా మరళ ఇటువంటి చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు వమోదు చేయిస్తామని హెచ్చరించారు.

## ఖాళీ బోటు బోల్తా



**కొత్తపల్లి: (పల్లె వెలుగు** కృష్ణానదిలో నిలిచిఉన్న ఖాళీ బోటు బోల్తా పడిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే ఆత్మకూరు ఫారెస్టు డివిజన్ సంబంధించి రివర్ పెట్రోలింగ్ కోసం ప్రభుత్వం అటవీ శాఖకు ఒక బోటు మంజూరు చేసింది. దానిని ఫారెస్టు అధికారులు కృష్ణానదిలో సంగమేశ్వరం నుంచి శ్రీశైలం తరలించేందుకు సంగమేశ్వరం వద్ద ఉంచారు. సోమవారం రాత్రి ఈదురు గాలులు ఎక్కువగా రావడంతో బోటు నీటిలో తిరిగి బోల్తాపడింది. మంగళవారం విషయం తెలుసుకున్న ఫారెస్టు రేంజ్ అధికారి పట్టాభి తన సిబ్బందితో కలసి సంఘటన స్థలానికి చేరుకొని బోటును మరళ యాధా స్థానంలో ఉంచారు.

## పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి,

**విద్యార్థులు ఇష్టపడి చదవాలి,**



**ఆత్మకూరు మార్చి 11 (పల్లె వెలుగు** విద్యార్థులు ఇష్టపడి,ఒత్తిడికి గురి కాకుండా ప్రణాళిక బద్దంగా చదివి ఎటువంటి భయాందోళనలు గురి కాకుండా పది పరీక్షలు రాయాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్ నాయక్ అన్నారు.మంగళవారం నాడు ఆత్మకూరు పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ యందు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోవు విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన కల్పించి పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కృషి పట్టుదలతో ఎటువంటి భయాందోళన చెందకుండా చదివి పరీక్షలు బాగా రాసి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాంబాలాజీ నాయక్, మురళీ నాయక్,రమేష్ నాయక్,పుల్లన్న, నాగరాజు నాయక్,ఈశ్వర్ నాయక్, కృష్ణయ్య,హనుమంతు నాయక్,

## ఆ స్టోరీ ఏంటో నాకు కూడా తెలియదు: వసీం అక్రమ్

దుబాయ్ లో ఛాంపియన్ ట్రోఫీ ఫైనల్ అనంతరం బహుమతి ప్రదానోత్సవం సందర్భంగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు సంబంధించిన ఒక్క అధికారి కూడా కనిపించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. టోర్నీ ఆతిథ్య దేశం అయ్యుండి, కనీసం ప్రైజ్ ఇచ్చేటప్పుడు పాక్ క్రికెట్ బోర్డు నుంచి ఒక్క ప్రతినిధి కూడా అక్కడ లేకపోవడం పట్ల ఆ దేశ మాజీ క్రికెటర్లే మండిపడుతున్నారు.

# అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ





**శ్రీశైలం మార్చి 11 (పల్లె వెలుగు** చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున ( ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 15న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం అనగా (11.03.2025) అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు, కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమములో ఆలయ పర్యవేక్షకులు ఎం. హరియా నాయక్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలకి పాల్పడితే కఠిన శిక్షలు

## డిజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్త.

**మంగళగిరి: చీఫ్ బ్యూరో నవంబర్ 11 (పల్లె వెలుగు** మహిళలు, చిన్న పిల్లలపై అఘాయిత్యాలకి పాల్పడిన కేసులలో దర్యాప్తు వేగవంతం చేసి న్యాయస్థానాల ద్వారా కఠిన శిక్షలు విధించడం జరుగుతుందని రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే దాడులను ఉక్కుపాదంతో అణచివేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. విజయనగరం జిల్లా పరిధిలో చిన్నారులపై జరిగిన ఆఘాయిత్యాల (%ూాజుూా%) కేసుల్లో నిందితులకు 3 నెలల నుండి 6 నెలల లోపే శిక్షలు ఖరారు చేయడంలో విజయం సాధించిన విజయనగరం పోలీసులను ఈ సందర్భంగా డీజీపీ అభినందించారు. మహిళలు, పిల్లలపై నేరాలకు పాల్పడే వారు శిక్షల నుండి తప్పించుకోలేరని అన్నారు. మహిళలు, చిన్నారులపై నేరాలను నివారించడానికి ఐజీ ర్యాంకు అధికారి నేతృత్వంలో "వుమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్" ను ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు "శక్తి" యాప్ ను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఈ శక్తి యాప్ కు పలు అదునాతన ఫీచర్ లను జోడించడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు టోల్ ఫ్రీ నంబర్స్ 181, 112, 1098,1093 కు కాల్ చేసినా లేదా మొబైల్లో ఉన్న శక్తి యాప్ లో గల '%ూాూా%' మీట నొక్కినా లేదా ఫోనును అటూ, ఇటూ గట్టిగా ఉపినా కంట్రోల్ రూమ్ కి సమాచారం వెళ్లి నిమిషాల వ్యవధిలోనే శక్తి టీమ్స్ సంఘటనా స్థలానికి చేరుకుని రక్షణగా నిలుస్తాయని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేదింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడమే లక్ష్యంగా శక్తి టీమ్స్ పనిచేస్తాయి అని అన్నారు.

విజయనగరం జిల్లా పోలీస్ అధికారులు చేదించిన %ూాజుూా% కేసుల వివరాలు:

1. %జతీ.చీశీ. 126/2024 ూాజుూా% కేసు – రామభద్రపురం %ూా)

%సంఘటన జరిగిన తేదీ: 13.07.2024 – శిక్ష ఖరారు తేదీ: 16.12.2024 (6 నెలల లోపు)

- 5 నెలల పసికందుపై లైంగిక దాడి మరియు అత్యాచారం
- విజయనగరం జిల్లా రామబద్రపురం మండలం, జన్నివలస పంచాయాతి నేరెళ్ళవలస . గ్రామానికి చెందిన బోయిన ఎరుకన్నదొర (40 సం.లు. %-% సమీప బంధువు) ఐదు నెలల పసికందుపై లైంగిక దాడి.
- 6 నెలల లోపే నిందితుడికి పోక్సో కేసు ద్వారా 25సం.ల కఠిన కారాగార శిక్ష రూ.5,000/-లు జరిమానా విధించిన న్యాయస్థానం.

2. %జతీ.చీశీ. 90/2024 ూాజుూా% కేసు – మహిళా పోలీస్ స్టేషన్, విజయనగరం)

సంఘటన జరిగిన తేదీ : 27.10.2024 – శిక్ష ఖరారు తేదీ: 10.03.2025 (4.5 నెలల లోపు)

- మూడున్నర సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారిపై అత్యాచారం
- విజయనగరం జిల్లా గంట్యాడ మండలం కొటారుబిల్లి గ్రామంలో ఘటన. గ్రామానికి చెందిన విసినిగిరి రవి (31సం.లు) కుటుంభ వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన మూడున్నర సం.ల వయస్సు కలిగిన మైనరు బాలికపై లైంగిక దాడి.
- 134 రోజుల్లోనే పోక్సో నాయస్థానం నిందితుడికి 25సం.ల కఠిన కారాగార శిక్ష మరియు రూ.10,000/-లు జరిమానా విదించింది.

3. %జతీ.చీశీ. 277/2024 ూాజుూా% కేసు – పూసపాటిరేగా %ూా)

%సంఘటన జరిగిన తేదీ: 11.11.2024 – శిక్ష ఖరారు తేదీ: 10.02.2025 (3 నెలల లోపు)

- 5 సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారిపై అత్యాచారయత్నం.
- విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం, పెద్దపతివాడ గ్రామానికి చెందిన మైనపు హరీష్ అనే ముద్దాయి (19 సం.లు) అదే గ్రామానికి చెందిని 5 సంవత్సరాల మైనరు బాలికపై లైంగిక దాడి.
- 7 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విదించిన పోక్సో ప్రత్యేక న్యాయస్థానం.





4. %జతీ.చీశీ. 101/2024 ూాజుూా% కేసు – మహిళా పోలీస్ స్టేషన్, విజయనగరం)

సంఘటన జరిగిన తేదీ: 19.11.24 – శిక్ష ఖరారు తేదీ: 28.02.25 (3 నెలల 10 రోజులు)

- 7 సంవత్సరాల వయస్సు కలిగిన బాలికపై ఆటో డ్రైవర్ (55 సం.) లైంగిక దాడి.
- 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 3,000 జరిమానా విదించిన పోక్సో న్యాయస్థానం.

ఆంధ్రప్రదేశ్ పోలీసులు బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు కేసుల విచారణ, వేగవంతంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఆధునిక న్యాయ, ఫోరెన్సిక్ సాంకేతికతలను ఉపయోగిస్తూ నేరస్తులను శిక్షించేందుకు ఉద్దేశించిన చర్యలను బలోపేతం చేయడంతో పాటు బాధితుల హక్కులను కాపాడేందుకు, చట్టపరమైన ఆలస్యాన్ని తగ్గించేందుకు కృషి చేస్తోందన్నారు.

క్రమశిక్షణను పరిరక్షిస్తూ, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ కృషి చేస్తోందని డీజీపీ ఈ సందర్భంగా తెలిపారు.

# ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి కలెక్టర్ చదలవాడ నాగరాణి

## భీమవరం చీఫ్ బ్యూరో : మార్చి 11,

పేదలందరికీ ఇళ్ళు ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. దీనిలో భాగంగా అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పీఎంఏవై గ్రామీణ్, అర్బన్ లో ఇల్లు మంజూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సుమారు 18,340 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల గృహాలు వివిధ దశలలో నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. బి.సి. లు 12,362, ఎస్సీలు 5,593, ఎస్టీలు 385 లబ్దిదారులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వీటికి అదనంగా రూ.92.66 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందన్నారు. గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీలు, బీసీలు



అందరికీ రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు. అయితే వీటి నిర్మాణాలను ఏప్రిల్ 2025 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకొనే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారు. అలాగే గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. గృహ నిర్మాణ శాఖ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమెనిటిస్, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్దిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడంలో నిధుల మంజూరు కొరకు మధ్యవర్తులు, ఇతరుల మోసపూరిత మాటలు నమ్మరాదని, ఏమైన సమస్యలు ఉన్న యెడల సంబంధిత మండల గృహ నిర్మాణ కార్యాలయం, ఎంపిడివో, మున్సిపల్ కమీషనర్లను సంప్రదించాలన్నారు. కావున లబ్దిదారులు అందరు ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ది సదవకాశాన్ని వినియోగించుకొని తమ సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# చట్టానికి అనుగుణంగా ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపితం చేయాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 11, పల్లె వెలుగు**

చట్టపరమైన పద్ధతిలో ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి పరస్పర చర్య కోసం పార్టీ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులను ఎన్నికల సంఘం ఆహ్వానిస్తుందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఓటరు నమోదు అధికారి, జిల్లా ఎన్నికల అధికారి లేదా ముఖ్య ఎన్నికల అధికారి స్థాయిలో ఏవైనా పరిష్కరించని సమస్యల కోసం ఏప్రిల్ 30, 2025 నాటికి అన్ని జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల నుండి భారత ఎన్నికల సంఘం సూచనలను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈ రోజు రాజకీయ పార్టీలకు జారీ చేసిన వ్యక్తిగత లేఖలో, కమిషన్ ఏర్పాటు చేసిన చట్టానికి అనుగుణంగా ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి, పరస్పర అనుకూలమైన సమయంలో పార్టీ అధ్యక్షులు మరియు పార్టీ సీనియర్ సభ్యులతో పరస్పర చర్చలను ఆశిస్తోందని తెలిపారు. ఇదివరలో, గత వారం భారత ఎన్నికల సంఘం కాన్ఫరెన్స్ సందర్భంగా, ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ జ్ఞానేష్ కుమార్ అన్ని రాష్ట్రాలు/యూనియన్ టెర్రిటరీల ముఖ్య ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు మరియు ఓటరు నమోదు అధికారులను రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా పరస్పర చర్చలు జరపాలని, అటువంటి సమావేశాలలో అందిన ఏవైనా సూచనలను చట్టపరమైన పద్ధతిలో ఖచ్చితంగా పరిష్కరించాలని మరియు మార్చి 31, 2025 లోగ కమిషన్‌కు చర్య తీసుకున్న నివేదికను సమర్పించాలని ఆదేశించనట్లు కలెక్టర్ తెలిపారు. రాజ్యాంగం మరియు ఎన్నికల ప్రక్రియల యొక్క అన్ని అంశాలను చట్టబద్ధమైన పద్ధతి ప్రకారం కమిషన్ గుర్తించిన 28 వాటాదారులలో రాజకీయ పార్టీలు కీలకమైన వాటాదారులలో ఒకటి. కమిషన్ రాజకీయ పార్టీలకు రాసిన లేఖలో ప్రజాప్రాతినిధ్య చట్టం 1950 %ు% 1951బీ ఓటర్ల నమోదు నియమాలు, 1960బీ ఎన్నికల నియమాల ప్రవర్తన, 1961బీ గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాలు మరియు భారత ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు, మాన్యువల్‌లు మరియు హ్యాండ్‌బుక్‌లు (%జుజ×% వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి) స్వేచ్ఛగా మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించడానికి వికేంద్రీకృత, బలమైన మరియు పారదర్శక చట్టపరమైన పద్దతిలో ఏర్పాటు చేశాయని పత్రికా ప్రకటన ద్వారా జిల్లా కలెక్టర్ తెలిపారు



# నేడు బడుగుమాకులపల్లి వారపు సంత బహిరంగ వేలము

**కుప్పం (పల్లె వెలుగు మార్చి 11** : చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం కెనమాకులపల్లి పంచాయతీ బడుగుమాకులపల్లి వారపు సంత 2025-26 సంవత్సరానికి సంబంధించి12-03-2025 నుండి 31-03-2026 వరకు జరగనున్నది. 12వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు కెనమాకులపల్లి గ్రామ పంచాయతీ సచివాలయం లో వేలము నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి అశ్వత్ నారాయణ, సర్పంచ్ జయరాం తెలిపారు. బడుమాకులపల్లి వారపు సంత వేలంలో పాల్గొనేవారు రుసుము వసూలు చేసుకునే హక్కును పొందుటకు వేలము నోటిఫికేషన్, నియమ నిబంధనలకు లోబడి వారపు సంత అంగళ్లు, పశువులు, గొర్రెలు, కోళ్లు, వాహనాలు సంబంధించిన వారపు సంతలకు గుత్తకు డిపాజిట్లు పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ కెనమాకులపల్లి పేరున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆరిముత్తనపల్లి శాఖ నందు డిపాజిట్లు చెల్లించి సాల్ వెన్సీ సర్టిఫికెట్ పంచాయతీ సెక్రటరీకి సమర్పించాలన్నారు. వేలంలో పాల్గొనేవారు పంచాయితీకి ఎలాంటి పన్నులు, సిస్తూలు లీజు మొత్తము బాకీ ఉండరాదన్నారు. వేలం నందు షెడ్యూల్ లో కనీసం మీరు డిపాజిట్లు సాల్ వెన్సీ హాజరు పరిచిన వారు మాత్రమే పాల్గొనాలన్నారు. అలాగే బినామీలు, ఆథరైజేషన్ వారు వేలం నందు పాల్గొనకూడదన్నారు. డిపాజిట్ చెల్లించి వేలములో పాల్గొనాలని వారు కోరారు.

# జొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరిన జిల్లా ప్రజా ప్రతినిధులు..



**అమరావతి చీఫ్ బ్యూరో మార్చి 11 (పల్లె వెలుగు** అసెంబ్లీ సమావేశాలలో వ్యవసాయశాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు ను మంగళవారం రాష్ట్ర మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, ఎన్ ఎండీ ఫరూఖ్ నంద్యాల జిల్లా ఎమ్మెల్యేలు గౌరు చరితా రెడ్డి ,బుడ్డా రాజశేఖర్ రెడ్డి ,భూమా అఖిలప్రియ, గిత్త జయసూర్య లు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో జొన్న పంటకు గిట్టుబాటు ధర లేక రైతుల నష్టపోతున్నారని క్వింటా జొన్నలకు రూ. 2400 మాత్రమే చెల్లిస్తున్నారని, తక్షణమే జొన్న పంటకు రూ.3400/- కు మద్దతు ధర పెంచి రైతులను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. మంత్రులు ఎమ్మెల్యేల వినతిపై మంత్రి అచ్చెన్నాయుడు సానుకూలంగా స్పందించి మొక్క జొన్న రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# కుప్పంలో జాబ్ మేళా విజయవంతం



**కుప్పం (పల్లె వెలుగు మార్చి 11 :** చిత్తూరు జిల్లా కుప్పం పట్టణంలోని కడా కార్యాలయంలో మంగళవారం జాబ్ మేళా ను ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నంలు ప్రారంభించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ మాట్లాడుతూ జాబ్ మేళాలో వివిధ రకాల కంపెనీల్లో సుమారు 700 మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. జాబ్ మేళాకు పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా జ్వాలా నరసింహస్వామి చెంచులక్ష్మీ అమ్మ వార్ల కళ్యాణ మహోత్సవం



**ఆళ్లగడ్డ ప్రతినిధిమార్చి 11 పల్లె వెలుగు** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ అహోబిలంలో మంగళవారం రాత్రి శ్రీ జ్వాలా నరసింహస్వామి చెంచులక్ష్మి అమ్మ వార్ల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వేలాదిమంది భక్తులు శ్రీ స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు గరుడాద్రికి తరలి వచ్చారు. పద్మశాలి సంఘం వారు శ్రీ స్వామి వారి తరఫున, శ్రీ చెంచులక్ష్మి అమ్మవారి తరుపున చెంచు కులస్తులు ఉభయదారులుగా పాల్గొన్నారు. ముందుగా అర్చక స్వాములు జ్వాల నరసింహస్వామి, శ్రీ చెంచులక్ష్మి అమ్మవారి ఉత్సవ ముహూర్తం ఎదురెదురుగా నిలిపి ఎదుర్కొల్లు కార్యక్రమం నిర్వహించారు. మంగళ వాయిద్యాలు వేదమంత్రాల నడుమ కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. హోమం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా డి.ఎస్.పి ప్రమోద్ ఆదేశాల మేరకు సీఐలు మురళీధర్ రెడ్డి చిరంజీవి ఎస్సైలు హరి ప్రసాద్ పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సజ్జనార్‌పై సంచలన ఆరోపణలు చేస్తూ ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డికి ఆర్టీసీ కార్మికుల లేఖ





తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌పై అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులకు 400 మంది ఆర్టీసీ కార్మికులు (సస్పెన్షన్‌కు గురైన) లేఖ రాశారు. ఈ లేఖలో సజ్జనార్ తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు. సజ్జనార్ అనైతిక, అవినీతికి పాల్పడుతున్నారంటూ ప్రధాని, ముఖ్యమంత్రితో పాటు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, లోకాయుక్త, సెంట్రల్ విజిలెన్స్‌కు ఆర్టీసీ కార్మికులు 9 పేజీల లేఖను రాశారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు కార్మికులు మాట్లాడారు. సజ్జనార్ చేసిన అనైతిక పనులతో పాటు అవినీతికి సంబంధించి ఈ తొమ్మిది పేజీల లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు. చిన్న చిన్న పొరపాట్లకు తమను ఉద్యోగం నుండి తొలగించడం ద్వారా తమ కుటుంబాలను రోడ్డున పడేశారని సజ్జనార్‌పై కొంతమంది కార్మికులు ఆరోపణలు చేశారు. సజ్జనార్ మాత్రం పెద్ద పెద్ద స్కాంలు చేస్తూ ప్రశాంతంగా ఉన్నారని హన్మకొండ డిపోకు చెందిన ఓ మహిళా కండక్టర్ కంటతడి పెడుతూ ఆరోపణలు చేశారు. సజ్జనార్ గారు, మా వంటి చిన్న చిన్న ఉద్యోగులపై పగబట్టవద్దని, పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ప్రయోగించవద్దని వ్యాఖ్యానించారు. తాము ప్రజల మధ్య ఉన్నప్పుడు చిన్నచిన్న పొరపాట్లు జరుగుతుంటాయని, వాటిని సరిదిద్దే స్థానంలో సజ్జనార్ ఉన్నారని ఆమె అన్నారు.

# జిల్లాను పర్యాటక సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తాం

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**వైయస్సార్ జిల్లా చీఫ్ బ్యూరో , మార్చి 11 పల్లె వెలుగు** జిల్లా సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని, వాటి విలువలు అందరికీ తెలిపే విధంగా ప్రసిద్ధ ప్రదేశాలు ఆలయాలను కలుపుతూ పర్యాటక సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. మంగళవారం భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) జిల్లా చాప్టర్ కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన ఇంటాక్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న పురాతన కట్టడాలు, ప్రసిద్ధ ఆలయాలు, బౌద్ధ జైన వారసత్వ ప్రదేశాలు, కళలు, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక అంశాలపై జిల్లా సంస్కృతి గొప్పదనాన్ని తెలిపే విధంగా సంవత్సరంలో నాలుగు రకాల ఉత్సవాలను జరిపే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు.. ఇందులో కడప ఉత్సవాలు, గండికోట ఉత్సవాలు, పురాతన వారసత్వ ఉత్సవాలు , గుడి సంబరాలు వంటివి ఉండాలని సూచించారు. గుడి సంబరాల్లో భాగంగా సంవత్సరంలో ప్రసిద్ధ ఆలయాల వాటి గొప్పతనాన్ని ప్రజలకు వివరించేలా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు.జిల్లాలో వున్న ప్రత్యేకమైన సంస్కృతి, సాంప్రదాయ ఆహార అలవాట్లపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అలాగే జిల్లాలో ఉన్న టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేసే విధంగా టూరిజం సర్క్యూట్ ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న జానపదాలు, సాహిత్యాలు, కళలు, ఫోక్ డాన్సులు వంటి వాటిపై విద్యార్థుల్లో అవగాహన పెంచాలన్నారు. జిల్లా ప్రాముఖ్యతను తెలిపే విధంగా న్యాచురల్ హెరిటేజ్ టెంపుల్ హెరిటేజ్ కడప సంస్కృతి వంటి వాటిపై పిక్టోరియల్ బుక్ లెట్స్ ను తయారు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఆదిమానవును అవశేషాలు కలిగిన ఎర్రగుడిపాడు, చింతకుంట ప్రదేశాలను కలుపుతూ గండికోట పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇంటాక్ కన్వీనర్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో ఇంటాక్ ఆధ్వర్యంలో వారసత్వ సంపద, ఆలయాల పరిరక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు వారసత్వ సంపదపై అవగాహన కల్పించే విధంగా హెరిటేజ్ వాక్ లు, పర్యాటక టూర్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంటాక్ ఆధ్వర్యంలో ఇది మన చరిత అనే మ్యాగజైన్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు జిల్లాలో ఉన్న ప్రజలకు సాంప్రదాయాలు సంస్కృతి పట్ల అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు జిల్లాలో ఉన్న దర్శనీయ స్థలాలు వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.అలాగే గండికోట వరల్డ్ హెరిటేజ్ గా యునెస్కో గుర్తింపుకోసం కృషి చేస్తున్నట్లు ఇందుకు జిల్లా యంత్రాంగ సహాయ సహకారాలు అందించాలని కోరారు.పర్యాటక ప్రాంతాలను కలుపుతూ కడప దర్శిని అనే సందర్శనలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ ఇంచార్జీ అధికారి సురేష్ కుమార్, టూరిజం మేనేజర్ రామ్ కుమార్,ఇంటాక్ సభ్యులు వీర సుదర్శన్ రెడ్డి,గౌరీ శంకర్, కొండారెడ్డి, లెక్చరర్ గురుమోహన్‌రెడ్డి,రాఘవేంద్రవర్మ, వై జోజి రెడ్డి,పై.వి సుబ్బారెడ్డి, డా.రంగనాథ్ రెడ్డి,పాల్గొన్నారు.




# స్మశాన వాటికలను పరిశుభ్రంగా ఉంచండి.





## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 11 పల్లె వెలుగు** నగరంలోని స్మశాన వాటికలను పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ 33 వార్డు లోని హరిశ్చంద్ర స్మశాన వాటిక, దొబిఘాట్, సుందరయ్య నగర్, స్కావేంజర్స్ కాలని తదితర ప్రాంతాల్లో హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, అధికారులతో కలసి కమిషనర్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. శ్మశానం చుట్టూ పక్కల ప్రాంతాల్లో చెత్త చెదారం ఉండడం పట్ల కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. స్మశానంలో నెలకొని ఉన్న సమస్యలను ప్రజలు కమిషనర్ దృష్టి తెచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మశాన వాటికలను, దొబిఘాట్ ను శుభ్రంగా ఉంచాలని అన్నారు. స్మశాన వాటికలో కర్మక్రియలకు వచ్చే వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సుందరయ్య నగర్, రైల్వే కాలని, స్కావెంజర్స్ కాలనిలో ప్రజలకు కావాల్సిన అన్ని మౌళిక సదుపాయాలు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. మురుగునీటి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తుడా ఈ.ఈ. రవీంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు. రమణ, రాజు, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఏసిపి మూర్తి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి అన్నారు.



# కలశ స్థాపనతో మొదలైన శ్రీ రామ తీర్థ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు



## బ్రహ్మోత్సవాలకు అన్నదాన కార్యక్రమం లిమాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా మణి

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 11, పల్లె వెలుగు** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రామ తీర్థ లక్ష్మి నరసింహ స్వామి మరియు శ్రీ పుటాలమ్మ దేవత మరియు శ్రీ పరశు రామలింగేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో మంగళవారం బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం కలశ స్థాపన, ఉత్సవ ధ్వజారోహణ, రాత్రికి చక్ర పెరుమాళ్ళ ఉత్సవం కార్యక్రమాలు జరిగాయి. ఉభయ దారులుగా దేవస్థానం వారు వ్యవహరించడం జరిగింది. కార్యనిర్వహణాధికారి సాయి జయ చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఈ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆర్ కృష్ణాపురం గ్రామం పెద్దలు, తెదేపా నాయకులుమాజీ సర్పంచ్లు రఘురామిరెడ్డి, శివారెడ్డి, ఆళ్లగడ్డ పట్టణ మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా మణి తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల అన్నదాన కార్యక్రమం ఆళ్లగడ్డ ఆర్యవైశ్య సంఘం మాజీఅధ్యక్షులు రామతీర్థ లక్ష్మీనరసింహస్వామి పుట్టాలమ్మ క్షేత్రంలో జరిగే బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఉచిత అన్నదానం నిర్వహిస్తున్నామని గుండా మణి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2%గా% సంవత్సరాల నుండి భక్తులకు బ్రహ్మోత్సవాలకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమానికి పూజలతో ప్రారంభించామని ఆయన తెలిపారు

# మా దళిత కుటుంబాల వైపు ఎందుకు చూడడం లేదు,

**జ్వరం వస్తే రోగాలు వస్తే ఎందుకు దళిత బిడ్డలు వైపు చూడడం లేదు ప్రభుత్వాలు,,,,,,**

**దళిత సంఘాల ఏమో మా సంఘం గొప్ప మా సంఘం గొప్ప అని సోషల్ మీడియాలో గొప్పలు చెప్పుకుంటారు,,,,,,,,**

**దళిత కుటుంబంలో రోగాలు వస్తే డబ్బులు లేక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు,,,,,**

**ప్రభుత్వాలేమో దళిత కుటుంబాలకు మేము అండగా ఉంటామని ప్రచారంలో చెప్తారు, ఒక్కసారి మా దళిత కుటుంబాల వైపు చూడండి,**

**ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంచార్జి గిడ్డయ్య**

**సుదర్శన్ కి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మార్పీఎస్ నాయకులు, ,,,**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 11** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గువ్వల దొడ్డి గ్రామానికి చెందిన సుదర్శన్ గత కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు ఆరోగ్యం గురించి తెలుసుకొని మీకు మేమున్నామని ధైర్యం చెప్పిన ఎమ్మిగనూరు ఎమ్మార్పీఎస్ నాయకులు ఇన్చార్జి ఎం గిడ్డయ్య అన్నారు ఒక మనిషికి ఏదైతే జరగకూడదు ఒకప్పుడు సామాజిక ఉద్యమంలో పూర్తిగా కోమాలకు వెళ్లడం జరిగింది ఆ కోమా కూడా ఇప్పటికి దాదాపు 15 నెలల కాలం నుంచి పూర్తి కోమాలో ఉన్నాడు ఇద్దరు పిల్లలను చూసుకోవాలి భర్తను చూసుకోవాలి ఆయన సతీమణి ఆరోగ్యమ్మ ఏ పనికి వెళ్లడం వెళ్ళడానికి అవకాశం లేకుండా ఏ కష్టం రాకూడదు ఏ భర్తకైతే ఏ కష్టం రాకూడదు ఇక పూర్తి ఇబ్బందికర పరిస్థితుల్లో ఉంటే ఇక్కడ మేము కళ్ళతో చూసినటువంటి వెంటనే ఒక కేరాఫ్ అడ్రస్ సజాతిలోనే కాకుండా సమాజంలో ఎవరికి ఏ ఇబ్బంది కలిగిన మొదట స్పందించేది ఈ సామాజిక ఉద్యమాలలో ఆయన మనసు ఆయన మనసులో నచ్చినటువంటి భావజాలమే సామాజిక సేవ ఈ కుటుంబానికి సాయం నిత్యవసర సాయంగా ఎమ్మిగనూరు ఇన్చార్జి గిడ్డయ్య ఆధ్వర్యంలో సమాజానికి మా తరపున నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అంటారు ఇస్లాం చెప్పినా అదే భగవద్గీత చెప్పినదే బైబిల్ చెప్పినదే సాటి సమాజంలో మనం అంటే ఒక సహోదరుడు ఒక కుటుంబము చెప్పలేనటువంటి బాధల్లో ఉంది కాబట్టి ఇట్లాంటి వారికి సహాయం చేస్తే కచ్చితంగా అది భగవంతుని చేసినటువంటి సహాయము అని దైవ గ్రంథాలు చెప్తున్నాయి కాబట్టి ఈ సహాయం మీరు కూడా భవిష్యత్తులో నేరుగా చేరుతుంది 10000/- ఇచ్చిన నేరుగా చేరుతుంది దయచేసి మానవతా హృదయంతో ప్రాధేయపడుతూ విన్నవించుకుంటూ పూర్వము ఏ విధంగా సుదర్శన్ మాదిగ ఉన్నాడో ఆ విధంగా చూస్తే బాగుంటుంది ఈ కార్యక్రమంలో విలేఖరి ప్రవీణ్ కుమార్, రావేలమ్మ , నరసన్న , రవి,ప్రతాప్, .అంజినయ్య,సులేమాన్, ప్రభాకర్,ముస్లిం సుభాన్,రాజు, అజయ్ పాల్గొన్నారు.



# రాష్ట్ర మేధావులు ఫోరం సంయుక్త కార్యదర్శిగా కె ,ఆర్ లక్ష్మి కాంత్ రెడ్డి

## రాష్ట్ర బీసీ సంయుక్త కార్యదర్శి లు గా జి ,విరుపాక్ష రెడ్డి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 11** ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ సీపీ కార్యాలయంలో వైయస్ఆర్ సీపీ రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శిగా నియమితులైన కె.ఆర్ లక్ష్మీకాంత్ రెడ్డి వైయస్ఆర్ సీపీ రాష్ట్ర బీసీ సంయుక్త కార్యదర్శిలు గా జి. విరుపాక్ష రెడ్డి నియమితులైన సందర్భంగా వీరిరువురిని నందవరం మండల కన్వీనర్ జే.శివారెడ్డి గౌడ్ ,నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డిగారు,కె.ఆర్.రామకోటిశ్వర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి,చేనేత జిల్లా అధ్యక్షులు యం.కె శివ ప్రసాద్ , నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి,నజీర్ అహమ్మద్,వెంకటాపురం బజారి వారినీ సన్మానించి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గడ్డం అంజి,గురవయ్య మా భాష,ఆర్.యస్ బాష, పి.షేక్ సాహెబ్, పెద్ద ఈరన్న ,చంద్రబాబు, నల్లారెడ్డి, స్వామిదాసు, ప్రభుదాసు,బాలకృష్ణ వీరేష్, బతకన్న,చిన్నఈరన్న,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం యువతను మోసం చేసింది

## పోస్టర్ ను విడుదల చేసిన వైఎస్ఆర్ నాయకులు




**నందవరం పల్లె వెలుగు మార్చి 11** ఎమ్మిగనూరు పట్టణం, వైయస్ ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు నందవరం మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్ , వైయస్ఆర్ సిపి రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్ లక్ష్మి కాంత్ రెడ్డి , వైయస్ఆర్ సిపి రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి జి. విరూపాక్షి రెడ్డి వైయస్ఆర్ సిపి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు డి.నజీర్ అహమ్మద్ , వైయస్ఆర్ సిపి నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, కె.ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి "యువత పోరు" పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం యువత, నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ముఖ్యంగా ఉద్యోగ కల్పనపై ఇచ్చిన హామీలను విస్మరించి, నిరుద్యోగులను మోసం చేయడమే కాకుండా, జాబ్ క్యాలెండర్ పేరుతో మోసపూరిత ప్రకటనలు చేస్తూ వారి జీవితాలతో ఆటలాడుతోందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాల హామీ ఇచ్చి యువతను ఆశలు పెట్టుకునేలా చేసింది. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా మౌనం వహిస్తోంది. గత ప్రభుత్వం అమలు చేసిన నిరుద్యోగ భృతి పథకాన్ని రద్దు చేయడం, ఉద్యోగాల కల్పన పూర్తిగా నిలిపివేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని నేతలు విమర్శించారు. అంతేకాక, మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే ప్రయత్నం ద్వారా పేద విద్యార్థులకు నష్టం కలిగించే కుట్ర జరుగుతోందని, ప్రభుత్వ జోక్యం లేకుంటే సామాన్య ప్రజలకు మెడికల్ విద్య అందుబాటులో ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, "తల్లికి వందనం" పథకం అమలుపై స్పష్టత లేకపోవడం, వికలాంగుల పింఛన్లను కోతపెట్టడం, పాత సర్టిఫికెట్లను తిరస్కరించడం వంటి చర్యల ద్వారా ప్రభుత్వం సామాన్య ప్రజలను కష్టాల్లోకి నెట్టివేస్తోందని విమర్శించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించాల్సిన సమయంలో, అధికార పక్ష ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడం కూటమి ప్రభుత్వ అసలు స్వరూపాన్ని బయటపెడుతోంది. ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి, స్వప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వైసీపీ నేతలు ధ్వజమెత్తారు.

**యువత పోరు" – మార్చి 12న భారీ ప్రదర్శన** ఈ పరిస్థితుల నేపథ్యంలో, మార్చి 12న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "యువత పోరు" కార్యక్రమం నిర్వహించనుంది. ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున యువత, కార్యకర్తలు, అభిమానులు ఈ పోరాటంలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వెంకటాపురం బజరి గారు నందవరం మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభిరుచి మదు ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి



**పల్లె వెలుగు అగ్రికల్చర్ రిపోర్టర్ మార్చి 11:-** వివిధ ప్రజా సంఘాల నాయకుల డిమాండ్, నిన్నటి దినాన నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ సెంటర్ నందు బిజెపి పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభివృద్ధి మధు మత విద్వేషాలను రేకర్తించే విధంగా మాట్లాడిన తీరును వివిధ ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ, ప్రజాసేవ పరీక్ష ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమల్ల రహీం జానో జాగో జాతీయ కార్యదర్శి మహబూబ్ బాషా చిరు వ్యాపార సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో హిందూ ముస్లిం క్రిస్టియన్లు సోదరులందరూ అన్నదమ్ముల వల్ల ఐక్యతతో కలిసి మెలిసి జీవిస్తున్న ప్రశాంతమైన వాతావరణ కలిగిన పట్టణము. రాజకీయ సోలాభం కోసం కుల మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా మాట్లాడిన అభివృద్ధి మధు వెంటనే ముస్లిం సమాజానికి క్షమాపణ చెప్పాలని పై నాయకులు డిమాండ్ చేశారు జిల్లా పోలీసు అధికారులు వారిపై తక్షణమే చర్యలు చేపట్టి కేసు నమోదు చేసి భవిష్యత్తులో ఏ మతం వారైనా ఇలాంటి మత విద్వేషాలు రికేట్టకుండా చట్టపరమైన చర్యలు చేపట్టాలని నంద్యాల పట్టణంలోని ప్రజాసంఘాల నాయకులు పోలీసు అధికారులను కోరడం జరిగింది. అభిరుచి మదును బిజెపి పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని పార్టీ సభ్యత్వం నుంచి తొలగించాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా నంద్యాల పట్టణ డిఎస్పి మేడం గారిని కలిసి పిర్యాదు చేయడం జరిగింది.

# పోసాని కృష్ణమురళికి కర్నూలు కోర్టు బెయిల్ మంజూరు

**బెయిల్ మంజూరు చేసిన కర్నూలు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు**

**రూ. 20 వేల పూచీకత్తు, ఇద్దరు జామీనుతో బెయిల్ మంజూరు**

**పోసాని రేపు జైలు నుండి విడుదలయ్యే అవకాశం**

## దళిత మహిళను అత్యాచార ప్రయత్నం చేస్తే, కేసు నమోదు చేయడంలో

# పోలీసులు నిర్లక్ష్యం తగదు






**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 11** కర్నూలు జిల్లా పెద్దకడబూర్ మండలం మేకడోన గ్రామానికి చెందిన దళిత మహిళ వయస్సు సుమారు 29 సంవత్సరములు, ఇద్దరు కుమారులు సంతానం.ఈమే కూలీ పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నది.అయితే పెద్ద కడబూర్ మండలం మేకడోన గ్రామానికి చెందిన నరసప్ప గౌడ్ పొలానికి మిర్చి కోయడానికి కూలీ వెళ్ళింది.ఈ దినం అనగా 7-3- 2025వ తేదీ ఉదయం 11:40 నిమిషాలకు దాహం వేస్తే చెంబు తీసుకొని పక్కన ట్యాంకు దగ్గరకు నీళ్లు తాగడానికి వెళ్ళింది . నీళ్లు తాగి చెంబులో నీళ్లు పట్టుకొని తిరిగి పని దగ్గరకు వెళ్దామని అనుకుంటు ఉండగా ట్యాంకు పక్కన మాటు వేసుకొన్న అదే గ్రామానికి చెందిన వడ్ల నజీర్ %ం/శీ% వడ్లమాబు ఒక్కసారిగా చెయ్యి పట్టుకొని,చాతీమీద తాకి, చీరలాగి, బలవంతంగా అత్యాచారం చేయడానికి కిందకి వేయడంతో బిగ్గరగా కేకలు వేస్తే పొలం యజమాని నరసప్ప గౌడ్ ఆయన భార్య లక్ష్మి పరుగెత్తుకొని వచ్చి అత్యాచారం చేయబోతున్న వడ్ల నజీర్ ను పట్టుకోవడానికి ప్రయత్నిస్తే తప్పించుకొని పారిపోవడంతో,ఎంతో మనస్థాపనకు గురిచేసి ,నానా దుర్భషాలు మాట్లాడి, అవమానించి, పరువు తీయడం జరిగింది. ముద్దాయిపై %ూజ, ూ% అట్రాసిటీ కేసు నమోదు చేయాలని 7 వ తేదీ బాధితురాలు ఫిర్యాదు చేస్తే, పెద్దకడబూర్ ఎస్సై నిరంజన్ రెడ్డి,కోసిగి సీఐ మంజునాథ్ లు ఎఫ్ఐఆర్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఉంటే నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ పెద్ద కడబూర్ పోలీస్ స్టేషన్ ముందు బాధితులను తీసుకొని ఎఫ్ఐఆర్ చేసేంతవరకు స్టేషన్ ముందు నిరసన చేపట్టి విరమించేది లేదని మాట్లాడితే పోలీసులు ఏమి చేసేదిలేక ఎఫ్ఐఆర్ క్రైమ్ నెంబర్ :43/2025 నమోదు చేయడం జరిగింది. కర్నూలు జిల్లాలోనే దళిత గిరిజనుల పైన హత్యలు దాడులు మానభంగాలు కులవివక్షత అంటరానితనం జరుగుతూ ఉంటే దళితులు పోలీస్ స్టేషన్ లకి వస్తే,ఎస్సీ ఎస్టీ కేసులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ ముద్దాయిలకు సహాయపడుతూ ఉండడం మానుకొని, కర్నూలు జిల్లా ఎస్పీ ఇలాంటి సంఘటన పట్ల తొందరగా స్పందించాలి లేకపోతే జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం నుంచి భారీ ఎత్తున ఉద్యమాలు ధర్నాలు రాస్తారోకాలు చేస్తామని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూర్ మండల అధ్యక్షుడు మంచోది ఆదాము మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూర్ మండలం ఉపాధ్యక్షుడు మంచోది బుజ్జప్ప మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూర్ మండల నాయకులు ఆనందు, సిమోన్,ప్రభాకర్,అనోక్, అనిల్, సైమన్, దినకర్, అంజినయ్య, మరియు మేకడోన గ్రామ నాయకులు అయ్యప్ప, మల్లేష్, రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి



**సోమందపల్లి, అనంతపూర్ జిల్లా మార్చ్ 11 పల్లె వెలుగు** సోమండపల్లి లోని పాత ఊరు లో మంగళవారం విద్యార్థిని పూజిత (15)ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకొంది.గ్రామానికి చెందిన ఈడిగ సురేష్,సుధారాణి ల కుమార్తె పాపిరెడ్డి పల్లి లోని కేజీబీవీ 10 వ తరగతి చదువు తుంది.మంగళవారం విద్యార్థిని ఉరి వేసుకొని మరణించింది.విద్యార్థి తన మరణానికి కారణం ఎవరికి ఎటువంటి సందంబంధం లేదు, నాన్న అని రాసి ఉన్న ఉత్తరాన్ని %ూ.×% రమేష్ బాబు,%ూంఱ% మురళి స్వాధీనం చేసుకొన్నారు.పూర్తివివరాలు తెలియలిఉంది.

## 133/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన.



**కేసముద్రం, మార్చి 11పల్లె వెలుగు :** కేసముద్రం మండలం లోని ఉప్పరపల్లి గ్రామ శివారు కొచ్చేరువు తండా సమీపంలో ఏర్పాటు చేయనున్న 133/11 కేవీ సబ్ స్టేషన్ కొరకు మంగళవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గంట సంజీవరెడ్డి, విద్యుత్ అధికారులు, నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. మార్కెట్ చైర్మన్ తో పాటు కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, బండారు దయాకర్, డిఈ విజయ్, సునీత, ఏడీఈ ఐలయ్య, ఏఇ రాజు, ఏఈ వెంకటరమణ, కాంట్రాక్టర్ నరసింహ, ఎల్ఎం విజయ్, ఏఎల్ఎం వీరన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సాయి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి రోల్ మోడల్ గా కొండపర్తి గ్రామం నిలవాలి





### రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**ములుగు జిల్లా బ్యూరో మార్చి 11పల్లె వెలుగు**

మంగళవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో రాష్ట్ర గవర్నర్ పర్యటించారు. తొలుత కొమరం భీం, బిర్సాముండ విగ్రహాలను, పాఠశాలలో డిజిటల్ తరగతులను, అంగన్వాడీ కేంద్రాన్ని, 7,84,700 రూపాయల వ్యయంతో నిర్మించిన మసాలా యూనిట్, 7,76,594 వ్యయంతో కుట్టు మిషన్ యూనిట్ ను ప్రారంభించారు. అనంతరం రిమోట్ తో వ్యవసాయ మోటార్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది ప్రజలు ఉన్నారని, చిన్న గ్రామమని అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి మన సేవలు ఎంతో అవసరం పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామంలో డిజిటల్ తరగతులు ప్రారంభించుకోవడం ఎంతో సంతోషమని ఆయన అభినందించారు. విద్యార్థులు ఇంగ్లీషు బాగా మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. కొండపర్తి గ్రామంలో మహిళల ఆర్థికాభివృద్ధికి చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు ఆవశ్యకత ఉందని తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధన జరుగుతుందని తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలో అమూల్ ఏవిధంగా ప్రసిద్ధిగాంచిందో అదే తరహాలో కొండపర్తి గ్రామం కారం, పసుపు, మసాలా, యూనిట్లకు అంతటి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రాంతంలో మిర్చి సాగు బాగుందని మిర్చి పౌడర్ కు మంచి ఇమేజ్ రావాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మిర్చి పౌడర్ బాగా ఫేమస్ కావాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ సంకల్పానికి ఈ గ్రామం ఆదర్శంగా నిలవాలని పిలుపు పిలుపునిచ్చారు. మారుమూల ప్రాంతమైన కొండపర్తి గ్రామాన్ని తాను దత్తత తీసుకున్నానని, ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తయారు చేయుటకు ఆదివాసి మారుమూల గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. తాను రాష్ట్రం లో ఏడు ఆదివాసి గ్రామాలను దత్తత తీసుకున్నానని అన్ని గ్రామాలను అభివృద్ధిలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో కోటి 50 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆదివాసీల అభివృద్ధికి తాను, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్న పరిశ్రమలు ఏర్పాటు ద్వారా ఆదాయం సమకూరుతుందని తద్వారా అదివాసులు ఆర్థికాభివృద్ధి సాధిస్తారని పేర్కొన్నారు. తాను, రాష్ట్రపతి, రాష్ట్ర మంత్రి సీతక్క అందరు ఆదివాసి బిడ్డలమని ఆయన పేర్కొన్నారు. దేశానికి కొండపర్తి గ్రామం మోడల్ గా కావాలని పేర్కొన్నారు.

**మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర**

టి.ఎస్. ఎస్పీ శబరీష్, గ్రామస్తులు తదితరులు గవర్నర్ ను ఘనంగా సన్మానించి మెమోంటో అంద చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగపు సేవలను అభినందించారు. దట్టమైన అడవిలో ఉన్న ప్రాంతమని రవాణా సౌకర్యం కూడా లేని గ్రామాన్ని గవర్నర్ దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఈ గ్రామాన్ని బయట ప్రపంచంతో అనుసంధానం చేస్తూ ఉత్పత్తులను అందించాలని, తద్వారా మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధనలో కొండపర్తి గ్రామం రోల్ మోడల్ కావాలని ఆమె సూచించారు. ఈ గ్రామానికి అనతి కాలంలోనే రహదారి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ ఏడు బోర్లు మంజూరు చేశారు అని తెలిపారు. రెండు పంటలు పండించడానికి అవకాశం కలిగిందని ఆమె గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపారు. 40 పరిశ్రమలు, దిశా స్వచ్ఛంద సంస్థ సహకారంతో 100 పాఠశాలలను దత్తత తీసుకున్నామని, ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఇంగ్లీషులో అనర్గళంగా మాట్లాడుతున్నారని ఆమె తెలిపారు. అద్భుతమైన విద్యా బోధన జరుగుతుందని అన్నారు. ఆదివాసి గ్రామాల ప్రజలు ఐకమత్యంతో ఉండాలని అప్పుడు సమైక్యతతో అభివృద్ధి సాధిస్తామని ఆమె తెలిపారు. గవర్నర్ కార్యాలయ ప్రధాన కార్యదర్శి దాన కిశోర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో పర్యటించాలని గవర్నర్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ గ్రామంలో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు కోటి 50 లక్షల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. చిన్న గ్రామమైనప్పటికి అభివృద్ధి చేయాలని పర్యావరణ పరిరక్షణ గ్రామంగా తీర్చిదిద్దాలని గవర్నర్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ప్రతి కుటుంబానికి ఆదాయం రావాలని సంకల్పంతో ఈ గ్రామం అభివృద్ధిలో ముందుండాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇక్కడ తయారవుతున్న చిల్లీ, పసుపు, మసాలా యూనిట్ మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. హైదరాబాదులో మహిళా స్వయం సహాయక సంఘాలకు వ్యాపారాలు నిర్వహణకు ప్రముఖ ప్రాంతంలో దుకాణాన్ని కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో 150 ఎకరాల్లో లాభదాయకమైన మార్కెటింగ్ కలిగిన ఆధునిక వ్యవసాయ సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గవర్నర్ తీసుకున్న ఏడు గిరిజన గ్రామాల్లో అభివృద్ధి చర్యలు చేపడుతున్న ఆయన తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి పాటుపడే సంస్థలకు రాష్ట్రవ్యాప్తంగా అవార్డు ప్రధానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది జనాభా కలిగిన ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ దత్తత తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. గవర్నర్ దత్తత తీసుకున్న తదుపరి ఈ గ్రామం అభివృద్ధిలో ముందుందని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రం, పాఠశాల శిథిలావస్థలో ఉన్నాయని 70 లక్షలతో మరమ్మతులు నిర్వహించి అధునాతన హంగులతో వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి గవర్నర్ కోటి 50 లక్షలు మంజూరు చేయడం చాలా సంతోషమని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ ప్రధానమైన ఈ ప్రాంతంలో వ్యవసాయంగాన్ని మరింత అభివృద్ధి చేయుటకు 7 కమ్యూనిటి బోర్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 50 ఎకరాల్లో మిర్చి సాగవుతుందని అదనంగా సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శబరిస్, ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీశాఖ అధికారి రాహూల్ కిషన్ జాదవ్, గవర్నర్ కార్యాలయ సంయుక్త కార్యదర్శి భవాని శంకర్, గవర్నర్ ఏ డి సి మేజర్ అమన్ కుందు, గవర్నర్ సిఎస్ఓ శ్రీనివాసరావు, గ్రంథాలయ కమిటీ చైర్మన్ రవి చందర్, గ్రామ పెద్దలు లచ్చు పటేల్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





## మసీదుకు రెండు గుంటల భూమిని విరాళంగా ఇచ్చిన మహమ్మద్ అక్బర్...



**ములుగు జిల్లా ప్రతినిధి పల్లె వెలుగు మార్చి 11** గోవిందరావుపేట గ్రామంలో , రెండు గుంటల భూమిని విరాళంగా ఇచ్చి న, మహమ్మద్ అక్బర్, మరియు వారి కుటుంబ సభ్యుల, సహాయ సహకారాలు, మరియు దాతల సహకారంతో నిర్మించిన నూతన జమా మసీదు ను, ప్రారంభించిన, సీతక్క ఈ నూతన మసీదు నిర్మాణానికి తన వంతు సహాయం అందించిన అక్బర్ గారిని,, మసీదుకు తమ వంతు సహాయం చేసిన కుటుంబ సభ్యులను, మసీదు నిర్మాణ ప్రధాన దాత, మహమ్మద్ రియాజుద్దీన్ గారిని, సహకారం అందించిన దాతలను, శ్రీమతి సీతక్క గారు అభినందించారు అనంతరం సీతక్క గారిని, ముస్లిం కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ గారు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ గారు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కృష్ణ గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనతల నాగేందర్, పెండెం శ్రీకాంత్ గార్లు నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## ముగిసిన 15వ ఉపాధి హామీ సామాజిక తనిఖీ.

### మండలంలోని గ్రామాలకు రూ.2 లక్షలకు పైగా పెనాల్టీ విధింపు.




**కేసముద్రం, మార్చి 11 పల్లె వెలుగు** రెండు రోజులుగా మండల పరిషత్ ఆవరణలో నిర్వహించిన ఉపాధిహామీ 15 వ విడత సామాజిక తనిఖీలో భాగంగా మండలంలోని గ్రామాలకు రూ.2 లక్షల 65 వేల 572 ల ఎఫ్ ఎ ఎస్ పెనాలిటీలు అధికారులు విధించారు. ఉపాధి హామీ పథకంలో చేసిన పనులు, నాటిన మొక్కలు, డబ్బులు చెల్లింపుల్లో పలు అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. అన్ని గ్రామాలలో సామాజిక తనిఖీ నిర్వహించిన అధికారులు గ్రామస్థులతో గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభలు నిర్వహించకుండానే నేరుగా మండల స్థాయి సామాజిక తనిఖీని అధికారులు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పీడీ మధుసూధన రాజు, అంబుడ్స్ మెన్ ఆదాము, జిల్లా విజిలెన్స్ అధికారి మన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో హరి ప్రసాద్, ఎపిఓ శ్రీనివాస్, ఎస్ ఆర్ పి కుమార్, డి ఆర్ పిలు, పంచాయితీ సెక్రటరీలు, టిఏలు, ఎఫ్ఏలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాకిస్థాన్ లో రైలును హైజాక్ చేశారు!

**బలూచిస్థాన్ కోసం పోరాడుతున్న బీఎల్ఏ**

**జఫ్ఫార్ ఎక్స్ ప్రెస్ రైలుపై దాడి**

**400 మంది ప్రయాణికులను బందీలుగా పట్టుకున్న వైనం**

పాకిస్థాన్ లో ఓ ఎక్స్ ప్రెస్ రైలును హైజాక్ చేశారు. బలూచిస్తాన్ ను స్వతంత్ర ప్రాంతంగా గుర్తించాలన్న డిమాండ్ తో పోరాడుతున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) ఈ దుశ్చర్యకు పాల్పడింది. వందలాంది మంది ప్రయాణికులను బందీలుగా పట్టుకుంది. ఈ క్రమంలో ఆరుగురు సైనికులను హతమార్చింది. 400 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి పెషావర్ వెళుతున్న జఫ్ఫార్ ఎక్స్ ప్రెస్ రైలుపై బీఎల్ఏ మిలిటెంట్లు దాడి చేశారు. రైలులోని మొత్తం 9 బోగీలను తమ అధీనంలోకి తీసుకున్నారు. ఈ మేరకు రైలును హైజాక్ చేసినట్టు బీఎల్ఏ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ఘటనకు తమదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేసింది. పాక్ భద్రతా బలగాలు ఏవైనా చర్యలకు దిగితే బందీలందరినీ చంపేస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ లో బలూచిస్తాన్ విస్తీర్ణం పరంగా అతి పెద్ద రాష్ట్రంగా ఉంది. దేశంలోని 44 శాతం భూభాగం ఈ రాష్ట్ర పరిధిలోకే వస్తుంది. అయితే, దేశంలోనే అత్యంత తక్కువ జనాభా ఉన్న రాష్ట్రం ఇదే. ప్రపంచంలోనే అత్యంత పొడవైన డీప్ సీ పోర్టుల్లో ఒకటైన గ్వాదర్ పోర్టు బలూచిస్తాన్ లోనే ఉంది.





# మేడారం శ్రీ సమ్మక్క - సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 11 పల్లె వెలుగు)**

మంగళవారం శ్రీ సమ్మక్క - సారలమ్మ ములుగు జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ మేడారం సమ్మక్క - సారలమ్మ కు మొక్కులు, నిలువెత్తు బంగారం సమర్పించి, అమ్మవారిని దర్శించుకున్నారు, మంత్రి సీతక్క, శ్రీ సమ్మక్క సారలమ్మ ల ప్రాశస్త్యం గురించీ గవర్నర్ గారికీ వివరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గవర్నర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కొండపర్తి, గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని,గ్రామం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, పాఠశాల వాతావరణం అంతర్గత రోడ్ల నిర్మాణం అన్ని మౌలిక వసతుల కల్పన కొసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. అయన వెంట రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ దివాకర టిఎస్, ఏటూరు నాగారం, ఐటీడిఏ పి. ఓ. చిత్ర మిశ్రా, ఎస్పీ శబరిష్, తదితరులున్నారు.



# ఏటూరు నాగారం ఏఎస్పి ముందు లింగిపోయిన ముగ్గురు మావోయిస్టులు



## పార్టీ సిద్ధాంతాలు నచ్చక లెంగిపోతున్నాం మావోయిస్టు పార్టీలో వెట్టిచాకిరి చేయించుకున్నారు

**ములుగు జిల్లా బ్యూరో: మార్చి 11 పల్లె వెలుగు)**

ప్రభుత్వం యొక్క సరెండర్-కమ్-రిహాబిలిటేషన్ పాలసీలో భాగంగా, ప్రభుత్వ నిషేధిత సి.పి.ఐ మావోయిస్ట్ పార్టీకి చెందిన చర్ల - శబరి ఎల్ ఓ ఎస్ పార్టీ సభ్యుడు: కడితి ఇడుమ ఏ దేవ %ం/శీ% జోగ, వయస్సు: 18 సం,,లు, కులం: గొత్తికోయ, %=/శీ% పూజరికాంకేర్ గ్రామం, ఉసూర్ %ూా% లిమిట్స్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం, తడపాల ఆర్టిసి కమాండర్: మిడియం దేవయ్య %ం/శీ% అందయ్య, వయస్సు: 40 సం,,లు, కులం: గొత్తికోయ, %=/శీ% కస్తూరిపాడు గ్రామం, ఉసూర్ %ూా% లిమిట్స్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం %చీ/శీ% చెలిమెల గ్రామం, వెంకటాపురం మండలం, చర్ల - శబరి ఎల్ ఓ పార్టీ సభ్యుడు %ఐ% సి ఎన్ ఎం సభ్యుడు: సోడి జోగ ఏ పున్నం %ం/శీ% అడమ, వయస్సు: 22 సం,,లు, కులం: గొత్తికోయ, %=/శీ% పూజరికాంకేర్ గ్రామం , ఉసూర్ పి ఎస్ లిమిట్స్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం, అను ముగ్గురు సభ్యులు మావోయిస్ట్ పార్టీ సిద్ధాంతాలతో విసిగిపోయి -ఏటూరునాగారం, ఏ ఎస్ పి శ్రీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ , సమక్షంలో జన జీవన స్రవంతిలో కలిసి సాధారణ ప్రశాంతమైన జీవితం గడపడానికి లొంగిపోయినారు. ఇందులో సోడి జోగ ఏ పున్నం అనే వ్యక్తి ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని పూజారి కాంకేర్ గ్రామానికి చెందినవాడు. విప్లవ భావజాలానికి ఆకర్షితుడై 2018 సంవత్సరంలో సోడి పొజ్జె ఏ చిలుక అధ్యక్షతన పార్టీలో చేరి పనిచేస్తూ .303 రైఫిల్ క్యారీ చేసేవాడు. అలా రెండు సంవత్సరాల వరకు మావోయిస్టు పార్టీలో పనిచేసి కుటుంబ సమస్యల కారణంగా పార్టీని వీడి ఇంటికి వచ్చినాడు. మరల 2021 సంవత్సరంలో మావోయిస్టు పార్టీకి చెందిన సి ఎన్ ఎం సభ్యుడిగా చేరి ప్రస్తుతం పార్టీలో కొనసాగుతున్నాడు. కడితి ఇడుమ ఏ దేవ అనే వ్యక్తి పూజారి కాంకేర్ గ్రామానికి చెందినవాడు. ఇతను తన చిన్నతనం నుండి ప్రభుత్వ నిషేధిత సి. పి.ఐ మావోయిస్టు పార్టీ వారి మీటింగులకు హాజరవుతూ వారి భావజాలానికి ఆకర్షితుడై పార్టీలో చేరగా 2023 సంవత్సరంలో పూజారి కాంకేర్ ఆర్ పి సి సభ్యుడైన పద్దం జోగా ఇతడిని మణుగూరు-పాల్వంచ ఎల్ ఓ ఎస్ కమాండర్. కుంజా వీరయ్య ఏ లచ్చన్నకు పరిచయం చేయించి అతని దళంలో చేర్పించగా, ఆ దళంలో పనిచేస్తూ ఇతను .303 రైఫిల్ క్యారీ చేసేవాడు. ఆ తర్వాత ఇతను చర్ల-శబరి ఎల్ ఓ ఎస్ కు బదిలీ అయి చర్ల-శబరి ఎల్ ఓ ఎస్ కమాండర్ సోడి పొజ్జె ఏ చిలుక క్రింద పని చేశాడు. ఆ క్రమంలోనే ఇతను ధర్మారం %జ్రాఖీ% క్యాంప్ అటాక్ లో పాల్గొన్నాడు. అలా 14 నెలలపాటు మావోయిస్టు పార్టీలో పనిచేసి అడవిలో పోలీస్ క్యాంపులు పెద్ద మొత్తంలో ఏర్పాటు అవుతున్నందున మరియు జరుగుతున్న ఎన్కౌంటర్ల నేపథ్యంలో 2024 సంవత్సరం అక్టోబర్ నెలలో మావోయిస్టు పార్టీ నుండి తప్పించుకొని పారిపోయి వచ్చినాడు.

మిడియం దేవయ్య అనే వ్యక్తి వెంకటాపురం మండలంలోని చెలిమెల గ్రామానికి చెందినవాడు. ఇతను 2018 సంవత్సరంలో ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ యొక్క వాజేడు-వెంకటాపురం ఏరియా కమిటీ సెక్రటరీ అయిన ముచ్చకి ఉంగాల్ ఏ సుధాకర్ అధ్యక్షతన తడపాల ఆర్ పి సి సభ్యుడిగా చేరి, 2019 సంవత్సరంలో పూజారి కాంకేర్ ఆర్ పి సి కమాండర్ గా పదోన్నతి పొంది వాజేడు వెంకటాపురం ఏరియా కమిటీతో పాటు తిరిగేవాడు. ఆ క్రమంలోనే ఇతను కర్రెగుట్టల ఏరియాలో చాలాచోట్ల ల్యాండ్ మైండ్లు అమర్చిన సంఘటనలలో పాల్గొన్నాడు. ఇతడి పై వెంకటాపురం పోలీస్ స్టేషన్ నందు దాదాపు 30 కేసులు ఉన్నవి .

**మావోయిస్ట్ పార్టీని విడచి లొంగిపోవటానికి గల కారణాలు:**

1. దట్టమైన అటవీ ప్రాంతంలో పోలీస్ క్యాంపులు ఏర్పాటు చేయడం మరియు జరుగుతున్న ఎదురుకాల్పులు దృష్ట్యా ప్రాణ భయంతో మావోయిస్టు పార్టీలో ఉన్నప్పటికీ సాధించేది ఏమీ లేదనే వాస్తవాన్ని గ్రహించడం.

2. వీటన్నింటికీ మించి ఆ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకుని సాధారణ జీవితం గడపడానికి మావోయిస్టు పార్టీని వీడాలని నిర్ణయించుకున్నారు. అందువల్ల, వారు లొంగిపోవడం ద్వారా జన జీవన స్రవంతి సమాజంలో కలిసి బ్రతకాలని నిర్ణయించుకున్నారు.

3. మావోయిస్ట్ అగ్రనేతలు తమతో వారి యొక్క బట్టలు ఉతకమని బలవంతం చేయటం మరియు వారి బ్యాగులను కూడా మోయమని చెప్పటం మరియు అగ్రనేతలు, కిందిస్థాయి కేడర్ సభ్యులకు అందించే ఆహారంలోనూ వివక్ష ఉండటం. తదుపరి ములుగు జిల్లా పోలీస్ వారు మీడియా వారి ద్వారా తెలియజేయునది ఏమనగా, నక్సల్స్ తమ సమస్యలను పరిష్కరించే సాకుతో అమాయక ప్రజలను ప్రభావితం చేసి దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, వారిని తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారు. కావునా సిపిఐ (మావోయిస్ట్) పార్టీ యొక్క హానికరమైన భావజాలానికి అమాయక ప్రజలు బలి కాకూడదు. దీనితోపాటు ఈ ప్రెస్నోట్ ద్వారా తెలియజేయునది ఏమనగా, మావోయిస్టు సిద్ధాంతంతో పనిచేస్తున్న సీపీఐ (మావోయిస్ట్) పార్టీకి చెందిన యూజీ క్యాడర్ లు అందరికీ ప్రభుత్వం యొక్క సరెండర్-కమ్-రిహాబిలిటేషన్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరియు సమాజంలో ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి జన జీవన స్రవంతిలో చేరాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటాపురం , సి ఆర్ పి ఫ్ అసిస్టెంట్ కమాండెంట్. ప్రశాంత్, ఎస్ఐ వెంకటాపురం మరియు ములుగు సిబ్బంది పాల్గొన్నారు .

# వి6 రిపోర్టర్ కుంచం రమేష్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన డాక్టర్ దనసరి అనసూయ సీతక్క





**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 11 పల్లె వెలుగు) )**

మంగళవారం ములుగు మండలం లోని ఇంచెర్ల గ్రామానికి చెందిన కుంచం రమేష్ ఇటీవలే క్యాన్సర్ తో బాధపడుతూ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన మంత్రి సీతక్క గారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతు వి6 రిపోర్టర్ కుంచం రమేష్ మృతి చెందడం ములుగు మీడియా రంగానికి తీరని లోటని ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోతూ ప్రజల పక్షాన నిలిచారని ఆయన కుటుంబానికి పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని మంత్రి సీతక్క అన్నారు మంత్రి గారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడా కుల అశోక్ గారు టిపిసిసి ప్రధాన కార్యదర్శి కుచన రవళి రెడ్డి జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అధనపు సాయం

**అనంతపురం క్లాక్‌టవర్, మార్చి 11**

ఇళ్లు కట్టుకుంటున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. వైసీపీ ప్రభుత్వంలో మంజూరై వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేసుకు నేందుకు అదనంగా నిధులు చెల్లించేందుకు శ్రీకారం చుట్టింది. గత ప్రభు త్వం చెల్లించిన మొత్తంతో పాటు బీసీ, ఎస్సీలకు అదనంగా రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు చెల్లించేందుకు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో 4232మంది ఎస్సీ లబ్ధిదారులకు అదనంగా రూ.21కోట్లు, ఎస్టీలు 904మందికి రూ.70లక్షలు, బీసీలు 15882మందికి రూ.80కోట్లు మొత్తంగా 21018మంది లబ్ధిదారులకు రూ.102కోట్లు చెల్లించేందుకు కూటమి ప్రభుత్వం అంగీకరించింది. దీంతో లబ్ధిదారుల్లో ఆనందం నెలకొంది. గృహ నిర్మాణ వ్యయం పెరిగిన నేపథ్యంలోనే కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.



**పేదలకు సువర్ణావకాశం: శైలజ, హౌసింగ్ పీడీ**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పేదలకు వరంగా మారనుంది. గత ప్రభుత్వంలో ఇళ్లు మంజూరై, బిల్లులు కాక మధ్యలో చాలా ఇళ్లు ఆగిపోయాయి. అలాంటి లబ్ధిదారులకు ఇదో సువర్ణ అవకాశం. ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహంతో ఆగిపోయిన ఇంటి నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలి. పేదలందరికీ సొంత ఇళ్లు ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# బేస్ బాల్ క్రీడలో జాతీయ స్థాయిలో రాణించాలి

## కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్



**కేసముద్రం, మార్చి 11పల్లె వెలుగు** బేస్ బాల్ క్రీడలో పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించి, మరిన్ని పథకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ అన్నారు. ఇటీవల సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో జరిగిన బేస్ బాల్ సబ్ జూనియర్స్ పోటీల్లో కల్వల మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయిలో రన్నర్స్ గా నిలవడం పట్ల పాఠశాల విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. క్రీడలకు తాను ఎల్లవేళలా సహకారం అందిస్తానని, జాతీయ స్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు ప్రోత్సాహకాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఖాళీ సమయంలో పాఠశాలలో బేస్ బాల్ క్రీడ ప్రాక్టీస్ చేయాలని క్రీడలతో పాటు చదువులో కూడా రాణించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రిన్సిపాల్ సూచించారు. క్రీడాభివృద్ధికి కృషి చేస్తూ పాఠశాల విద్యార్థులను జాతీయ స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో బేస్ బాల్ గ్లోవ్స్ బాలును పాఠశాల విద్యార్థులకు అందించిన బేస్ బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ ప్రభాకర్ అభినందించారు. జిల్లాకు సాధించిన రన్నర్స్ కపును పాఠశాల క్రీడాకారులు ప్రిన్సిపాల్ కు చూపించి సంబరపడ్డారు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు బేస్బాల్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, పాండురంగ దుర్గాప్రసాద్, పిడి లలిత, శ్రీదేవి, రమేష్, చంద్రమోహన్, వీరబాబు, పూర్ణచందర్, చంద్రశేఖర్, సోమయ్య, పార్థసారథి, కృష్ణ, విజయ కుమారి, యాకయ్య, వీర ప్రకాష్, నాగరాజు, ఫిలిప్, శ్వేత, రేఖ, సురేందర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# శీకర్ సీడ్స్ వారి విలాస్ మొక్కజొన్న క్షేత్ర ప్రదర్శన



**కేసముద్రం, మార్చి 11పల్లె వెలుగు** మండలంలోని కల్వల గ్రామంలో శ్రీకర్ సీడ్స్ వారి మొక్కజొన్న విలాస్ రకము పంట క్షేత్ర ప్రదర్శనను వివిధ గ్రామాల రైతులతో మంగళవారం నిర్వహించారు. గ్రామానికి చెందిన మామిడాల శ్రీనివాస్ పంట సాగు చేయాగా దిగుబడి చూసి రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఏరియా మేనేజర్ భరత్, సేల్స్ ఆఫీసర్ శ్రీనివాస్, చంద్రశేఖర్, ఫీల్డ్ స్టాఫ్ రమేశ్, డిస్ట్రిబ్యూటర్, రాజరాజేశ్వర సీడ్స్ అండ్ ఫెస్టిసైడ్స్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విలాస్ రకం హైబ్రిడ్ మొక్కజొన్న చీడపీడలు బాగా తట్టుకుని ఎకరానికి 40 నుంచి 45 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని చెప్పారు. ఈ రకం మొక్కజొన్నలో పొడవైన లావైన కండెలు చివరి వరకు గింజలు వస్తాయని, వేర్లు భూమిలోకి బాగా చొచ్చుకొని పోయి దృఢంగా ఉంటాయని, మొక్కల ఎత్తు సుమారు 220-240 సెంటీమీటర్ల వరకు ఉంటాయని ఎక్కువ శాతం కంకులు అన్నీ ఒకే సైజులో ఉండడం వల్ల దిగుబడి అధికంగా ఉంటుందని కంకి బెండు ఎర్రగా ఉండి కంకి కొనవరకు గింజలు ఏర్పడతాయన్నారు. ఎక్కువ శాతం 18 వరుసలలో గింజలు పట్టి వరుసకు 40 పైన గింజలు ఉండి గింజలు ఆకర్షనియమైన నారింజ పసుపు రంగులో ఉంటూ చీడ పీడలను సమర్ధవంతంగా తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 15న సీఎం చంద్రబాబు తణుకు పర్యటన



**తణుకు, మార్చి 11** ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మంలో ఈనెల 15న తణుకు పర్యటించనున్నారు. పాలిటె క్నిక్ కళాశాల ఆడిటో రియంలో సుమారు 300 మంది పార్టీ ప్రతినిధు లతో ముఖాముఖి కార్యక్రమంలో సీఎం పాల్గొం టారు. అనంతరం జడ్పీ స్కూలు ఆవరణలో జరి గే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన స్టాల్స్ సంద ర్శిస్తారు. ప్రజా వేదిక కార్యక్రమంలో వినతులు స్వీకరిస్తారు. స్టాల్, ప్రజా వేదిక కార్యక్రమ స్థలాలను సీఎం కార్యాలయ సెక్యూరిటీ విభా గం పరిశీలన అనంతరం ఖరారు చేస్తారు.

**ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష** సీఎం పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ శాఖల అధికారులతో మంగళ వారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలో పారిశు ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకో వాలని మునిసిపల్ కమిషనర్ రామ్‌కు మార్‌ను ఆదేశించారు. బారికేడింగ్ ప్రాంతాలు, హెలీప్యా డ్ ఏర్పాటు, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా తదితర అంశాలపై సంబంధిత అధికా రులకు సూచనలు ఇచ్చారు. భోజన ఏర్పాట్లను డీఎస్‌వో, డీఎం పర్యవేక్షించాలన్నారు. ఎండ తీవ్రత నేపథ్యంలో సభా ప్రాంగణంలో తాగు నీరు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.

**హెలీప్యాడ్ స్థలాల పరిశీలన** సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో హెలీప్యాడ్ ఏర్పాటు ఏర్పాటుకు పాలిటెక్నిక్ కళాశాల ఆవరణను కలెక్టర్ నాగరాణి, ఎస్పీ అద్నాన్ నయీం ఆస్మీ పరిశీలించారు. జడ్పీ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో పార్కింగ్ కోసం పరిశీలించారు. జేసీ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఏఎస్పీ. బి.భీమారావు, ఆర్డీవోలు కతీబ్ కౌసర్ బానో, దాసి రాజు, డీఎస్పీ విశ్వనాథ్, కమిషనర్ టి.రామ్‌కుమార్, తహసీల్దార్ డీవీవీ ఎస్ అశోక్‌వర్మ, పాలిటెక్నిక్ కాలేజి ప్రిన్సిపాల్ ఎన్.తులసీరాధ, టి.మారుతీరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

## కలెక్టర్ హనుమంతరావు

**చౌటుప్పల్ రూరల్, మార్చి 11** వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్ఠమైన నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో తాగునీటి సరఫరా, ఎల్‌ఆర్‌ఎసపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఉన్న మిషన్ భగీరథ నీరు, బోర్లలో ఉన్న నీరు సరిపోకపోతే స్థానికంగా ఉన్న బోర్లను అద్దెకు తీసుకుని సమస్యను పరిష్కరించాలన్నారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. బోర్‌వెల్స్, చేతిపంపులకు మరమ్మతులు చేపట్టాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు అన్ని వార్డులు తిరిగి సమస్యలు తెలుసుకోవాలన్నారు. బాధ్యతలను విస్మరించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సమంత పెళ్లి బాట



స్టార్ హీరోయిన్ సమంత కూడా తన వ్యక్తిగత జీవితాన్ని సెట్ చేసుకునే పనిలో పడిందని రూమర్స్ వస్తున్నాయి. ఓ ప్రముఖ ఫిల్మ్ మేకర్ కు ఆమె సన్నిహితమౌతోందని బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. పర్సనల్ లైఫ్ డిస్ట్రబెన్సుల నుంచి కోలుకుని... టాలీవుడ్ బ్యూటీ సమంత (%ఝఖఝత్ష్టు%) తారజువ్వలా దూసుకుపోతోంది. వ్యక్తిగతంగానూ, కెరీర్ పరంగానూ స్పీడ్ చూపిస్తోంది. దీంతో బ్యూటీ క్రేజ్ రోజు రోజుకీ పెరిగిపోతోంది. అంతేకాక మరింత స్పీడ్ పెంచింది. ఊహించని రీతిలో స్టార్ స్టేటస్ తో ముందుకు సాగుతోంది. రీసెంట్ గా టాలీవుడ్ లో ఓ క్రేజీ ప్రాజెక్ట్ లో నటించడంతో పాటు మరో క్రేజీ ప్రాజెక్ట్ కు సైన్ చేసినట్లు వార్తలు వినిపిస్తున్నారు. సినిమాలు, వెబ్ సిరీస్ లతో కెరీర్ ను ఫుల్ ఫామ్ లోకి తీసుకొస్తున్న బ్యూటీ గురించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వైరల్ గా మారింది. సోషల్ మీడియా క్వీన్ గా పేరు తెచ్చుకున్న సమంత గురించి ఏ అప్ డేట్ వచ్చిన వైరల్ గా మారిపోతోంది. మొన్నటి వరకు... పోస్టులు, కౌంటర్లు, వేదాంతంతో వార్తల్లో నిలిచిన బ్యూటీ... ఇప్పుడు మరో వార్తతో హెడ్ లైన్స్ లో నిలిచింది. ఫ్యామిలీ స్టార్ సిరీస్ తో బాలీవుడ్ దర్శకుల జోడీ రాజ్ అండ్ డీకేతో పనిచేసింది సామ్. ఫ్యామిలీ మ్యాన్ తర్వాత యాక్షన్ స్పై థ్రిల్లర్ సిటడెల్ తెలుగు వర్షన్ హనీ బన్నీలో నటించింది. కట్ చేస్తే ఇప్పుడు ఆ ఇద్దరిలో ఒకరితో సమంత డేటింగ్ చేస్తున్న వార్తలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఇన్నాళ్లు సింగిల్ లైఫ్ ను లీడ్ చేస్తున్న సమంత... రాజ్ నిడిమోరు తో డేటింగ్ చేస్తుందన్న వార్తలు గుప్పుమంటున్నాయి. ఫ్యామిలీ మ్యాన్ -2 (%ఖీఎఅశ్రీఎ ఖీఅ% - 2) సిరీస్ నుంచి ఇద్దరి మధ్య ఫ్రెండ్షిప్ మొదలైంది. దీంతో తరుచూ ఎక్కడ చూసిన జంటగా కనిపించడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరుతోంది. ఓ మ్యాచ్ లో సందడి చేసిన ఈ జోడీ రీసెంట్ గా ఫ్రెండ్ బర్త్ డేలోను కలిసి ప్రత్యక్షమవ్వగా.. ఆ ఫోటోలు వైరల్ గా మారాయి. సమంత గ్రీన్ కలర్ డ్రెస్‌లో స్టైలిష్ లుక్‌తో మెరిసిపోగా, రాజ్ నిదిమోరు కాజువల్ టీషర్ట్, జీన్స్‌లో కనిపించాడు. అయితే రాజ్ అండ్ డీకే తో మరో ప్రాజెక్ట్ చేస్తుందని... అందులో భాగంగానే... కలిసి వచ్చిందని మరో వెర్షన్ టాక్. గత కొన్ని రోజులుగా డేటింగ్ వార్తలు జోరందుకున్న తరుణంలో అటు సమంత కానీ ఇటు రాజ్ కానీ క్లారిటీ ఇవ్వడం లేదు. మరీ రూమర్లకు చెక్ పడాలంటే... సమంత నోరు విప్పాలిందే. చూడాలి మరి... ఆ డేటింగ్ వార్తలు ఎలాంటి యూ టర్న్ తీసుకుంటాయో ఉంటుందో చూడాలి.



# సాయి కుమార్ కి కొమరం భీమ్ జాతీయ పురస్కారం



ప్రముఖ నటుడు సాయికుమార్ నట స్వర్ణోత్సవం జరుపుకున్నారు. ఆయన నటనకు, చేస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తుగా కొమరం భీమ్ జాతీయ అవార్డును ఇవ్వబోతున్నారు. నటుడిగా స్వర్ణ ఉత్సవం జరుపుకుంటున్న డైలాగ్ కింగ్ సాయి కుమార్ (%ఝఅనబఝతీ%) కి 2024 సంవత్సరానికి గాను కొమరం భీమ్ (%ఖశీఝతీఎ దీష్ట్రవవఎ%) ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారానికి ఎంపికచేసినట్లు సెలక్షన్ చైర్మన్ సి.పార్ధ సారధి ఐ.ఎ.ఎస్., కో-చైర్మన్ నాగబాల డి. సురేష్ కుమార్, కన్వీనర్ కొమరం సోనే రావు, శిడాం అర్జు మాస్టారు, అధికారిక ప్రకటనలో తెలియచేశారు.

గత 12 సంవత్సరాలుగా 'భారత కల్చరల్ అకాడమి, ఓం సాయి తేజ ఆర్ట్స్, ఆదివాసి సాంస్కృతిక పరిషత్' సంయుక్త నిర్వహణలో ఈ అవార్డ్ ను అందిస్తున్నామని, గతంలో ఈ కొమరం భీమ్ అవార్డును సుద్దాల అశోక్ తేజ, అల్లాణి శ్రీధర్, లెజెండరీ ఆర్టిస్ట్ రాజేంద్ర ప్రసాద్, గూడ అంజయ్య వంటి దిగ్గజాలకు ఈ పురస్కారం తో సన్మానించమని, అవార్డు తో పాటు జ్ఞాపిక ను, యాభై ఒక వెయ్యి రూపాయల నగదు అందిస్తామని, కమిటీ సభ్యులు తెలియచేసారు. మార్చ్ 23 వ తేది ఈ పురస్కారోత్సవం కొమరం భీమ్ జిల్లా, ఆసిఫాబాద్ కేంద్రంలోని ప్రమీల గార్డెన్స్ లో స్థానిక శాసనసభ్యులు కోవా లక్ష్మి, ప్రముఖ బీజేపీ నాయకులు అరిగెల నాగేశ్వర రావు పర్యవేక్షణలో జరుపుతున్నామని, రాజకీయ, సినీ, వ్యాపార, గిరిజన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన కళాకారులతో పలు గిరిజన సాంప్రదాయ నృత్యాల ప్రదర్శన ఆకర్షణగా నిలువబోతందని అన్నారు.



# ఊరిని కాపాడటం కోసం హీరో వెళ్తే.. హీరోయిన్ ఏం చేసింది



"నాకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ (%ూఝఝఅ ఖుశ్రీఝఅ%)గారంటే చాలా ఇష్టం. 'ఖుషి' నాకు బాగా నచ్చింది. ఎన్ని సార్లు చూశానో కూడా లెక్కలేదు. అలాగే, 'పుష్ప'రాజ్ అల్లు అర్జున్ కూడా ఇష్టమే అన్నారు హీరోయిన్ దివ్య భారతి (%ఱఅజఝ దీష్టుతీఖ్ష్ట్రఱ%). జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటించడంతో పాటు నిర్మించిన సినిమా 'కింగ్స్టన్' (%ఖఱఅస్త్రర్‌శీఅ%). ఈ శుక్రవారం తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఇండియాలో ఫస్ట్ సి అడ్వెంచర్ థ్రిల్లర్ ఇది. ఇందులో దివ్యభారతి హీరోయిన్ గా నటించారు. 'బ్యాచిలర్' తర్వాత జీవీ ప్రకాష్ కుమార్ (%+జ్రాతీఝంష్ట్ర ఖబఝతీ%)సరసన మరోసారి నటించారు. శుక్రవారం సినిమా విడుదల అవుతున్న సందర్భంగా మీడియాతో ముచ్చటించారు.

'మహారాజా'లో కనిపించింది కాసేపే అయినా నాకు మంచి గుర్తింపు వచ్చింది. ఆ సినిమా తెలుగులో కూడా బాగా ఆడింది. తమిళంలో ఎంత మంచి పేరు వచ్చిందో... తెలుగులోనూ అంతే మంచి పేరు వచ్చింది. ఆ సినిమాతో కంపేర్ చేస్తే ఇది చాలా డిఫరెంట్ మూవీ. ఇండియాస్ ఫస్ట్ సీ అడ్వెంచర్ థ్రిల్లర్ సినిమా. అందులోనూ జీవీ ప్రకాష్ కుమార్ నిర్మాతగా చేస్తున్న తొలి సినిమా 'కింగ్స్టన్'లో నేను నటించడం సంతోషంగా ఉంది. ఫస్ట్ నాకు ఆఫర్ వచ్చినప్పుడు ఆయన ఒక్కరే నిర్మాత. తర్వాత జీ స్టూడియోస్ వచ్చింది. సినిమా కోసం జీవీ ప్రకాష్ కుమార్ చాలా కష్టపడ్డారు. బ్యాచిలర్'లో నేను సిటీ గాళ్ రోల్ చేస్తే... 'కింగ్స్టన్'లో ఒక పల్లెటూరి అమ్మాయి రోల్ చేశారు. చేపలు పట్టడం ఆ ఊరి ప్రజల జీవనాధారం. సముద్ర తీరంలోని ఆ ఊరంతా మత్యకారులు ఉంటారు. వాళ్ళు సముద్రంలో చేపలు పట్టడానికి ఎందుకు వెళ్లడం మానేశారు? వాళ్ళకు ఉన్న శాపం ఏమిటి? దాన్ని హీరో హీరోయిన్లు ఏం చేశారు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. నాది హీరో గాళ్ ఫ్రెండ్ రోల్. ఊరిని కాపాడటం కోసం హీరో ప్రయత్నిస్తే హీరోయిన్ ఎలా సాయం చేసింది? అతనితో సముద్రంలో ఎందుకు వెళ్ళింది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. 'కింగ్స్టన్'ను ఫ్రాంచైజీలో కూడా నా పాత్ర ఉంటుంది. తర్వాత పార్టుల్లో కూడా నా రోల్ కంటిన్యూ అవుతుంది. ఇందులో నేను యక్షన్ సీన్స్ చేశా.

చాలా అరుదుగా ఇటువంటి క్యారెక్టర్లు లభిస్తాయి. ఫస్ట్ యాక్షన్ చేయడం కొంత థ్రిల్లింగ్ ఫీలింగ్. ఇందులో నేను రోప్ సీన్స్ చేశా. యాక్షన్ సీన్స్ చేయడం ఎంత కష్టం అనేది తెలిసింది. ఇటువంటి ఛాలెంజింగ్ ప్రాజెక్ట్ మరొకటి నాకు వస్తుందో లేదో తెలియదు. ఆల్రెడీ సినిమా చూశా. హ్యాపీగా ఉన్నాను. ఆడియన్స్ ఎప్పుడు సినిమా చూస్తారా? అని ఎగ్జైటెడ్ గా ఉన్నాను. తమిళంలో రెండు సినిమాలు చేశా. విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. తెలుగులో రెండు ప్రాజెక్ట్స్ డిస్కషన్లో ఉన్నాయి.

# సోదరుడి పెళ్లి వేడుకలో చిందేసిన సినీ నటి సాయిపల్లవి

ప్రముఖ సినీ నటి సాయిపల్లవి తన సోదరుడి పెళ్లి వేడుకలో డ్యాన్సుతో అలరించారు. నీలం రంగు చీర ధరించిన సాయిపల్లవి చిందేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. అయితే, ఈ పెళ్లి వేడుక ఎక్కడ జరిగిందనే వివరాలు రాలేదు. సాయిపల్లవి తన కుటుంబ సభ్యుల వివాహ వేడుకల్లో గతంలోనూ డ్యాన్సు చేశారు. గతంలో తన సోదరి వివాహం సమయంలో అన్నీ దగ్గరుండి చూసుకున్నారు. మెహందీ, పెళ్లి వేడుకలో కుటుంబ సభ్యులతో కలిసి డ్యాన్సు చేశారు. అప్పుడు కూడా ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ అయ్యాయి.





# గురువును కలిసి ఎమోషన్ అయిన బాబీ సింహా



తమిళ, తెలుగు చిత్రాలలో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న బాబీ సింహా తెలుగువాడు. కృష్ణా జిల్లా మోపిదేవిలో ప్రాథమిక విద్యను అభ్యసించాడు. తాజాగా మోపిదేవి వెళ్ళి అక్కడ తన లెక్కల మాస్టర్ ను బాబీ సింహా పలకరించాడు. ప్రముఖ నటుడు బాబీ సింహా (%దీశీఎఎ ాఱఎష్టు%) తమిళనాడులో స్టార్ యాక్టర్. మెథడ్ యాక్టింగ్ ను ఔపోసన పట్టి ఏ పాత్ర చేసినా అందులోకి పరకాయ ప్రవేశం చేస్తుంటాడు. అయితే బాబీ సింహా తెలుగువారనే విషయం చాలామందికి తెలియదు. ఆయన బాల్యం, విద్యాభ్యాసం అంతా కృష్ణజిల్లాలోనే జరిగింది. ఆ తర్వాత తండ్రి ఉద్యోగరీత్యా తమిళనాడుకు చేరుకున్న బాబీ సింహా సినిమాల మీద అభిమానంతో నటుడిగా అంచలంచెలుగా ఎదిగాడు. 'జిగర్తాండ' (%జీఱస్త్రతీ్ష్టుఅఝ%) మూవీలోని నటనకు గానూ ఉత్తమ సహాయ నటుడిగా జాతీయ అవార్డునూ అందుకున్నాడు బాబీ సింహా. తెలుగులోనూ పలు చిత్రాలలో నటించిన బాబీ సింహా ఇటీవల తాన ప్రాథమిక విద్య జరిగిన మోపిదేవికి వెళ్ళాడు. అక్కడ తన లెక్కల మాస్టర్ నర్రా రాంబాబును కలిశాడు బాబీ సింహా. పాఠశాల జీవితాన్ని తలుచుకుని ఎమోషన్ అయ్యాడు. జీవితంలో ఎలా నడుచుకోవాలో తనకు రాంబాబు సార్ చెప్పారని అన్నాడు. తల్లిదండ్రుల తర్వాత మనం పూజించాల్సింది గురువులనే అని బాబీ సింహా ఈ సందర్భంగా చెప్పాడు. తమిళంతో పాటు కొన్ని తెలుగు సినిమాల్లోనూ నటించిన రశ్మీ మీనన్ ను బాబీ సింహా ప్రేమ వివాహం చేసుకున్నాడు. అలానే నటి పసుపులేటి రేష్మా బాబీ సింహాకు సోదరి అవుతుంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com